# శ్రీ నాన్న గారి అనుగ్రహ సందర్శనం-హైదరాబాద్ Aug 2017





**మీరందరూ మోక్షం కావాలి అంటున్నారు. ఇస్తే భరించగలరా?:** భగవంతుడు తెలియబడుతాడు. కాని మీరు తట్టుకోగలరా? మీ శ్వాస ఆగి పోతుంది. ఒక ఛాదస్తుడు భగవాన్ దగ్గరికి వచ్చి: 'బోధల వలన బాధలు వస్తాయి. నాకు ఇచ్చేది ఎదో ఇచ్చేయండి' అని అడిగాడు. భగవాన్ అన్నారు 'సరే నేను ఇస్తాను నీకు తీసుకో గల శక్తి ఉంటే తీసుకో. ఈ క్షణంలో ఇస్తాను భరించగలవా? వరద వస్తే తట్టుకోగలరా? You must only get what you deserve. యోగ్యత అర్హత లేకుండా ఇస్తే చచ్చి ఊరుకుంటావు. భరించలేవు'. మీరందరూ మోక్షం కావాలి అంటున్నారు. ఇస్తే భరించగలరా? రోజూ మాట్లాడేవారే మాట్లాడక పోతే మీకు భయం వస్తుంది. మీకు realization ఏంటి? ఒక చిన్న సంఘటన వస్తే కంగారు పడిపోతున్నారు. మీకు realization ఏంటి? God మీరు deserve అయ్యారో లేదో చూసుకుంటాడు. యోగ్యత లేకుండా గురువు ఇస్తే మీరు భరించలేరు. భగవంతుడు మీ పట్ల దయ లేకుండా ఉంటాడా? Purity లేదు. ఇస్తే భరించగలరా? మేము ఇవ్వడానికి ready గా ఉన్నాము. Deserve కాకుండా ఇస్తే మీరు చనిపోతారు.



**సహనం మనస్సుని అంతర్ముఖం చేస్తుంది:** మీకు జ్ఞానం పొందాలనే కృత నిశ్చయం ఉండాలి, సహనం ఉండాలి. సహనం లోంచి శక్తి వస్తుంది. మనిషికి knowledge ఒకటే సరిపోదు, శక్తి కావాలి. మనం నాలుగు మాటలు మాట్లాడాలి అంటే శక్తి ఉండాలి కదా. శారదానంద మంచి మాట చెప్పమని అడిగితే శారదామాత 'సహనం, సహనం, సహనం, సహనం' అని ఒకే మాట నాలుగు సార్లు చెప్పారు. సహనం మనస్సును అంతర్ముఖం చేస్తుంది. అంతర్ముఖమైన మనస్సుకి Truth ఎరుకలోకి వస్తుంది.

**దక్షిణామూర్తి అంటే కుడి వైపున ఉండే రూపం లేని వాడు:** శివుడే దక్షిణామూర్తిగా అవతరించాడు. విష్ణువు భూమి మీదకు వచ్చినప్పుడు తల్లితండ్రులు ఉన్నారు. శివుడికి తల్లితండ్రులు లేరు. ఆయన శరీరాన్ని ఆయనే సృజించుకున్నాడు దక్షిణామూర్తి. దక్షిణం అంటే కుడి వైపున; అమూర్తి అంటే రూపం లేని వాడు అని అర్థం.





**జీవిత గమ్యం సత్యం తో తాదాప్యం చెందడం:** శరీరం మనస్సు మనం అని అనుకుంటున్నాం. వాటితో మనకు తాదాప్యం ఉంది. అలాగే లోపల ఉన్న నిజం తో, సత్యం తో తాదప్యం రావాలి. అది జీవిత గమ్యం. మనం ఎన్ని త్యాగాలు చేసినా, ఎన్ని తపస్సులు చేసినా, ఈ సత్యాన్ని దర్శించడానికే. శరీరం చనిపోకముందే, శరీరం పోయినా నేను ఉన్నాను అనే అనుభవం నీకొస్తే Immortal అవుతావు. అదే జీవిత గమ్యం.

**ఈశ్వరుడు యంత్రి, మనం యంత్రాలం:** గీతలో కృష్ణుడు అన్నాడు: మీ అందరి హృదయాలలో అంతర్యామిగా ఉండి ఈశ్వరుడు మీ శరీరాల్ని యంత్రాలు తిప్పినట్టు తిప్పుతున్నాడు. ఈశ్వరుడు యంత్రి. మనం యంత్రాలం. ఈశ్వర సంకల్పం అనుసారం మనం అందరం ఇక్కడికి వచ్చాం. శరీరం చనిపోయే వరకు ఆ శరీరం ఎప్పుడు ఎక్కడ ఉండాలో నీ దేహ ప్రారబ్ధాన్నిబట్టి నియమిస్తూ ఉంటాడు. వాడు కంట్రోలర్. మన controller మనకు దూరంగా లేడు. దగ్గరలోనే ఉన్నాడు. వాడు కళ్ళు లేకుండా చూడగలడు; చేతులు లేకుండా పనిచేయగలడు; చెవులు లేకుండా వినగలడు. కళ్ళు లేకుండా చూచే వాడ్ని చూడడం మనకు కష్టం అవుతుంది. ఎందుకంటే వాడు రూపరహితుడు నామరహితుడు కాబట్టి. ఈశ్వరుడికి అసాధ్యం అంటూ ఏదీ లేదు. తాటాకు ఇంట్లో పుట్టిన వాడ్ని రాష్ట్రపతి భవన్ లో కూర్చోపెట్టాడు. ఈశ్వరుడు ఉన్నాడు అనడానికి ఈ ఒక్క నిదర్శనం చాలు. ఆ శరీర ప్రారబ్ధాన్ని బట్టి ఎప్పుడు ఎక్కడ కూర్చోవాలో, ఎప్పుడు చనిపోవాలో నిర్ణయించేవాడు ఈశ్వరుడు. నీవు దేహబుద్ధిని overcome చేస్తే ఈశ్వరుని control లో ఉండవు.



**ప్రతీ తలంపుకు సమాధానం చెప్పాలి:** మీకు ఒక తలంపు వస్తుంది వెళ్ళిపోతుంది. మళ్ళీ ఇంకో తలంపు వస్తుంది. మీకు వచ్చిన ప్రతీ తలంపు రికార్డ్ అయిపోతుంది. మీకు ఎవరిమీదన్నా ద్వేషం కలిగినా, అది రికార్డ్ అయిపోతుంది. నీకు వచ్చే ప్రతీ తలంపుకు సమాధానం చెప్పాల్సిందే.

**నీ హృదయంలో ఉన్న వాడికి శరణాగతి చెయ్యి:** శరణాగతి మార్గం మనకు SAFE SIDE. నాకేది మంచిదో నాకంటే ఈశ్వరునికి బాగా తెలుసు. ఇంక అడగటం ఎందుకు మనం? ఇది ఇలా ఎందుకు



జరిగింది, అది అలా ఎందుకు జరిగింది అని అనుకుంటాం. అలా అనుకోనక్కర్లేదు. ఎందుకంటే నా మంచి నా కంటే ఈశ్వరుడికి బాగా తెలుసు. ఈశ్వరా నీ సంకల్పమే నెరవేరు గాక అని అనడం శరణాగతి. ఈశ్వరునికి శరణాగతి చేయండి. మీకు శరణాగతి కుదిరితే ఈ 'నేను ఎవడను' గొడవ అక్కర్లేదు. తుకారాం అన్నాడు: 'ఆ నేను ఎప్పుడు ఎక్కడ ఎలా పోయిందో నాకు తెలియదు. ఆ దేహం నేను అనుకునే బుద్ధి పోయింది'. అది శరణాగతి వల్ల పోయింది.



**ఆత్మ సుఖాన్ని శాంతిని డబ్బుతో చదువు తో కొనలేము:** డబ్బు ఉంటే బజార్ లో అన్నీ కొనుక్కోవచ్చు. కాని ఆత్మ సుఖాన్ని శాంతిని బజార్లో కొనుక్కోలేరు. మీరు సుఖాన్ని శాంతిని కొనగలరా? రామకృష్ణులు అన్నారు: 'ఎందుకొచ్చిన చదువులు ఇవి? మీకేమైనా దేహాభిమానం పోయిందా? పోలేదు కదా!'

**Birthdays ఉన్నాయి కాని deathdays లేవు:** మనం అందరం ఏదో ఒక రోజు చనిపోతాం. మనిషికి ONLY పుట్టిన రోజే ఉంది. మనం పుట్టిన నాడే చనిపోయే రోజు నిర్ణయం అయిపోయింది. కాని మనకు తెలీదు. అందుచేత birthdays ఉన్నాయి. death డేట్ లేదు.






**నువ్వు అనే 'నేను' నేను కాదు అని తెల్సుకోడానికే 'నేను ఎవరు?' అనే ప్రశ్న:** నేను ఎవరు? అనే ప్రశ్న ఎందుకొచ్చిందంటే, నువ్వు అనే 'నేను' నేను కాదు. ఆ నేనుని నేను అనుకుంటున్నాం. కాబట్టి విచారణ చేసి, ఈ నేను నువ్వు కాదని తెలుసుకోవడానికే ఈ నేనెవడను అనే ప్రశ్న వచ్చింది. 'నేను' 'నేను' అని mind అంటుంది. ఆ నేను నువ్వు కాదు కాబట్టి 'నేను ఎవడను?' అనే విచారణ వచ్చింది.




**కోరికను SATISFY చేస్తూ కోరికను జయించలేము:** కోరికలు నెరవేరే కొలది కోరికలు పెరిగి పోతాయి. నిప్పు మీద నెయ్యి వేస్తే ఎలా పెరిగి పోతుందో అలాగ. ఏదన్నా కోరిక వస్తే చేసిచూడండి- ఆ కోరికను SATISFY చేయడం కంటే CONTROL చేయడం వల్ల ఎక్కువ HAPPINESS వస్తుంది. 18 పురాణాల్లోని సారాంశం చెప్తున్నాను: కోరికను SATISFY చేస్తూ కోరికను జయించిన వాడు ఈ సృష్టిలో ఎవడూ లేడు. కోరికను CONTROL చేయడం వల్ల, దాన్ని జయించడం వల్ల అది పల్చబడి చిరిగిపోతుంది.



**ఆచార్యుల వారు అన్నారు: 'ఓ ప్రభువా, నాకు అజ్ఞానం అనే ముడి తెగాలి':** రాగద్వేషాలు వస్తున్నా, ఏ రకమైన దుఃఖం వస్తున్నా, నీకు లోపల అజ్ఞానం ఉన్నట్లు గుర్తు. ఇప్పుడు దేహం చనిపోతే మనకు దుఃఖం వస్తుంది. దేహం సత్యం కాదని నీకు అనుభవంలో లేదు. పంచభూతాలు కలిస్తే దేహం వస్తుంది. చనిపోవడం అంటే పంచభూతాలు విడిపోవడం. జీవుడు ఈశ్వరునిలో ఐక్యం అయ్యేవరకు నీ ప్రయాణం ఆగదు. ఈశ్వరునిలో ఐక్యం అవ్వాలంటే జీవలక్షణాలు (రాగద్వేషాలు) పోవలాలి. ఆచార్యులవారు అన్నారు: 'ఓ దయాస్వరూపుడా, మాకు నువ్వు నేత్రానందం కలుగజేయి. మమ్మల్ని చూపు ద్వారా అనుగ్రహించు. మా కోరికను అనుసరించి మాకు అద్వైత జ్ఞానం ప్రసాదించు'.

**జీవుడు ఈశ్వరుడి వాడే కాని తల్లితండ్రుల వాడు కాదు:** జ్ఞానానంద తో వారి నాన్న కలిసి ఉన్నప్పుడు, 'వీరెవరు?' అని జ్ఞానానందకి తెలిసిన వారు అడిగారు. జ్ఞానానంద 'నా శరీరానికి తండ్రి' అని సమాధానం ఇచ్చారు. నా తండ్రి అని చెప్పలేదు. జీవుడికి తండ్రి ఈశ్వరుడే. జీవుడు ఈశ్వరుడి వాడే కాని తల్లితండ్రుల వాడు కాదు.



**కోరికకు శక్తి లేదు, శక్తి ఈశ్వరునిది:** శంకరులు 8 సం. వయస్సులో ఇల్లు విడిచి వెళ్తున్నారు. అందరికి అన్నీ అప్పగిస్తున్నారు. "ఈ అప్పగింతలు ఏంటి? నా శరీరం చనిపోతే ఎవరు నిప్పు పెడతారు? నువ్వు మా ఇంటి కాడ ఎందుకు పుట్టావు? నీ వల్ల మాకేమైనా ఉపకారం ఉండాలి కదా!", అంది తల్లి. అప్పుడు ఆచార్యులు realize అయ్యారు. చనిపోయే రోజుకి వస్తానని వచ్చి నిప్పు పెట్టారు. ఆవిడ మోక్షం



ఇవ్వమని అడగలేదు. కాని మోక్షం ఇచ్చారు. ఆవిడ మనస్సు విష్ణురూపం మీద నిలబడింది. నిలబడ్డాక దాన్ని హృదయంలోకి ఉపసంహరించి, ఆవిడ మోక్ష సుఖం పొందాక, చితికి నిప్పు పెట్టారు. కాని ఆవిడ మోక్షం అడగలేదు. కోరికకు శక్తి లేదు. శంకరుల ద్వారా ఆవిడకు మోక్షం వచ్చే యోగం ఉంది. మీ దేహ ప్రారబ్ధం లో ఆ పని అయ్యేదుంటే, మీ కోరిక తో సంబంధం లేకుండానే అయిపోతుంది. కోరికకు శక్తి లేదు. ఈశ్వరుడికి శక్తి ఉంది. మనకి ౧౦ కోరికలు వస్తున్నాయి. అన్నీ నెరవేరుతున్నాయా? లేదు. కోరిక ఉంటే అవుతుంది, కోరిక లేకపోతే అవ్వదని అనుకోవద్దు. అనుకునేది జీవుని సంకల్పం. జరిగేది ఈశ్వర సంకల్పం.



**ఇంటి వారు మాట్లాడక పోతే భయపడే ఇటువంటి పిరికివారికి, బలహీనులకు, బద్ధకస్తులకా జ్ఞానం?**

మీ ఇంట్లోవారు మీతో మాట్లాడక పోతే మీకు భయం వేస్తుంది. మాట్లాడక పోతే మంచిదే కదా. నీకు time కలిసి వస్తుంది. ఏకాంతవాసం కుదుర్తుంది. ఇటువంటి పిరికివారికి, బలహీనులకు, బద్ధకస్తులకా జ్ఞానం?

**నరకానికి గుమ్మాలు రాగం, భయం, కోరిక:** మీరు శరీరం ఉండగానే అద్వైతానుభవం పొందాలంటే భయం పోవాలి. నీకు రాగం ఎక్కడ ఉంటే నీ mind అక్కడికి వెళ్లిపోతుంది. నీకు ఇష్టం ఉన్నా,




అయిష్టం ఉన్నా, నీ mind బహిర్ముఖం అవుతుంది. Likes అండ్ dislikes విడిచి పెట్టాలి.  రామకృష్ణుడికి కోపం వచ్చేది కాదు. కోపం నటించే వాడు. ఇవన్నీ దేహం నేను అనే బుద్ధిలోంచి వస్తున్నాయి. ప్రయత్నం చేసి వీటిని విడిచి పెట్టమంటున్నాడు భగవంతుడు. అద్వైత జ్ఞానం వస్తే రాగద్వేషాలు, భయం అన్నీ పోతాయి. అప్పుడు అమృతానుభవం కలుగుతుంది. ఆ అద్వైతానుభవం ప్రసాదించమని దక్షిణామూర్తిని ప్రార్థిస్తున్నారు ఆచార్యులవారు. శంకరుడు ఎవరు? దక్షిణామూర్తే. వాడిని వాడే ప్రార్థించుకుంటున్నాడు. శంకరుడు అంటే సుఖాన్ని ఇచ్చేవాడు. శివుడు స్థిరం. శంకరుడు చలం- దేశమంతా తిరిగాడు.

**DEEP SLEEP అంటే గాఢనిద్ర మనకు గురువు:** నిద్రలో మనం ఉంటాం. కాని మనం కాని దాంట్లో నుంచి విడిపోతాం. ఇష్టాలు, అయిష్టాలు, ప్రపంచం, కాలం, దూరం మరియు దేవుని తో విడిపోతాం. మనం ఏదిగా ఉన్నామో అదిగా ఉంటాం. నిద్రలో



శరీరం గురించి ఏమీ తెలీదు.  నీ కాలు మీద పాము పాకినా తెలీదు. నీ mind గురించి తెలీదు. Mind లో ఏవో గొడవలుంటాయి. ఈ mind గొడవ ఉండదు గాఢ నిద్రలో. I am so and so- అంటే నేను ఫలానా వ్యక్తిని, ఫలానా పేరు నాది అనే వ్యక్తి భావన deep sleep లో ఉండదు. అక్కడ ఏమి ఉండదు కాని మీరు ఉంటారు. ఆచార్యులవారన్నారు: నిద్రలో ఏమీ లేదు కాని మీరున్నారు కదా. మనం జీవించి ఉన్నామని గుర్తు - గాలి పీలుస్తున్నాం కదా. నిద్ర లో ఏదిగా ఉన్నామో ఇప్పుడు అదిగానే ఉన్నాము. అది bodyless, mindless, worldless, godless, egoless. అది ఈ జాగ్రదావస్థలో కూడా ఉంది. అది మీకు ఎరుకలోకి రావాలి. అది పరమ స్థితి. అదే Truth. Deep sleep లో ఏదైతే ఉందో దాన్ని ఈ జాగ్రదావస్థలో realize చేయాలి. చేస్తే అది కడసారి జన్మ. మళ్ళీ శవాలు మోయనక్కర్లేదు. హృదయం లో మనస్సుని కొంత కాలం నిలబెట్టి ఉంచితే మనస్సు కరిగిపోతుంది. అది హృదయం లో కరిగిపోయి బ్రహ్మం యొక్క స్వరూపాన్ని పొందుతుంది. నీవు పొందిన దానికి చావు లేదు.

**తల్లిదండ్రుల ఋణం తీర్చుకోవడం విషయంలో ముగింపు లేదని చెప్పారు ఆచార్యుల వారు:**

ఆచార్య దేవుడు పిల్లకాయలకు Mother's glory గురించి చెప్తున్నాడు. తల్లిదండ్రుల కంటే పిల్లలు తెలివిగల వారైనా, behavior లో ఆలోచన లో wise man అయినప్పటికీ తల్లి ఋణం తీర్చుకోలేరు. కుమారుడు ఎంత పెద్దవాడైనప్పటికి తల్లిదండ్రుల ఋణం తీర్చుకోవడం కష్టం అని ఆచార్యుడు చెప్తున్నాడు. కుమారుడు తల్లి గర్భంలో 9 నెలలు ఉంటాడు. Delivery time లో కొన్ని ఇబ్బందులు ఉంటాయి. Surgery లే పడతాయి. తల్లి పిల్లవాడ్ని భూమి మీదకు తీసుకు రావడానికి కొన్ని ఇబ్బందులు పడ్తుంది. పత్యం కూడా చేస్తుంది. కుమారుడు తల్లికి ఉపకారం చేసినా దీనికి ముగింపు అయ్యిందని అనుకోకూడదు. తల్లిదండ్రుల ఋణం తీర్చుకోవడం విషయంలో ముగింపు లేదని చెప్పారు ఆచార్యులవారు. తల్లికి ఆచార్యులు liberation ఇచ్చినప్పుడు చెప్పిన మాటలు ఇవి. దేహం ఉండగానే దేహాభిమానం తీసేసి పునఃజన్మ లేని స్థితికి తీసుకు వెళ్లి ఆవిడకు bliss ని ప్రసాదించారు ఆచార్యుల వారు. ఆ time లో చెప్పిన మాటలివి.



Modi శత్రువులు కూడా తల్లిని ప్రేమగా చూడటంలో Modi ని ఆదర్శంగా తీసుకోవాలి అంటున్నారు.



**రాతి మనస్సు ఉన్నవారికి రాతి దేవుళ్ళు సరిపోతారు**: మనం అరుణాచలం వెళ్తున్నాం. Temple కి వెళ్ళడం లేదు. రమణ మహర్షి మాటలు మనకి భక్తి పెంచుతున్నాయా లేక తగ్గిస్తున్నయా తెలియదు. రాతి మనస్సు ఉన్నవారికి రాతి దేవుళ్ళు సరిపోతారు. ఇంతకీ మనం ఎవరని? రాతి మనుష్యులం అనా? ఉపాసన మంచిదే. వారానికి ఒకసారి temple కి వెళ్ళడం మంచిదే. ఈ మధ్య జరిగిన సంఘటన చెప్తున్నాను: భర్త హిందువు, భార్య christian. భర్త వెంకటేశ్వర స్వామిని చూడటానికి వెళ్తుంటే నేనూ వస్తానంది భార్య. సంతోషిస్తుందని తీసుకు వెళ్లాడు భర్త. భర్త స్వామి అలంకారం చూసి ఆనందిస్తుంటే, భార్య మాత్రం స్వామిని చూసి ఏడుస్తుంది. బయటికి వచ్చాక భర్త భార్యని అడిగాడు: 'ఎందుకు ఏడుస్తున్నావు?' అంటే భార్య అంది: 'హిందువులు ఇలా రాళ్ళని పూజించి పాడైపోతున్నారని ఏడుస్తున్నాను'. ఆవిడ ఉద్దేశ్యం హిందువులం అందరం పాడైపోతున్నాం అని అర్థం. అందుచేత ఇప్పుడు మనకు కావాల్సింది జ్ఞాన మతం- హిందూ లేక బౌద్ధ మతం కాదు.

# तत्त्वमसि ।

*tat tvam asi*

**నువ్వు కానిది నువ్వు అనుకుంటున్నావు కాబట్టి అది నువ్వే 'You are That' అని వేదం చెప్పాల్సి వచ్చింది:** ఆచార్యుల వారు తల్లితో అన్నారు: నువ్వు అనుకునేది నువ్వు కాదు. You are That. అది నీవై ఉన్నావు. ప్రతీ వాడు శరీరం నేను, మనస్సు నేను అని పరిమితమై ఉన్నాడు. నువ్వు శరీరం అని అనుకున్నా, మనస్సు అని అనుకున్నా, నువ్వు అది (TRUTH) అయిఉన్నావు. నీ శరీరం హైదరాబాద్ లో ఉంది. కాబట్టి మాది హైదరాబాద్ అంటున్నావు. హైదరాబాద్ లో మీ శరీరం ఉంది. శరీరం మీరైతే హైదరాబాద్లో ఉండటం నిజం. కాని You are That (TRUTH). Consciousness హైదరాబాద్ లోనే ఉందా? నీవు కాని దేహం నువ్వు అనుకుంటున్నావు కాబట్టి 'అది నువ్వు' అని చెప్తున్నారు. శంకరుడి కంటే advanced భగవాన్. ఆచార్యుడు నువ్వు ఇది కాదు అది అని చెప్తున్నారు. భగవాన్ నువ్వు అది అని అనుకున్నా ఇదే అంటున్నారు. శరీరం నువ్వు అని అనుకుంటే అనుకో. అలా అనుకున్నా నువ్వు అదే అని అంటున్నారు. 6+3=9 కాని 6+3=10 అని నీవు అనుకున్నా 6+3=9. నువ్వు 9 అనుకున్నప్పుడు 9, 10 అనుకున్నప్పుడు కూడా 9. Subject దగ్గరికి వచ్చేసరికి భగవాన్ రాజీపడరు. అది నువ్వు అని తెలియకపోయినా అది నువ్వే అంటున్నారు. తెలిస్తే శాంతి, తెలియకపోతే అశాంతి. తెలిస్తే మళ్ళీ ఈ దుఖాలయం లోకి రానక్కర్లేదు. వేదం చెప్పిన దాన్ని ఆచార్యులవారు quote చేస్తున్నారు: You are That - అది నీవై ఉన్నావని. ఇప్పుడు ఎవరు నువ్వు? సుబ్బమ్మవా? కాదు. ఇప్పుడు కూడా నువ్వు అదే. స్త్రీ అనో పురుషుడనో ఏదో ఒకటి అనుకుంటున్నావు. అది నీవని తెలియక పోవడం వల్ల. మన brain కి clarity ఇవ్వటం కోసం భగవాన్ చెప్తున్నారు: నువ్వు కానిది నువ్వు అని అనుకుంటున్నావు కాబట్టి 'అది నువ్వే' అని వేదం చెప్పాల్సి వచ్చింది. వేదం చెప్పకపోయినా అప్పుడూ నువ్వు అదే అన్నారు భగవాన్. నేను body ని కాదు, mind ని కాదు, నేను బ్రహ్మంను అని అనుకోవడం ఎలా ఉంది అంటే- నేను కుక్కను కాదు, నేను కుక్కను కాదు, నేను మనిషిని- అన్నట్లు ఉంది. నేను శరీరాన్ని, నేను మనస్సుని అని నీ ఇష్టం వచ్చినట్లు అనుకుంటున్నావు కాబట్టి 'You are That' అని అంది వేదం. ఇదంతా mind కల్పిస్తుంది. Mind చిరిగిపోతే ఉన్నది ఉన్నట్లు వ్యక్తం అవుతుంది. భగవాన్ అన్నారు: 'You are neither this body nor this mind. Immortal Self you are'.

**‘Rajaji, you are the keeper of my conscience’ అనేవారు గాంధీజీ:** తర్కం మనల్ని Truth దగ్గరికి తీసుకెళ్లడానికి సహకరించాలి. Truth కానిదాన్ని Truth అనుకున్నా అది కాదు. గాంధీ ఆలోచనలో పొరపాటు ఉంటే రాజాజీ సరిదిద్దే వాడు. Rajaji, you are the keeper of my conscience అనే వారు గాంధీ. గాంధిజీ ని కాల్చి చంపినపుడు రాజాజీ అన్నారు: ‘గాంధీజీ ఇప్పటిదాకా mortal. ఈ శరీరం తో కలిసి ఉన్నాడు. కాల్చినసమయంలో ‘హేరామ్’ అని అన్నప్పుడు ఆత్మారాముని లో ఐక్యం అయ్యాడు. అప్పటికి వాసనాక్షయం అయిపోయింది. Last minute లో దేహబుద్ధి పోయి ఆత్మబుద్ధి కల్గింది’.





**నియమాలన్నీ మనుష్యులు ఏర్పాటు చేసారు:**

పూర్వం స్వాతంత్రం రాకమునుపు వేంకటేశ్వర స్వామిని చూసి ఒకడు కౌగిలించుకున్నాడు. వాడిని జైలులో పడేసారు. రాజాజీ అది పేపర్ లో చదివి court కి వచ్చి argument చెప్పాడు: ‘అది వాడు భక్తి తో చేసింది కాని దురుద్దేశ్యం తో చేసింది కాదు. మీ కాపలాదారులు చూసుకోవాలి touch చేయకుండా. అది మీది పొరపాటు’, అని వాదించి వాడిని jail నుంచి విడిపించారు. పండరిపురంలో కృష్ణుడిని touch చేయవచ్చు. ఈ నియమాలన్నీ మనుష్యులు ఏర్పాటు చేసారు.

**వాల్మీకి రామాయణం లో ముళ్లు ఉంటాయి కాని తులసీదాస్ రామాయణం లో ముళ్లు ఉండవు:**

భగవాన్ కి జ్ఞానం ఎలా వచ్చిందంటే మరణానుభవం ద్వారా మరణం అంటే భయం పోయింది. తాను దేహమాత్రుడను కాను అని అనుభవంలోకి వచ్చింది. మరి తులసిదాస్ కి జ్ఞానం ఎలా వచ్చింది? భార్య రత్నమాల తులసీతో అంది: 'తులసీ నేనంటే నీకు చాలా ఇష్టం. నా మీద ఉన్న ఇష్టం నీకు రాముని మీద ఉంటే ఈ పాటికి నీకు జ్ఞానం వచ్చేది'. ఇష్టం ఉన్న చోట కష్టం ఉండదు. మీకు సాధన కూడా తేలికగా జరిగిపోతుంది. రోజులు నిమిషాల క్రింద వెళ్లి పోతాయి. రత్నమాల మాటలు వినగానే తులసీదాస్ అమృత నాడి తెరుచుకుంది. తులసీదాస్ రేపటి నుంచి సంస్కృతం లో రామాయణం వ్రాద్దాం అని కాశిలో కూర్చుంటే ఆ రోజు రాముడు స్వప్నదర్శనం ఇచ్చి అన్నాడు: 'వాల్మీకి సంస్కృతం లో రాశాడు కదా; నువ్వు అయోధ్య వెళ్లి ప్రజల మాతృ భాష అయిన హిందీ లో వ్రాయి' అని చెప్పాడు. వాల్మీకి రామాయణం లో ముళ్లు ఉంటాయి కాని తులసీదాస్ రామాయణం లో ముళ్లు ఉండవు. తులసీదాస్ రామాయణం స్వీట్ గా ఉంటుంది కాని పండితుల దగ్గరికి వచ్చేసరికి వాల్మీకి రామాయణం ప్రమాణం. రామ నామం medicine కంటే గొప్పది. రామనామం చేసుకుంటే నిద్ర పట్టని వారికి నిద్ర వస్తుంది. రామనామం వలన భయం పోతుంది.



మనం రామా అంటాము కాని తులసిదాస్ అన్నారు: 'రెండక్షరాలు ఎందుకు? రాం (ఒక్కఅక్షరం) అంటే చాలు'.



**'ఛల్ ఛల్ ఛల్' అని జడమైన గోడని నడిపించి మహిమలు చేసే వాడి గర్వం అణిచారు సంత్ జ్ఞానేశ్వర్:** జ్ఞానేశ్వర్ మహారాష్ట్ర సెయింట్. Pune కి 10 కిలోమీటర్ల దూరంలో జ్ఞానేశ్వర్ సమాధి ఉంది. 18-19 సం. మాత్రమే బ్రతికారు. ఆయన సమాధి చూడటానికి జనం తీర్థంలా వస్తారు. జ్ఞానేశ్వర్ దున్నపోతు చేత కూడా వేదం చదివించాడు. మహారాష్ట్ర వాసులు జ్ఞానేశ్వర్ వ్రాసిన భగవద్గీత మీద



కామెంటరీ ఎక్కువగా చదువుతారు. జ్ఞానేశ్వర్ కి తమ్ముడు చెల్లి ఉన్నారు. జ్ఞానేశ్వర్ వేల మందికి పబ్లిక్ మీటింగ్స్ చెప్పారు. జ్ఞానేశ్వర్ చెల్లి ఇంటి దగ్గర పిల్లలకు చదువులు చెప్పేది. ఎక్కువ మంది ఉన్నా తక్కువమంది ఉన్నా ఒకే లాగ చెప్పేది. అన్నలకన్నా చెల్లికే ఎక్కువ జ్ఞానం ఏమో అన్పిస్తుంది. పూనాకి దగ్గరలో ఒక మహిమలు చేసేవాడు పులిమీద కూర్చొని స్వారిచేసుకొంటూ జ్ఞానేశ్వర్ ని చూడటానికి వచ్చాడు. ఆ సమయం లో జ్ఞానేశ్వర్, ఆయన తమ్ముడు మరియు చెల్లి గోడ మీద కూర్చోని ఉన్నారు. వాడి ఔన్నత్యాన్ని ప్రదర్శించడానికి పులిమీద కూర్చొని వచ్చాడు ఆ మహిమలు చేసేవాడు. పులికి ప్రాణం ఉంది కాని గోడ జడం కదా. అది చూసి చెల్లి అంది: 'వాడు పులి మీద వస్తున్నాడు మనకు స్వాగతం చెప్పడానికి. మనం స్వాగతం చెప్పడానికి ఎదురు వెళ్ళాలి కదా'. జ్ఞానేశ్వర్ ఏ గోడ మీదైతే కూర్చున్నాడో ఆ గోడని నడవమని 'ఛల్ ఛల్ ఛల్' అన్నాడు. ఆ గోడ నడవసాగింది. మహిమలు చేసే వాడు పులి నుంచి దిగివచ్చి జ్ఞానేశ్వర్ కి నమస్కరించాడు. జడాన్ని నడిపించాడు సంత్ జ్ఞానేశ్వర్.

**‘గోడ మీద పగులును చూస్తే మీకు వికారం వస్తుందా? ఈ శరీరం అనే గోడ మీద (బట్టలు లేక పోవడం) ఒక పగులు లాంటిది. అంతకంటే ఏమీ లేదు’ అని అన్నారు జ్ఞానేశ్వర్ చెల్లెలు:**

పట్టాభి సీతా రామయ్యగారు Andhra bank స్థాపించిన వారు. ఆయన జ్ఞానేశ్వర్ గురించి ఒక పుస్తకం రాస్తూ అందులో జ్ఞానేశ్వర్ చెల్లి గురించి ఒక సంఘటన రాశారు. సబ్జెక్ట్ మీద interest ఉన్న పిల్లలు ఒక పది మంది జ్ఞానేశ్వర్ చెల్లి దగ్గర చదువు నేర్చుకొనుటకు వెళ్ళేవారు. ఉపనిషత్తుల గురించో గీత గురించో బోధించేది. సరిగ్గా time కి ప్రారంభించేది సరిగ్గా time కి ఆపుచేసేది. ఒక రోజు ఆవిడ స్నానం ఆలస్యం అయింది. పిల్లలు వచ్చారు. ఈవిడ స్నానం చేసి బయటికి వచ్చింది. పిల్లలు 10 నిమిషాలు అయ్యాక వద్దాం అని బయటికి వెళ్ళిపోయారు. ఆవిడ బట్టలు వేసుకొని వచ్చి కూర్చుంది. పిల్లలు వచ్చాక: ‘మీరు నన్ను చూసి ఎందుకు బయటికి పారిపోయారు? ఇక్కడ కూర్చోవచ్చు కదా’ అని అడిగింది. ‘మీరు బట్టలు వేసుకున్నాక వద్దాం అని వెళ్ళాం’ అన్నారు పిల్లలు. ఆవిడ అన్నారు: ‘బట్టలు వేసుకోక పోతే ఏముంది? గోడ మీద పగులు చూశారా? అంతకంటే ఏముంది ఇందులో? అంత సిగ్గుపడి పారిపోవాల్సింది ఏముంది? గోడ మీద పగులును చూస్తే మీకు వికారం వస్తుందా? ఈ శరీరం అనే గోడ మీద (బట్టలు లేక పోవడం) ఒక పగులు లాంటిది. అంతకంటే ఏమీ లేదు. మీరు నా దగ్గర subject ఏమి నేర్చుకుంటున్నారు? మీరు above senses అవ్వాలి కదా. నా దగ్గర చదువు నేర్చుకొంటున్నది బాగుపడటానికా లేక ఇతరులకు చెప్పడానికా?’ ఆవిడ దగ్గర గొప్పతనం ఏమిటంటే singleness ని అలవాటు చేసుకుంది. ఆవిడకి కాలక్షేపానికైనా ఎవరూ అక్కర్లేదు. ఆవిడకు happiness స్వంతంగా ఉంటుంది. ఆవిడ happiness కోసం ఇంట్లో వారి మీద depend అవ్వదు. Singleness- అంటే ఒంటరిగా ఉండి నూటికి నూరుపాళ్లు happy గా ఉండటం. జ్ఞానేశ్వర్ చెల్లి జ్ఞానానికి గుర్తు. ఆవిడంత ఆవిడ happy గా ఉంటుంది. మరి మనకు ఆ Singleness సాధ్యమా? మీరు ఇంటికాడ ఒంటరిగా కూర్చొని ఎవరూ లేకుండా happy గా ఉండగలరా? ఉండలేరు. ఎవరి గొడవ లేకుండా మీరు



ఒంటరిగా ఉండి happy గా ఉంటే ( ఆ happiness society మీదగానీ, వ్యక్తుల మీదగానీ, దేని మీద ఆధారపడకుండా ఉంటే ) మీకు realization వచ్చేస్తుంది. మనకి కొంచ గుర్తుకోసం చెబ్తున్నా: మనం చనిపోయే రోజుకి నూటికి నూరు శాతం happy గా ఉంటే ఇంక body రాదు. అన్నగారిలో లేని గొప్పతనం ఆవిడలో ఉంది. ఆవిడ అంతట ఆవిడ happy గా ఉంటుంది. ఎవరి సహాయం లేకుండా సుఖంగా శాంతిగా ఉంటుంది. మనం ఎవరో ఒకర్ని కాలక్షేపం కోసం వేసుకుంటాము కదా. జ్ఞానేశ్వర్ చెల్లి ఇంట్లో మనుష్యుల మీదగాని, property మీద కానీ, బాహ్యమైన సదుపాయాల మీదగాని ఆధార పడకుండా ఆవిడఅంతట ఆవిడ happy గా ఉండగలరు. ఆవిడకు పిల్లలు పాఠాలు నేర్చుకోవడానికి వెళ్ళినా ఒకటే వెళ్లక పోయినా ఒకలానే ఉంటుంది. తేడా లేదు. మనం happiness కోసం ఎక్కడో ఒక చోట depend అవుతాం. దాని వల్ల slavery వస్తుంది.




**Bible అంది: You must know the Truth and the Truth only shall make you free (freedom from rebirth and from everything that is nonsense):** నిన్ను drive చేసే వాడు నీ హృదయంలోనే ఉన్నాడు. వాడే నిజం. ఆ నిజం నీకు ఎరుకలోకి రావాలి. అది నువ్వే అనే ఎరుక నీకు లేదు. అది నీకు ఎరుక లోకి వస్తే చావు లేదని తెలుస్తుంది. నువ్వు ఎదిగా ఉన్నవో దానికి death లేదు. భగవాన్ అన్నారు: 'వాడు చావని వాడే. అందుకే వాడు చావంటే ఇష్టపడటం లేదు'. మీరంతా Immortals అని మీకు తెలియడం లేదు. దేహం లో ఉండగానే మీ హృదయంలోని నిజం realize చేయాలి. You must know the Truth and the Truth only shall make you free (freedom from rebirth and from everything that is nonsense). Truth ని realize చేసే వరకు లిబరేషన్ లేదు. భౌతికంగా నువ్వు ఏదైనా achieve చేసినా అదంతా dream stuff. మనం అన్నీ తెలుసుకుంటున్నాం కానీ మన హృదయంలో ఏముందో తెలుసుకోలేకపోతున్నాం. మన హృదయం లో ఉన్నది సృష్టికంతా ఆధారంగా ఉంది. మనకు దాని తాలూకు ఎరుక రావటం లేదు. ఆ ఎరుక నీకు వస్తే సుఖివి అవుతావు.

.



**నారాయణుడు అంటే వ్యక్తి కాదు శక్తి:** శంకరుడిని మనం ఈశ్వరుడు అంటాము. అంతర్యామి అయిన ఈశ్వరుడినే వైష్ణవులు నారాయణుడు అంటారు. పేర్లు తేడా. నారములు అంటే జీవకోటి. ఈ జీవకోటికంతకూ ఏ సద్వస్తువు అయితే support గా ఉందో దాన్ని నారాయణుడని అంటారు. మనం hindus ఆచారం ప్రకారం శవాన్ని తీసుకెళ్ళేటప్పుడు నారాయణా నారాయణా అంటాము. దాని అంతరార్థం ఏంటి అంటే: 'ఎవరైతే జీవుడు శరీరాన్ని విడిచి పెట్టాడో వాడు నారాయణుని లో ఐక్యం అగుగాక'. అలా శవం అనుకోలేదు కదా అందుకని తీసుకు వెళ్ళే వారంటారు. నారాయణుడు అంటే వ్యక్తి కాదు. నారాయణుడు అంటే పరమాత్మ, అంటే జీవులని వారి ప్రారబ్దానుసారం నియమించేవాడు.

**One alone without second**: Truth అనేది ఒకటిగా ఉంటుంది కాని రెండుగా ఉండదు. జ్ఞానేశ్వర్ చెల్లి happy గా ఉండటానికి కారణం ఆమెకు ద్వితీయం అక్కర్లేదు. Truth అనేది ఒకటిగానే ఉంటుంది. రెండు లోంచి భయం వస్తుంది. Pleasure అనేది depend అయి వచ్చేది. అది ద్వైతం లోంచి వస్తుంది. అద్వైతం లోంచి happiness వస్తుంది. రెండు అనేది నీ mind creation. యేసు అన్నాడు: 'I and my father are one'. One alone without second- ఆ oneness అనుభవంలోనికి వస్తే సమాధి సుఖం వస్తుంది. సమాధిలోనే నీకు లోపల ఉన్న divinity వ్యక్తం అవుతుంది. లోపల ఏదైతే ఉందో అది నీకు ఒక్కసారి అనుభవంలోకి వస్తే, ఆ అనుభవం మళ్ళీ heartcave లోకి withdraw చేస్తుంది.





**ఉపాసన నీ హృదయంలోని వస్తువు సమీపంలోకి తీసుకెళ్తుంది:** జీవునికి నామరూప చింతన అలవాటు అయిపోయింది. జీవుడు నామ రూపాలని పట్టుకొనే పుట్టును, పెరుగును. రూపాల్ని మారుస్తూ ఉండును. ఇంకో రూపాన్ని స్మరిస్తూనే ఈ రూపాన్ని విడువును. జీవుడికి రూపం నామం support కావాలి. మనిషిని రూపనామాలే బంధిస్తున్నాయి. జీవుడు నామరూప చింతన లేకుండా ఉండలేక పోతున్నాడు. అందుచేతనే దేవతా పురుషుని ఉపాసన చేయడం (నామాన్ని స్మరించడం, రూపాన్ని ధ్యానించడం). అలా ఉపాసన చేయడం వలన మన నామానికి మన రూపానికి దూరం అవుతాం. అలా మీరాబాయి తరించింది. త్యాగరాజు అన్నాడు: ' ఓ రామా, ఓ శ్రీ రామా, తనువు తాను కాదని తెలిసిన వాడికి జపములేలా, తపములేలా, యంత్రములేలా, తంత్రములేలా?' నీకు శరీర బుద్ధి పోయి ఆత్మ బుద్ధి కలిగితే ఈ జపాలెందుకు తపస్సులెందుకు? అని అర్థం. జబ్బులేని వాడికి hospital తో పనేముంది? ఉప అంటే సమీపం. ఆసనం అంటే కూర్చోడం. ఉపాసన నీ హృదయంలోని వస్తువు సమీపంలోకి తీసుకెళ్తుంది. Lord అంటే జగత్తుకు ప్రభువు. ఈశ్వరుడినే స్మరించాలి ధ్యానించాలి. ఎందుచేతనంటే ప్రభువు ఆయనే. ఈశ్వరుడిని స్మరించగా స్మరించగా నీ మనస్సు ఆయనలో లయం అవుతుంది. నీవేది నిరంతరం స్మరిస్తే అది అవుతావు. అందుచేత నీకొచ్చే ఆలోచనల విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

**శరీరాన్ని ఇంట్లో దాచుకుంటే చావు ఆగుతుందా?:** జ్ఞానేశ్వర్ అనే ఆయన vizag లో doctor. ఆయన తల్లిదండ్రులది బందర్. జ్ఞానేశ్వర్ సినిమా చూసి ఆయనకు జ్ఞానేశ్వర్ అనే పెరు పెట్టారంట. జ్ఞానేశ్వర్ గారికి cancer వచ్చింది. మీరు చనిపోవటానికి prepare అవ్వండి అన్నారంట నాన్నగారు. కాని ఆయనకు బ్రతకాలని ఉంది. death ని ఆయన accept చేయడం లేదు. దేహం ఆయన కాదు కదా. ఆయన కానప్పుడు ఎదో ఒక రోజు వదలాలికదా. శరీరాన్ని ఇంట్లో దాచుకుంటే చావు ఆగుతుందా?

భగవాన్ లాజిక్ ఏమిటంటే: శరీరం వాడు కాదని తెలిస్తే ఎప్పుడు చనిపోయినా ఒకటే. వాడికి దుఃఖం రాదు.



**దేవతలు కూడా ఏ జ్ఞానం కోసం ఆరాట పడుతున్నారో ఆ జ్ఞానం కేవలం నాకే కాదు నిన్ను పూజించే అందరికీ ప్రసాదించు:** 'ఓ ఈశ్వరా, అన్ని కాలాలలో నేను నీ పాదాలను విడిచిపెట్టకూడదు. అన్ని కాలాలలో నీవే నాకు స్మరణలో ఉండాలి. స్మరణే యోగం. నీ పట్ల నేను శరణాగతి చేస్తున్నాను' అని ఆచార్యుల వారు శంభునితో చెప్తున్నారు. దేవతలు కూడా ఏ జ్ఞానం కోసం ఆరాట పడ్తున్నారు ఆ జ్ఞానం నాకే కాదు నిన్ను పూజించే అందరికీ ప్రసాదించమంటున్నారు ఆచార్యులవారు. భగవాన్ అక్షరమణమాల లో అరుణాచలేశ్వరునితో అన్నారు: 'నన్ను జ్ఞానంతో అలంకరించావు. అంతటితో నీ పని అయిపొయింది అనుకోకు. నా బోటి వారిని ఇంకా ఆశీర్వదిస్తూ నువ్వు కలకాలం ఉండవయ్యా'.



**జగమే మాయ బ్రతుకే మాయ వేదాలలో సారమింతేనయా:** కృష్ణుడు గీతలో ప్రపంచం దుఃఖాలయం అని చెప్పాడు. తల్లిదండ్రులు పిల్లలకి పదివేల కోట్లు ఇచ్చినా వారికి అన్నం పెట్టడం లేదు. పైగా మేము మా నాన్నకి carriage పంపుతున్నాం అంటున్నారు కాని ఇచ్చిన పదివేల కోట్లు తినేశాం అని చెప్పరు. ప్రపంచం అంటే ఇలా ఉంటుందని అన్నారట ఒకరు. సముద్రాల వ్రాశాడు: 'జగమే మాయ బ్రతుకే మాయ వేదాలలో (వేదం అంటే జ్ఞానం) సారమింతేనయా; కష్టసుఖాలు కావడి కుండలు; ఆశామోహాలు దరిజేరనివ్వకు'. మనం ఈ లోకంలోకి training అవ్వటం కోసం వచ్చాం. లోకం లో ఎన్నో ఆకర్షణలు ఉంటాయి. నీవు ఏ ఆకర్షణలోను పడకుండా ఉంటే ఒడ్డుకి వస్తావు. ఈ భూమి training ground. అందరూ మేము మంచి వారము అనుకుంటారు. మీరు కాదు అంతర్యామి అనుకోవాలి. అంతర్యామి అనుకుంటే మళ్ళీ ఈ దుఃఖాలయానికి రానక్కర్లేదు.

**ఆ సద్వస్తువు నీవు తెలుసుకునేది కాదు. దానంతట అది తెలియబడాలి:** నీ controller నీ హృదయంలో ఉన్నాడు. నువ్వు పక్వానికి వచ్చావా లేదా అని నిర్ణయించే వాడు ఇక్కడే ఉన్నాడు. మీరు ఎంతవరకు deserve అయ్యారో, దాన్నిబట్టి (యోగ్యత, అర్హతని బట్టి) ఇస్తాడు. ఆ సద్వస్తువు నీవు తెలుసుకునేది కాదు. దానంతట అది తెలియబడాలి. లోపలున్న సద్వస్తువు మీరు ఎరుకలోకి రమ్మంటే రాదు. మీ బుద్ధి పక్వానికి వస్తే, ఏకాగ్రత పవిత్రత వస్తే, ఎవరికైతే యోగ్యత అర్హత ఉందో వారికి మాత్రమే తెలియబడుతుంది. నీ హృదయంలోని వస్తువు ఎరుకలోకి వస్తే నీ దేహం చనిపోయినా నేను ఉన్నాను అనే అనుభవం నీకు వస్తుంది. దేహంతోటి లోకంతోటి సంబంధం లేకుండా అది ఉండగలదు. అది Immortal. దాని స్వరూపమే సుఖం, శాంతి, ఆనందం, ఉండటం. ఏదైతే ఎప్పుడూ ఉంటుందో అది మీరై ఉన్నారు. అది అనుభవంలోకి రావడానికి సహకరిస్తాడు గురువు. మనం సాధన slow గా చేసుకున్నా మన mind లో మనం పొందవలసింది మాత్రం miss అవ్వకూడదు. Truth మనస్సుతో తెలుసుకునేది కాదు. నీ మనస్సు అంతర్ముఖం అయితే, likes-dislikes లేకుండా ఉంటే, purity ఉన్న mind కి అది తెలియబడ్తుంది, ఎరుకలోకి వస్తుంది. మనస్సు అంతర్ముఖం అవ్వగానే దానికి నామ రూపాల నుంచి వచ్చే food ఆగిపోయి, mind purify అవుతుంది. Purify అవ్వగానే Truth ఎరుకలోకి వస్తుంది. చీకటి లోంచి వెలుగు లోకి వచ్చినట్లు అనిపిస్తుంది. శరీరం పోతున్నా మనం ఉంటాం అని తెలుస్తుంది. నీ మనస్సు, మాట, చేత ఒకటిగా ఉండాలి. కొందరు ఎలా ఉంటారంటే ఆలోచించేది ఒకటి, చెప్పేది ఒకటి, చేసేది ఒకటి. మనస్సు, మాట, చేత ఒకటిగా ఉన్నవాడికే అంతర్యామి reveal అవుతాడు. ఆయన తెలియబడితేనే తెలుసుకోగలం. మనకు object కాదు God. ఈశ్వరుడు సర్వసాక్షి. నీవు ఏ పని చేస్తున్నావో, నీకు ఎటువంటి తలంపులు వస్తున్నాయో చూస్తాడు. మనకు ఎంతవరకు purity, goodness ఉన్నాయో చూస్తాడు. purity ఉంటే గాని అంతర్యామి నీకు ఎరుకలోకి రాడు.



**'Lead me from ignorance to Knowledge, from mortality to Immortality' అని వేదంలో ఉంది**. నిద్ర లోంచి మెలుకువ లోకి ఎలా వస్తున్నారో అలాగే అజ్ఞానం లోంచి జ్ఞానంలోకి మేలుకోవాలి. ఆ state లో మనం ఉన్నా, ఆ state లో మనం నిద్ర పోతున్నాం. మనం చని పోయే రోజుకైనా ఆ state లో మేలుకోవాలి. మెలుకువ వస్తే దేహం పోయినా మనం ఉంటాం అని తెలుస్తుంది. మెలుకువ రాక పొతే fail అయిపోయినట్టే. దీపం ఉండగానే చదువుకోక పొతే దీపం పోయాక ఇంకేమి చదువుతాం? మీకు నచ్చలేదని అసత్యం సత్యమెలా అవుతుంది?




**నీ లోపల ఉన్న వాసనలన్నీ నశిస్తే bodies ఆగిపోతాయి**:

Mind లో tendencies ఉంటే body వస్తుంది. ఈ చెవులు కళ్ళు గోళాలు. నీకు సినిమా చూడాలనే తలంపు మెదడులో ఉంటుంది. ఆ తలంపు, ఇంద్రియం, చూడాలనే బుద్ధి mind లో ఉంది కాని కళ్ళలో లేదు. స్మశానం లో కళ్ళు కాలిపోతాయి కాని సినిమా చూడాలనే బుద్ధి కాలదు. ఎందుచేతనంటే అది శరీరంలో ఒక భాగం కాదు కాబట్టి. వాసన ఉంటే body వస్తుంది. వాసనాక్షయం అయితే శరీరం రాదు. ఎందుకంటే వాడికి ఇంక అవసరం లేదు. శరీరంతో, మనస్సుతో, ప్రపంచంతో, సెన్సెస్ తో సంబంధం లేకుండా 100% happiness మీకు అనుభవంలో ఉంటే body రాదు. వారు నిర్వాణ సుఖాన్ని పొందుతారు. kerosene oil అయిపోయిన వెంటనే దీపం ఆరిపోతుంది. నీ లోపల ఉన్న వాసనలన్నీ ఆరిపోతే bodies ఆగిపోతాయి. వాసనలు ఉంటే matter కావాలి. జ్ఞానులు మిమ్మల్ని ఆ bodies రాని state కి తీసుకెళ్ళడానికి ప్రయత్నిస్తారు.



**మనస్సును అంతర్ముఖ పరుచు:** రాగద్వేషాలు మానసికమైనవి. ఇవి మనస్సుని బహిర్ముఖం చేస్తాయి. రాగద్వేషాలు లేని మనస్సు అంతర్ముఖం అయితే, దానికి లోచూపు కలిగితే, లోపల ఉన్న సత్యం నీకు ఎరుకలోకి రావడం తేలిక.

**ఎల్లమ్మ పుల్లమ్మని కాదు శాస్త్రాన్ని ప్రమాణంగా తీసుకోవాలి:**

శాస్త్రం అంటే నిర్దేశించి చెప్తుంది. Do's don'ts (చెయ్య వలసినవి, చెయ్య కూడనివి) చెప్తుంది. మనకి ఏ తలంపు వస్తే అదే నిజం అనుకుంటున్నాం. అలా కాదు. ఏది చేయదగింది, ఏది విడవాల్సింది అనే విషయంలో శాస్త్రాన్ని ప్రమాణంగా తీసుకోవాలి. ఎల్లమ్మ పుల్లమ్మని కాదు ప్రమాణంగా తీసుకోవాల్సింది. శాస్త్రం లో చెప్పబడింది: 'నీవు ఈ దేహం కాదు, ఈ మనస్సు కాదు. వీటికి అతీతంగా సద్వస్తువు ఉంది. అది నీ హృదయంలో ఉంది. అది నీవై ఉన్నావు. అది ఒక్కటే నిజం. అది తెలిసే వరకు శాంతి లేదు, సుఖం లేదు. ఆ నిజం నీకు తెలిస్తే శవాలను మోయనక్కర్లేదు. ఆ నిజం నీకు తెలియక పోతే, శరీరం పోతే నేను పోతాను అనుకుంటావు'. గాడిద బరువు మోసుకెళ్తుంది. మీరు బంగారం వేస్తే బంగారం, కలవ వేస్తే కలవని మోసుకెళ్తుంది కాని వాటి విలువ దానికి



తెలీదు. అలాగే మనం మంచి గ్రంథాలను (eg: భగవద్గీత) మోసుకు పోతున్నాం. వాటి విలువ తెలియటం లేదు. మన దగ్గర మంచి గ్రంథాలు, ఉపయోగపడే సాహిత్యం ఉన్నప్పటికీ, పండితులు కూడా వాటిని మంచి గంధపు చెక్కల్ని గాడిద మోసుకెళ్ళినట్టు మోసుకెళ్తున్నారు. వారికి రుచి తెలియటం లేదు. నాలుగు పుస్తకాలు చదివి పాండిత్యం సంపాదిస్తున్నారు కానీ వాటి విలువ తెలియటం లేదు. శాస్త్రం లో ఏ విషయం గురించి ప్రతిపాదించారో దాన్ని తెలుసుకోవాలనే జిజ్ఞాస గానీ ముముక్షత్వం కానీ వీరికి రావటం లేదు. గ్రంథాలు మీ దగ్గరున్నా వాటి విలువ తెలియకపోతే వాటిని గ్రహించే శక్తి ఉండదు. చంటిపిల్లాడికి 100 రూ. కాగితం ఇస్తే చింపేస్తాడు. దాని విలువ వాడికి తెలీదు. అలాగే శాస్త్రం విలువ తెలీకుండా మనం కూడా అలాగే ప్రవర్తిస్తున్నాం. శాస్త్రం ఉన్నా దాని విలువ తెలియకపోవడం వలన ఆ శాస్త్రం మీకు ఉపయోగ పడదని ఆచార్యులవారు చెప్పారు.

**దుఃఖస్పర్శలేని స్థితికి తీసుకు వెళ్ళడానికే ఈ సబ్జెక్ట్** : ఎదో రోజుకి మీ శరీరం చనిపోతుంది. ఆ రోజుకి మీ బాహ్యపరిస్థితులతో సంబంధం లేకుండా 100 కి 100 పాళ్లు సుఖంగా ఉండ గలిగితే, మీకు శరీరాలు రావు. మిమ్మల్ని ఆ స్టేట్ కి (దుఃఖస్పర్శలేని స్థితికి) తీసుకు వెళ్ళడానికి ఈ సబ్జెక్ట్ వచ్చింది.

**బ్రహ్మం గురించి వింటేనే బ్రహ్మం తెలియదు. బ్రహ్మం లో ఉండగలగాలి. బ్రహ్మం లో జీవించగలగాలి.**

**అది బ్రహ్మనిష్ఠ:** ఉపనిషత్తు లో ఏ సత్యం అయితే చెప్పబడిందో దాన్ని తెలుసుకున్న వారిని శ్రోత్రియుడు అని అంటారు. బ్రహ్మనిష్ఠుడు అంటే బ్రహ్మం లో స్థిరపడిన వాడు. కాలేజీ లో philosophy చదువుకున్నప్పటికీ నీవు బ్రహ్మనిష్ఠుడివి శ్రోత్రియుడివి కాలేవు. నీకు philosophy లో డిగ్రీలు ఉన్నా బ్రహ్మనిష్ఠలో అంటే నీవు ఏదిగా ఉన్నవో దానిలో స్థిరంగా ఉండకపోతే, నీ ప్రజ్ఞ అక్కడ స్థిరంగా ఉండలేకపోతే నీకు బ్రహ్మనిష్ఠ కలుగదు. బ్రహ్మనిష్ఠ అంటే బ్రహ్మంలో స్థిరపడిన వాడు. మీరు శ్రవణం చేస్తే సరిపోదు. విన్నది, చదివింది, ధ్యానం చేసింది ఇవన్నీ రెండో పక్షం. అదిగా మీరుండాలి. అంటే మనం ఇప్పుడు శరీరంగా ఎలా ఉంటున్నమో, మనస్సుగా ఎలా ఉంటున్నామో అంత సహజంగా మీరు బ్రహ్మంలో (మీరు ఏదైతే అయిఉన్నారో అందులో) స్థిరబుద్ధి కలిగి ఉండాలి. బ్రహ్మం లో ఉండగలగాలి. బ్రహ్మం లో జీవించగలగాలి. అది బ్రహ్మనిష్ఠ. ఇప్పుడు మీరు దేహంగా, మనస్సుగా, అహంకారంగా జీవిస్తున్నారు. మీకు Individual consciousness ఉంది కానీ Universal consciousness లేదు. ఆ Universal consciousness రావాలి. బ్రహ్మంను తెలుసుకోవాలి అంటే బ్రహ్మం గా ఉండగలగాలి. అదిగా ఉంటేనే అది తెలియబడుతుంది. ఇందులో రాజీ పడేది లేదని చెప్తున్నారు ఆచార్యులవారు. బ్రహ్మం గురించి విన్నంతనే బ్రహ్మం తెలియదు.



**మనం పాడైపోడానికి రెండే కారణాలు: doership and enjoyership:** మేము బాగా సంపాదించాము అనుకోవడం doership అయితే సుఖపడిపోతున్నాం (అందుకే పెద్ద కారుల్లో తిరుగుతున్నాం) అనుకోవడం enjoyership. ఈ రెండూ ఉంటే ఏ జీవుడికైనా మళ్ళీ body వచ్చేస్తుంది.

  

**శరీరం ఉండగానే secret burdens నశించాలి**: భగవాన్ ఉన్నది నలుబది లో అన్నారు: ‘ ఈ అహంకారం రూపములు పట్టుకొని పుడ్తుంది. రూపాలు మారుస్తూ ఉంటుంది. చచ్చేటప్పుడు ఎదో రూపాన్ని చింతిస్తూ చస్తుంది. అది వేంకటేశ్వర స్వామి రూపాన్ని పట్టుకోదు. ఎక్కడ attachment ఉంటే ఆ రూపాన్ని పట్టుకొని చస్తుంది. ‘మీరు చెప్పేది తప్పు. మా ఇష్టదేవుడు రాముడు కనుక రాముడ్ని పట్టుకుంటాం’ అని మీరు అనవచ్చు. రాముడంటే మీకు ఇష్టం ఉండచ్చు కాని రాముని మీద ఇష్టం కన్నా వేరే ఇష్టాలు మీ గుండెలో ఇంకా ఎక్కువగా ఉన్నాయి. వాటిని secret burdens అంటారు. మీకు తెలియవు. సినిమా లో ఒక బొమ్మ తర్వాత ఇంకో బొమ్మ మారుతూ ఉంటాయి కదా. అలాగే ఒక బొమ్మ తర్వాత ఒకటి mind లోకి వస్తూ ఉంటాయి. secret burdens రాగానే Mind దాన్ని పట్టుకుంటుంది. అప్పుడు ప్రాణం పోతుంది. ఆ time లోనే నీకు rebirth ఏంటో decide అయిపోతుంది. శరీరం ఉండగానే secret burdens నశించాలి. వాసనాక్షయం అయిపోతే నీకు body అవసరం లేదు. ఆ Nirvana స్థితిలో happiness ఉంటుంది. శరీరం పోయినా మనం ఉంటాం అని తెలుస్తుంది. మీరు attain చేసిన దాంట్లో ముగింపు లేని సుఖం, శాంతి, ఆనందం, ఉండటం ఉన్నాయి. అది world తో సంబంధం లేని happiness. మన శరీరాలన్నీ చనిపోతాయి. అప్పుడు మనం అనుకున్న ఆలోచన రాదు. హృదయంలో ఉన్నది వస్తుంది. ప్రాణం పోయే రోజుకి మీరు 100% independent గా happy గా ఉంటే, దానికి బయట విషయాలు కారణం కాకుండా ఉంటే, తిరిగి శరీరాలు రావు. ఎందుకంటే అవసరం లేదు కాబట్టి. మనం ఉంటాం అన్న సంగతి తెలుస్తుంది. ఆ ఉండటం endless peace లో ఉంటావు. నీకు దుఃఖ స్పర్శ ఉండదు.

**ఆచార్యుడు మీ brain కి clarity తీసుకురావాలి:** ఆచార్యులు అంటే మీరు తిండి లేక ఇబ్బంది పడుతూంటే అన్నం పెట్టాలి, పాఠాలు చెప్పాలి, ఏమైనా సందేహాలు ఉంటే clear చేయాలి. subject లో clarity తీసుకురావాలి. మీ brain లో confusion ఉండకూడదు. 'I AM'- అది ultimate truth. ఆ స్థితికి మిమ్మలను తీసుకుపోడానికి ప్రయత్నించాలి. నీకు జ్ఞాన సముపార్జన పట్ల encouragement తీసుకు రావాలి. మిమ్మల్ని Truth లోకి ప్రవేశ పెట్టడమే ఆచార్యుని పని. అజ్ఞానం అంటే జ్ఞానం లేకపోవడమే. ఆచార్యుడు అజ్ఞానం లోంచి మేల్కొల్పుతాడు.







**One look is enough, one word is enough, one touch is enough:** మహాత్ములు, యోగులు ఎవరైతే Truth ని realize చేసారో, వారు దయగా మన వంక చూస్తే చాలు. నీకు గురువు grace ఉంటే సృష్టి అంతా దైవంగా కనిపిస్తుంది. భగవాన్ యొక్క ఒక్క చూపుతో చలం లోని నాస్తికత్వం అంతా కాలిపోయింది. గురువు దయ వల్ల మాట్లాడుతారు కాని పని ఉండి కాదు. భగవాన్ రంగన్ తో అన్నారు: 'నీతో పని ఉండి మాట్లాడటం లేదు'. అంటే రంగన్ 'మరి నాతో ఎందుకు మాట్లాడుతున్నావు?' అని అడిగాడు. 'Out of Love, Out of Mercy, Out of Compassion మాట్లాడుతున్నాను' అని భగవాన్ అన్నారు. Love ఏమి అడుగదు. Lust కి trade ఉంది. ఆచార్యుల ఋణం మనం తీర్చుకోలేము. నేను చెప్తున్నాను అనే తలంపు కూడా లేకుండా ఆచార్యులు ఎంత జ్ఞానం పోస్తున్నారు మనకు!

**బుద్ధుడు అన్నాడు**: మీకు జీవించే విధానం తెలియటం లేదు. అంటే right living లేదు; right speech లేదు; right action లేదు; right knowing లేదు. Right thinking లేకపోవడం వల్ల మీ హృదయంలో ఉన్న దేవుడికి దూరం అవుతున్నారు.



**బుద్ధుడన్నాడు: నేను విశాలమైన దృక్పథంతో ఇల్లు విడిచి వెళ్తున్నాను. నేను పొందే శాంతిని సృష్టి అంతా పంచడానికి వెళ్తున్నాను**: గౌతముడు ఇంటి నుంచి పారిపోతున్నాడు. చెన్నుడు (driver) అంటాడు: 'నిన్ను అందరూ ప్రేమిస్తున్నారు, గౌరవిస్తున్నారు. మంచివారి మధ్య ఉన్నావు. వారి అందరిని విడిచి పెట్టి పొరపాటు చేస్తున్నావు'. గౌతముడు ముగింపులేని శాంతిలో ఓలలాడుతున్నాడు. గౌతముడన్నాడు: "చెన్నా! ఇటువంటి శాంతిని ఇంట్లో నలుగురికే పంచిపెట్టమంటావా? మనవారు ఈ నలుగురేనా? లోకం అంతా మన వారే కదా! మన శాంతిని లోకానికంతా పంచిపెట్టాలి. జీవకోటిని దుఃఖస్పర్శ లేని స్థితికి తీసుకెళ్ళాలి. నేను విశాలమైన దృక్పథంతో ఇల్లు విడిచి వెళుతున్నాను. నేను పొందే శాంతిని సృష్టి అంతా పంచడానికి వెళుతున్నాను". వారు పంచాలి అని పంచరు. వారి ద్వారా ఆ పని జరిగిపోతుంది.



**కోరికలు ఉంటే body వచ్చేస్తుంది**: శరీరం రాకూడదు అనుకుంటే ఆగదు. శరీరం తీసుకొచ్చే తలంపులు ఉండకూడదు. బుద్ధుడిని: 'మాకు తిరిగి body వస్తుందా?' అని అడిగితే బుద్ధుడు అన్నాడు: 'అవసరం ఉంటే body వచ్చేస్తుంది అంటే కోరికలు ఉంటే body వచ్చేస్తుంది'.

**Unfulfilled desires ఉంటే శరీరం వచ్చేస్తుంది:** బుద్ధుడిని ఒకరు అడిగారు: 'మాకు మళ్ళీ శరీరం వస్తుందా?' అంటే బుద్ధుడన్నాడు: 'మీకు మళ్ళీ శరీరము వస్తుందా లేదా అని నన్ను అడుగుతారేంటి? మీకు ఆకలి వేస్తుంటే ఎవరైనా మీకు చెప్పాలా లేక మీకే తెలుస్తుందా? మీ ఆకలి మీకే తేలుస్తూ ఉంటుంది కదా. అలాగే మీకు శరీరం అవసరమా లేదా అని మీకే తేలుస్తూ ఉంటుంది. మీకు అవసరం ఉంటే వచ్చేస్తుంది. మీకు అవసరము లేదు అనుకుంటే ఇకరాదు. మీకు తెలుస్తూ ఉంటుంది. అందరూ శరీరం కోరుకుంటున్నారు కదా. ఎందుకు కోరుకుంటున్నారు? శరీరం వస్తే అవయవాలు వస్తాయి. అవయవాల తోటి మీకున్న కోరికలు satisfy అవుతాయి. శరీరం లేకపోతే అవయవాలు రావు. శరీరం ఉండగా మీరు desirelessness పొందారు అనుకోండి, ఇక శరీరం రాదు. ఎందుకు రాదంటే అక్కడ అవసరం లేదు కాబట్టి. ఇక్కడ logic వినాలి; అసలు తర్కం అనేది ఎందుకు వచ్చిందంటే దేవుడు దగ్గరికి తీసుకు వెళ్ళడానికి. మాకు ఇంద్రియాలు ఇక అవసరం లేదు, శరీరం ఇక అవసరం లేదంటే, మళ్ళీ శరీరం రాదు. మనకు అవసరం లేని desires ఉంటే మళ్ళీ శరీరం వచ్చేస్తుంది. ఇక్కడ భగవంతుడు ఉన్నాడా లేడా అన్నది సమస్య కాదు. ఒక్క వాసన ఉంటే చాలు శరీరం రావటానికి. ఒక్క రోగం ఉంటే చాలు శరీరం చనిపోటానికి. Desires- దేహానికి సంబంధించినవి అవ్వచ్చు, లోకానికి సంబంధించినవి అవ్వచ్చు లేక శాస్త్రానికి సంబంధించినవి అవ్వచ్చు. ఏ desire ఉన్నా అది desire యే. desire ఉంటే body వచ్చేస్తుంది. శరీరం ఉండగా ఎవరైతే desireless state పొందారో, ఎవరికైతే వాసనాక్షయం అయ్యిందో, వారికి మాత్రమే శరీరం రాదు. ఎందుకు రాదంటే వారికి శరీరం యొక్క అవసరం లేదు కాబట్టి. ఇప్పుడు అన్నం కావాలా అంటే వద్దంటున్నారు. ఎందుకు వద్దంటున్నారు? అన్నం మీద మీకు ఇష్టం లేదా? ఇష్టం లేక కాదు. మీకు ఆకలి లేదు అందుకే అవసరం లేదు. అలాగే next body మీకు అక్కర్లేదు అనుకోండి- దాని అవసరం మీకు లేకపోతే అది ఇంక రాదు. కాని మీకు unfulfilled desires ఉంటే శరీరం వచ్చేస్తుంది.



**God is also creation of thought:** రామానుజుడు జగత్తు, జీవుడు, ఈశ్వరుడు నిజమే అంటారు. వీటిని త్రిరత్నాలు అంటారు. ఈ మాట భగవాన్ తో అంటే : 'మరి అహంభావం ఉన్నంత కాలం అది నిజం కదా' అని అంటారు. నీ ఆస్థిత్వం ఈ దేహానికే పరిమితం అయినంతకాలం నేను నిజం అనుకుంటావు. దేహం లోపల నేనున్నాను. నాకు బయట ప్రపంచం ఉంది, ఎక్కడో దేవుడు ఉన్నాడని అనుకుంటావు. ఈ నేను ఎంత నిజమో అవీ అంతే నిజం' అన్నారు భగవాన్. ఒకే మందు గురించి M.B.B.S లో ఒకలాగ చెప్తారు, M.D లో ఒకలాగ చెప్తారు. అలాగే భగవాన్ 'There is Ishwara' అని ముందు చెప్పి, తర్వాత He is also creation of thought అన్నారు. నీ తలంపు ఎంత నిజమో ఆయనా అంతే నిజము.







**ఆచార్యులవారన్నారు: 'The Highest happiness is born out of Self Knowledge'**: మనకి బయట పరిస్థితులన్నీ బాగున్నా Highest happiness రాదు. Only స్వరూప జ్ఞానం వల్ల వస్తుంది. స్వరూప జ్ఞానం వల్ల నీవు ఏదిగా ఉన్నావో దాని తాలూకు awareness వస్తుంది. అప్పుడు happiness హృదయంలోంచి ఉబికి వస్తుంది. బయట నుంచి వచ్చేవి pleasures. నువ్వు ఏదిగా ఉన్నావో దాని తాలూకు ఎరుకలోంచి Highest happiness వస్తుంది. Truth ని realize చేస్తే ఈ క్షణం లో ఇప్పుడే ఇక్కడే Highest happiness అనుభవించవచ్చు.

  

**చిత్జడ గ్రంథి తెగిపోతే మీకు ఉన్నది ఉన్నట్లుగా తెలుస్తుంది:** నువ్వు ఏదిగా ఉన్నావో, దాని ఎరుక లేదు. నువ్వు కాని దాన్ని (దేహం, మనస్సు) అవును అనుకుంటున్నావు. ఉన్నదాన్ని లేదు, లేనిదాన్ని ఉంది అని అనుకుంటున్నావు. వేదం అంది: 'నువ్వు దేహం కాదని చెప్పినా, నీవు ఆ దేహానికే ఎందుకు పరిమితం అవుతున్నావు?' నువ్వు కానిదాన్ని అవును అనుకోవడం అదొక ముడి- అదే చిత్జడగ్రంథి. నీవు జడ వస్తువు కాదు చైతన్యానివి. ఆ ముడి విడిపోవాలి. గురువు దయ వలన ఆ ముడి విడిపోతే ఉన్నది ఉన్నట్లుగా తెలుస్తుంది. ఈ towel క్రింద పడిపోతే నేను పడిపోయాను అని అనుకోను. ఈ శరీరం పోయినా మనం ఉంటాం అని తెలుస్తుంది. అదే realization. చిత్జడ గ్రంథి తెగిపోతే మీకు ఉన్నది ఉన్నట్లుగా తెలుస్తుంది. మీరు ఉంటారు. స్వతంత్రంగా ఉంటారు. ముగింపు లేని ఆనందం లో ఉంటారు. 100% happiness దొరికితే భగవంతుడు అక్కర్లేదు. నువ్వు నూటికి నూరు పాళ్లు శాంతిగా ఉంటే భగవంతుడితో పనేంటి? మీరు కష్టాలలో ఉంటే భగవంతుడు గుర్తుకొస్తాడు కానీ happy గా ఉంటే గుర్తుకురాడు. ముడి తెగాక వచ్చే సుఖంతో ప్రపంచం లోని ఏ సుఖం పోల్చలేము. ఆ గ్రంథి ఇప్పుడు శరీరం ఉండగా తెగిపోతే ఆ happiness ఇప్పుడే అనుభవించవచ్చు. అదే మీరు అయిపోతారు కాబట్టి. నది వెళ్లి సముద్రంలో కలిసినట్టు ఐక్యం అయిపోవాలి. Separateness కోరుకుంటే దుఃఖం వస్తుంది. నీకు దేహబుద్ధి పోతే ఈశ్వరునికి దొరకవు. దేహం నువ్వు కాదు కాబట్టి దాంట్లో నుంచి విడిపోతున్నావు. ఆ దేహం నేను అనే బుద్ధిని పెట్టి ఈశ్వరుడు దెబ్బలు కొట్టేస్తున్నాడు. గురువు సహాయంతో ఆ ముడిని తెంపేసుకోండి. అపుడిక ఈశ్వరునికి దొరకరు.

**కీర్తి కాంక్ష కామక్రోధాల కన్నా bad habit:** మీరు ఏదైనా పని చేస్తే purity కోసం చేయాలి కాని కీర్తి కోసం కాదు. కీర్తి కాంక్ష కామక్రోధాల కన్నా bad habit. కొందరు కీర్తి వస్తుంది అంటేనే పని చేస్తారు. లేకపోతే చేయరు. ఇది చాలా చెడ్డ. రాగ ద్వేషాలు ముసలివారు అయ్యాకన్నా తగ్గుతాయి కానీ కీర్తికాంక్ష మంచం పట్టినా ఉంటుంది (పెరుగుతూనే). కీర్తికాంక్ష మనస్సును బహిర్ముఖం చేస్తుంది.







**మన శరీరం తోనే విడిపోతున్నప్పుడు బాహ్యంగా ఉన్న వస్తువులతో విడిపోవటం తప్పదు:**

ఒకరికి డబ్బుంది, అధికారం ఉంది, అన్ని facililties ఉన్నాయి; జనం కూడా ఉన్నారు చేయడానికి. ఆయన: 'నాకు పునర్జన్మ లేకుండా చేయండి' అని అడిగారు. దాన్ని బట్టి వారికి subject ఎంతో కొంత అవగాహన అయ్యిందని అర్థం అయ్యింది. మన దగ్గర ఏది ఉన్నా (Power, Money), వాటిల్లోంచి విడి పోక తప్పదు. మన శరీరం తోనే విడిపోతున్నప్పుడు బాహ్యంగా ఉన్న వస్తువులతో విడిపోవటం తప్పదు. ఆ హృదయం లోని సత్యమే మీరు కాని దాంట్లోంచి విడతీస్తుంది. ఆ హృదయం లోని సద్వస్తువుని తెలుసుకునే వరకు దుఃఖం వెంటాడుతుంది.

**తీర్పులు చెప్పకండి:** వారు మంచి వారు, వీరు చెడ్డవారు అని ఈ తలంపులు కూడా మనం జ్ఞానం పొందడానికి అడ్డువస్తాయి. There is Ishwara. వీటివల్ల mind pollute అయిపోతుంది. మీరు వారు ఇలా ఉంటే బాగుండు అని అనుకుంటారా. మీరు అలా ఉంటే బాగుండును అని వారు అనుకుంటారా. ప్రతి మనిషి వాసనని బట్టి నడుస్తాడు. మనస్సుని నొక్కితే అది వాసనలని కక్కుతుంది.







**రాగి కాదు ఇది బంగారం:** ఆచార్యుడికి spoken expression ఉంది, written expression ఉంది. రెండూ ఉన్నాయి. Teaching అంతా Mercy. ఆచార్యులవారు చెప్తున్నారు. భగవాన్, దక్షిణామూర్తి చెప్పకుండానే Silence లో final state కి తీసుకెళ్తారు. ఆ Silence no mind state లోంచి వచ్చేది. ఆ Silence నిన్ను Truth దగ్గరికి తీసుకెళ్తుంది. రాగి కాదు బంగారం ఇది.



**Buddhism లో రెండే కులాలు- mind మరియు no mind:** బౌద్ధులను మీది ఏ కులం అని అడిగితే buddhism అని అంటారు. అంటే buddhism లో కులాలు లేవు అని దాని అర్థం. బుద్ధుడు last days లో చెప్పాడు: ఉన్నవి రెండే కులాలు- mind ఒక కులం, no mind ఇంకో కులం. buddhism లో రెండే కులాలు ఉన్నాయి: ఒకటి mind, ఇంకోటి no mind. mind ఉంటే ఆ మనిషి ఎంతోకొంత చెడ్డగా ఉంటాడు. mind లో ఏదో ఒకటి పెట్టుకుంటాడు. mind ఉంటే చెడ్డ కులం; No mind అనేది మంచి కులం. No mind అంటే అమనస్క స్థితి. వ్యవహారం మామూలుగా నడుస్తుంది కాని అక్కడ ఏమీ ఉండదు. అంటే అక్కడ దాచుకోటానికి ఏమీ ఉండదు. మీ అమ్మగారు ఏమైనా అంటే జీవితాంతం మీరు mind లో దాచేసుకుంటారు కదా (mind ఉన్నందుకు). No mind state లో దాచుకోటానికి ఏమీ ఉండదు. Mind ఉన్న state అయితే అది backward caste. Forward caste అంటే no mind state. ఇప్పుడు మనం ఏ caste లో ఉన్నామో చూసుకోవాలి.

**ఉన్నది నలుబది భగవాన్ హృదయం లోంచి వచ్చినది:** ఉన్నది నలుబది చదవగా చదవగా ఇందులో ఉన్న అక్షరాలు మనని వదిలేస్తాయి. అక్షరాలలోని అర్థం గుండెను పట్టుకుంటుంది. అక్షరమణమాల ఎవరో అడిగితె భగవాన్ రాసిచ్చారు కాని ఉన్నది నలుబది రాయటానికి భగవాన్ని ఎవరూ ప్రోత్సహించలేదు. ఆయన హృదయంలో నుంచి వచ్చినది. ముందు భగవాన్ ఉన్నది నలుబది అనుబంధం వ్రాసారు. అది కూడా మంచిదే. అది రాసి మురుగునార్ కి చూపించారు. 'ఇది విడి పూలుగా ఉన్నాయి, దండలు గా లేదే' అని మురుగునార్ అన్నారు. అప్పుడు దండ కింద 'ఉన్నది నలుబది' రాసారు భగవాన్. భగవాన్ ఏదైనా సంస్కృతంలో రాస్తే గణపతిముని చూడాలి. తమిళంలో రాస్తే మురుగునార్ చూడాలి. ఆచార్యులవారికి ఏమి అక్కర్లేదు. వాళ్ళకున్న knowledge తో పోలిస్తే సముద్రంలో కూడా అంత నీరు లేదమ్మా. ఆచార్యుల వారి written expression అయినా spoken expression అయినా ఇంకొకరు చూడక్కర్లేదు. ఆత్మ జ్ఞానం దగ్గరికి వచ్చేసరికి వారు కూడా భగవాన్ తో సమానమే. కాని sanskrit దగ్గరికి వచ్చేసరికి వారు సముద్రం తో సమానం. ఉన్నది నలుబది tamil లో భగవాన్ వ్రాశారు. sanskrit లో గణపతి శాస్త్రి వ్రాశారు. రమణ భక్తులకి ఉన్నది నలుబది చదవటం అలవాటు లేదు. అది అలవాటు చేసుకోవాలి. ఉన్నది నలుబది tamil లో భగవాన్ వ్రాశారు. ఒక pleader గారు దాన్ని సంస్క్రతంలో అనువాదం చేశారు. అప్పుడు గణపతి శాస్త్రి గారు గోకర్ణంలో ఉన్నారు. ఎవరో గోకర్ణం వెళ్తుంటే వారి ద్వారా ఈ సంస్కృత అనువాదాన్ని శాస్త్రి గారికి చూపించడానికి పంపారు. అది చూసి శాస్త్రి గారు: 'ఇందిలో తప్పులు దిద్దడం కంటే నేను మళ్ళీ రాసి పంపుతాను. ఎన్ని తప్పులని correct చేస్తాము. 4-5 తప్పులైతే correct చేయచ్చు కాని అన్ని తప్పులుంటే correct ఏమి చేస్తాం? అందుచేత భగవాన్ తో చెప్పండి మళ్ళీ రాసి రెండు రోజుల్లో పంపించేస్తాం' అన్నారు. అలాగే రెండు రోజుల్లో పంపేసారు. ఉన్నదేదో ఉంది; లేనిదేదో లేదు; ఆ ఉన్న దాన్ని 40 పద్యాలలో భగవాన్ ఇరికించేసారు. అందుచేత దాన్ని slow గా చదవాలి. Newspaper చదివినట్లుగా చదవకూడదు. మన జీర్ణస్థాయి చూసుకోవాలి. మనం చదువుకున్న దానిబట్టి ఏమి రాదు, అర్థం



చేసుకున్న దాన్నిబట్టి వస్తుంది. మనం ఏదైనా పుస్తకం చదువుతాం అనుకో, అది చదవటం వల్ల ఎదో వచ్చేయదు- అది అర్థం అవ్వాలి. It is not what you read but what you understand that makes us learned. కనుక ఉన్నది నలుబది ఇంటికాడ slow గా steady గా చదువుతూ ఉండండి.



**జరగవలసినది జర్గుతుంది**: ప్రపంచం లో ఏ incident జరిగినా భగవాన్ ఆశ్చర్యపడ లేదు. గాలి వాన వచ్చేసినా ఆయనకు ఆశ్చర్యం కలిగించదు. శ్రీ రామమూర్తి గారు వెళ్ళిపోయారు. ఇంకో 4 సంవత్సరాలు ఉంటారని అనుకున్నాము. ఆయన కూడా అలాగే అనుకున్నారు కాని వెళ్ళిపోయారు. ఇది మనం భగవాన్ తో చెబితే: 'అది అంతే కదా మరి. జరగాల్సింది జరిగింది', అనే వారు. దానిగురించి ఇక discussion కాని argument కాని లేదు. భగవాన్ మరియు బుద్ధుని teaching ఒకే లాగ ఉంటుంది. objective కాదు అది subjective. మీకు sorrow ఉంటే కొన్ని క్షణాల్లో ఆర్పేస్తారు. నిన్ను sorrow నుంచి sorrowless state కి jump చేయించడానికి వారికి కొన్ని క్షణాలు చాలు. నిమిషాలు కూడా అక్కర్లేదు. రామకృష్ణునికి ఆరాధన ఉంది. భగవాన్ కి బుద్ధునికి worship లేదు.

**రమణ భక్తులు first AC passengers:** 'రమణ భక్తులు ఎవరితోనూ కలవరు ఏంటి?' అని నాన్నగారిని అడిగితే నాన్నగారు అన్నారు: 'వాళ్లు first AC లో ఉన్నారు. దిగమంటే దిగరు. First AC లో ఉన్నవారికి నిద్ర పట్టేసినా పర్వాలేదు. conductor చూసుకుంటాడు. రమణ భక్తులందరూ First AC లో ఉన్నారు. ఎవరికీ జత అక్కర్లేదు. మీ station వస్తుంటే conductor చెప్పేస్తాడు. పెట్టె చుట్టపెట్టుకోండి అని చెబుతాడు. passenger కి బాధ్యత లేదు. conductor దే బాధ్యత. ఈ రమణ భక్తులందరూ అటువంటి వారు. వారి గొడవ వదిలేయండి'.



**భగవాన్ అన్నారు: 'Where can I go? I am not going away. I am here only:** నేను ఎక్కడికి వెళ్లి పోగలను? చోటు ఉండాలి కదా వెళ్ళడానికి. మనం లేని చోటు ఉంటే అక్కడికి వెళ్లిపోతాం. మనం లేనిది ఎక్కడ? అంతటా ఉన్నప్పుడు ఎక్కడికి వెళ్తాం? ఈ వెళ్లిపోవటం వెళ్లిపోవటం గొడవేంటి?' అది ఒక supreme state అమ్మా. అది మామూలుగా మాటలు కాదు. వారు experience లోంచి తీసి చెప్పింది. I am here అంటే ఇక్కడే ఉన్నాను ఎక్కడా లేను అని కాదు - అంతటా ఉన్నాను అని అర్థం.

**కనీసం body వచ్చిన రోజైనా ఈ body మనకు ఎందుకు వచ్చింది? అని విచారణ చేయాలి**: 1912 లో భగవాన్ విరూపాక్ష గుహలో ఉండగా first time birthday celebrate చేసారు. భగవాన్ అన్నారు: 'birthday అంటే body రావడం కదా. body అసలు ఎందుకు వచ్చిందో విచారణ చేయాలి కాని ఇవన్నీ ఎందుకు?' అని అన్నారు. భక్తులు ఏవో eatables తెచ్చుకున్నారు. ఇప్పుడు తెచ్చుకున్నవి మావా మీవా అని భగవాన్ని అడిగారు. మీవే అన్నారు భగవాన్. మేము తెచ్చుకున్నవి నీ ఎదురుగా మేమే తిని వెళ్లిపోతాము. నీకు అభ్యంతరం ఏమిటి? birthday నీది. eatables మావి. నిన్ను తినమని బలవంతం చేయము. ఇష్టం ఉంటే తిను లేకపోతే మానేయి. మేము తెచ్చుకున్నవి మేమే తినేసి వెళ్లిపోతాము. నీకు అభ్యంతరం ఏంటి?' ఇంక భగవాన్ reply ఏమి చెప్తాడు. ఇక response లేదు. 'కనీసం body వచ్చిన రోజైనా ఈ body మనకు ఎందుకు వచ్చింది? అని విచారణ చేయాలి' అన్నాడు. 'విచారణ చేస్తాము లేండి. ముందు తినటానికి తెచ్చుకున్నవి తిననివ్వండి' అని భక్తులు అన్నారు. వాళ్ళు తినేసి వెళ్లిపోయారు. అప్పటి నుండి భగవాన్ birthday celebrate చేయడం ప్రారంభం అయ్యింది.







**చదువుకున్నోళ్ళకి భగవాన్ ఒక పేరు పెడ్తారు- చదువుకున్న మూర్ఖులు**: వాళ్ళకి చదువు ఉంటుంది కాని మూర్ఖత్వం పోదు అని అర్థం. వాళ్ళకి explain చేసి చెప్పినా మూర్ఖత్వం పోదు. వాళ్ళ brain enlighten చేయడానికి చూసినా మూర్ఖత్వం తొందరగా పోదు. వీళ్ళకు భగవాన్ ఒక పేరు పెట్టారు - చదువుకున్న మూర్ఖులు అని. మూర్ఖత్వం common గా ఉంటుంది. అదనంగా చదువు ఉంటుంది. అదింక మనం తీయలేము. అదేదో పుట్టుకతో వచ్చి ఉంటుంది.



**మధ్వాచార్యులు సంస్కృత భాషలో బుల్లెట్ ట్రైన్ వంటి వారు:** శంకరుల వారిది kerala. రామానుజునిది tamilnadu. మధ్వాచార్యునిది కర్నాటక. ధర్మస్థలం చాలా విచిత్రంగా ఉంటుంది. అది కర్నాటకలో ఉంది. అక్కడి దేవుడు శివుడు. ఆయన పేరు మంజునాథుడు. పూజించే వారు వైష్ణవులు.Management జైన్లది. అయినా సమన్వయం ఉంటుంది. వారికి డబ్బులు ఎక్కువ వస్తాయి. అందుచేత high schools మరియు ప్రకృతి ఆశ్రమాలు నడుపుతున్నారు. మధ్వులు శివుడిని ఒప్పుకుంటారు కాని వారి supreme God విష్ణువు. ఉడిపి కృష్ణుని ఆలయంలో రెండు శివాలయాలు ఉన్నాయి. అవి చాలా ప్రాచీనమైనవి. మధ్వాచార్యులు శివాలయంలో కూర్చొని పాఠం చెప్పేవారు. వారికి supreme God విష్ణువే అయినా శివాలయంలో కూర్చొని పాఠం చెప్పేవారు. ఆయన శరీరం శవం అవ్వలేదు. ఎక్కువగా ఉపనిషత్తులు బోధించేవారు. వారిది భగవద్గీత మీద వ్యాఖ్యానం కూడా ఉంది. మధ్వాచార్యులు పాఠం చెప్తూ చెప్తూ అదృశ్యం అయ్యారు. వారి శరీరం శవం అవ్వలేదు. ఈ మాట ఎందుకు చెప్తున్నాను అంటే శంకరులది భాగావన్ ది తత్త్వం ఒక్కటే. మధ్వాచార్యులది తత్త్వం వేరుగా ఉన్నా sanskrit language మీద వారికి command ఎక్కువ. కొన్ని దేశాల్లో trains 400-500 kms/hr speed లో వెళ్తాయి. ఇలా కూర్చున్నా అసలు రైలు వెళ్తున్నట్లే తెలియదు. కిటికి తలుపులు తీస్తే కాని రైలు వెళ్తున్నట్లు తెలియదు. అంటే shake అవ్వదు బండి. track

అటువంటిది. ఇప్పుడు మోడీ ఉద్దేశ్యం Bombay నుంచి Ahmedabad కు ఇలాంటి track ఒకటి వేద్దామని. మధ్వాచార్యులు అటువంటి వారు. శంకరులకు వచ్చినంత పేరు మధ్వాచార్యులకు రాలేదు కాని ఆయనకు language మీద command అలా ఉందమ్మా. అయితే subject దగ్గరికి వచ్చేసరికి శంకరుల (గొప్ప పండితులు అయినప్పటికీ) కంటే భగవాన్ బాగా develop చేసారమ్మా. 'శంకరులు చెప్పిన దానికి మీరు చెప్పిన దానికి సరిగ్గా సరిపోతుంది ఏంటి?' అని ఒకరు భగవాన్ ని అడిగితే భగవాన్: 'ఆ విషయం నాకు తెలియదే. మన అనుభవం తీసి మనం చెప్తున్నాం' అన్నారు. బాష ఒకపక్కకి పెట్టేస్తే ఆ subject యొక్క gist ని భగవాన్ improve చేసారు.



**'ఉన్నది బ్రహ్మం ఒక్కటే' అనే పుస్తకం  బ్రహ్మ సూత్రాలు లా రాసేశారు**: 'ఉన్నది బ్రహ్మం ఒక్కటే' అనే పుస్తకం గురించి పండితులు చాలా ఉత్తరాలు రాస్తున్నారు. ఏమని అంటే మీరు కూడా శంకరుడి లా రాసేసారు. అంటే standard అలా maintain చేశారు అని వారి ఉద్దేశ్యం. శంకరుడి భాష మనకు రాదు. West Godavari లో collector గా చేసిన రామకృష్ణ గారిని 'ఉన్నది బ్రహ్మం ఒక్కటే' మీద వారి అభిప్రాయం అడిగాను. 'బ్రహ్మసూత్రాలు లాగ రాశారు' అని వారన్నారు. బ్రహ్మసూత్రాలు వ్యాసుడు రాశాడు. భగవద్గీత మున్సుబు court; ఉపనిషత్తులు high court; బ్రహ్మ సూత్రాలు supreme court తో సమానం. ఈ ఉపనిషత్తుల్లో పేచీలు ఉన్నాయి. ఒక ఉపనిషత్తు లో ఒకలాగ ఉంటే ఇంకో ఉపనిషత్తు లో ఇంకోలా ఉంటుంది. ఉపనిషత్తులలో differences ఉన్నాయి. ఇవన్నీ బ్రహ్మ సూత్రాలలో వ్యాసుడు సమన్వయం చేశాడు.








**లోకంలోకి వచ్చినా లోకం మాయకి చిక్కుకోకుండా ఉండేవాడు పరమహంస:**

రమకృష్ణ పరమహంస అని వింటాం. హంస అంటే పూర్వం హిమాలయాలలో ఉండేవి. మనం పాలు నీరు కలిపేసి అక్కడ పెడితే అవి పాలు త్రాగేసి నీరు వదిలేస్తాయి. అలాగే మీరు లోకంలోకి వచ్చినా హంస లాగా లోకం మాయలో చిక్కుకోకుండా, నామరూప బుద్ధి లేకుండా, వారు హృదయంలోని వస్తువుగా అంటే బ్రహ్మంగా ఉంటారు. ప్రపంచంలోని dust ని వదిలేస్తారు. వారు ప్రపంచాన్ని బ్రహ్మం గానే చూస్తారు. మనం ప్రపంచాన్ని ప్రపంచంగా చూస్తాం. వారికి ప్రపంచం బ్రహ్మం యందు కల్పించబడింది. పంచదార తో రకరకాల వస్తువులు చేస్తాం. ఎన్ని రకాల వస్తువులు చేసినా అందులో ఉన్నది పంచదారే. అలాగే కుండలు ఎన్ని రకాలున్నా అందులో ఉన్నది మట్టియే. రామకృష్ణులు ఉన్నవస్తువు ఉన్నట్లుగా చూస్తారు. లేనిది లేనట్లుగా చూస్తారు. వారు nonstop గా ఆనందానుభవంలో ఉంటారు. వారు శాంతి సామ్రాజ్యానికి అధిపతులు. వారి సమక్షంలో మీ effort లేకుండా మీ mind కి control వస్తుంది. Mind ఎప్పుడైతే అణిగి పోయిందో mind లో ఉన్న disturbance కూడా అణిగిపోతుంది.

 

**రామకృష్ణుడు world famous అవ్వటానికి కారణం ఆయన నిష్కపటత్వం:** రామకృష్ణుని భార్య మెడలో గొలుసు లేదమ్మా. అందరిని తిట్టడం మొదలెట్టేసాడు రామకృష్ణుడు. నీ మెడలో గొలుసు ఉందనుకో నిన్ను తిట్టడం: 'నువ్వు గొలుసులేసుకొని తిరుగుతున్నావా?' అని. అందరిని తిట్టడం మొదలెట్టాడమ్మా. ఇది అల్లరి కాకపోతే ఏంటమ్మా? శారద కు కూడ మెడలో గొలుసు చేయించాలని రామకృష్ణుని ఉద్దేశ్యం. ఆయన దగ్గర డబ్బు లేదు. Currency మరియు gold ముట్టుకోడు కదా. రామకృష్ణుడు గొలుసులు వేసుకున్న వారందరినీ తిడుతున్నారు అని ఒక అమ్మగారు ఇంటికి వెళ్లి చెప్పారు. అప్పుడు ఆ యజమాని శారదకు గొలుసు చేయించారు. గొలుసు తీసుకొస్తే 'నేను బంగారం ముట్టుకోను. మీరే వేసేయండి' అని వారిచేతే వేయించేశారు. ఇంక అప్పటినుంచి తిట్టడం మానేశారు. ఏమో మరి పెద్ద world teacher అయిపోయాడు కదా. అమెరికా లో కూడా చాలా famous. రామకృష్ణునికి ఆచార్యుల వారిలా తర్కం లేదు. Yes లేక no చెప్పేస్తారు. అంత పేరు రావటానికి కారణం- రామకృష్ణుడికి అస్సలు కపటం లేదమ్మా. 100% purity. ఒక్క మాటలో కూడా కపటం కనపడదు. ఆచార్యుల దగ్గర లౌక్యం ఉంటుంది. అది రామకృష్ణుడికి అసలు తెలియదు. ఆచర్యులకి చదువు ఉంది కదా. రామకృష్ణుడికి చదువు లేదు. నేను ఆచార్యుడి గురించి చెప్పినా రామకృష్ణుడంటే నాకు చాలా బాగా ఇష్టం. రామకృష్ణుడు కొంత కాలం (అర్చకత్వం) ఉద్యోగం చేసారు. నెలకు 8 రూపాయల జీతం. తర్వాత మానేశారు. ఏవండి మీరు ఎందుకు మానేశారు అని అడిగితే: 'నాకు పెళ్లి అయిపోయింది' అనేవారు. పెళ్ళికి ఉద్యోగానికి సంబంధం ఏమిటి? అని అడిగితే: 'అసలు మనం ఉద్యోగంలో ఎందుకు చేరాం? పెళ్లి అవ్వటం కోసం చేరాం. మరి పెళ్లి అయిపోయాక ఉద్యోగం ఎందుకు?'. ఇలా మీకు ఆచార్యులు చెప్పలేరు.






**వ్యక్తికి పొలం ఉంటుంది కాని చైతన్యానికి పొలం ఉంటుందా? నేను సంతకం పెడితే వ్యక్తిగా ఉన్నానా లేక చైతన్యంగా ఉన్నానా?**: రామకృష్ణ పరమహంస గారికి 3 ఎకరాల పొలం ఉంది. వారి నాన్నగారు చనిపోయారు. ఒక అన్నయ్య ఉన్నాడు. వాళ్ల అమ్మతో వాళ్ళ అన్నయ్య అన్నాడు: 'రామకృష్ణుడు చాలా అమాయకుడు. నాన్న చనిపోయారు. మూడు ఎకరాల పొలం ఉంది. రామకృష్ణుడు చూసుకోలేడు. నేను ఉద్యోగానికై calcutta వెళ్లిపోతున్నాను. కాబట్టి అది అమ్మేద్దాం' అన్నాడు. అమ్మేసి డబ్బు పంచుకోవచ్చు. ఇది మీరందరూ వినండి. ఇది వింటే ఇంక భగవద్గీత చదవక్కర్లేదు: 3 ఎకరాల పొలం అమ్మేసాను అని అన్న చెప్పినా రమకృష్ణుడు ఎందుకు అమ్మేసారు అని ఏమీ అడగలేదు. అన్నగారు అన్నారు: 'subregistrar office కి నువ్వు వెళ్ళాలి. ఇవాళ్ళ సంతకాలు. అది అమ్మేసినట్టుగా ఒప్పుకోవాలి. అమ్మిన డబ్బు ఇచ్చేశాడు. కాబట్టి మనం వాడి పేరు మీద register చేయించాలి'. రామకృష్ణుడికి అర్థం అయ్యిందో లేదో మనకి తెలీదుకాని సరే అని ఒప్పుకున్నాడు. అప్పటికి రామకృష్ణుడికి పెళ్లి అవ్వలేదు కాని major అయిపోయాడు. అప్పటికి ఇంకా పరమహంస అవ్వలేదు. ఇంకా గదాధర్ గానే ఉన్నాడు. అన్నగారు సంతకం చేశాక subregistrar గదాధర్ ని సంతకం కోసం తీసుకురమ్మన్నారు. గదాధర్ వెళ్ళాడు. అప్పుడు subregistrar ఇక్కడ సంతకం చెయ్యి అని




గదాధర్ ని అన్నాడు. ఇక్కడ మొదలైన్దమ్మా. సంతకం ఎందుకు పెట్టాలి అని గదాధర్ అడిగాడు. subregistrar అన్నాడు: ఆ పొలం నువ్వు సంపాదించలేదు కాని అది వారసత్వంగా నీకు వచ్చింది. నువ్వు ఆ పొలానికి యజమాని కాబట్టి సంతకం పెట్టాలి'. గదాధర్ అన్నాడు: 'ఆ పొలానికి నేను యజమాని అని అంగీకరిస్తే నేను కపటిని అని అంగీకరించినట్లే కదా. సంతకం పెడితే ఆ పొలం నాది అని ఒప్పుకున్నట్లే కదా'. అంటే subregistrar 'అంతే కదా' అన్నాడు. అప్పటికే గదాధరుడు చైతన్యం అయి ఉన్నాడు. అందుకే ఇలా అన్నాడు: 'మరి నాది అని అంగీకరిస్తే చైతన్యానికి పొలం ఉంటుందా? Individual i కి పొలం ఉంటుంది, జీవుడికి పొలం ఉంటుంది కాని చైతన్యానికి పొలం ఉంటుందా? నన్ను సంతకం పెట్టమంటున్నావు. ఇప్పుడు నేను జీవుడిగా ఉన్నానా లేక చైతన్యంగా ఉన్నానా? సంతకం పెడితే నేను జీవుడ్ని. మరి who am I? నేను చైతన్యాన్ని. చైతన్యానికి ownership ఉంటుందా? చైతన్యానికి ownership లేకుండా నేను సంతకం ఎలా పెడ్తాను? Universal I కి ownership ఉంటుందా? ఉండదు. మరి ownership లేకుండా నేను సంతకం ఎలా పెడ్తాను? వ్యక్తికి పొలం ఉంటుంది కాని చైతన్యానికి పొలం ఉంటుందా? నేను సంతకం పెడితే వ్యక్తిగా ఉన్నానా లేక చైతన్యంగా ఉన్నానా? అందుకు సంతకం పెట్టను' అన్నాడు. ఈ పేచీ అంతా గదాధర్ subregistrar మధ్యలో జరిగింది. కొనుక్కునే వాడన్నాడు: ' గదాధర్ చూడడానికి పిచ్చోడిలా ఉన్నాడు. వీడు court కెళ్తే కదా గొడవ. వీడు court కి వెళ్ళడు. వీడు సంతకం పెట్టక్కర్లేదు పోమ్మన్నాడు'. నీకు అభ్యంతరం లేకపోతే నాకేంటి అని subregistrar కూడ గదాధర్ ని వెళ్లిపొమ్మన్నాడు. అలాగే గదాధర్ ఇంటికి వెళ్ళిపోయాడు. మరి డబ్బు సంగతి ఏమిటి? గదాధర్ వాటా తల్లి మరియు అన్నయ్య తినేశారు.



**ఇది world history లో లేదమ్మా. రామకృష్ణుడు Currency note గాని gold గాని touch చేస్తే ఆ చేతికి paralysis వచ్చేస్తుంది:** దక్షిణేశ్వరం లో అన్నగారు ఉద్యోగం వేయించారు. 8 రూపాయల జీతం. అది గొప్ప story. 8 రూపాయల జీతానికి నలుగురు కాపలా. ఏవండి రేపు మీరు ఖాళీ ఉంటారా? రేపు ఒకటో తారీకు వచ్చేస్తుంది. జీతం తెచ్చుకోవాలి. మిమ్మల్ని 'ఖాళీగా ఉంటే వచ్చేయండి' అని అడుగుతాడాయన. జీతం ముట్టుకోడు. ఎదో వేలిముద్ర వేసేస్తాడు. ఫలానా వారిని తెమ్మంట్టాడు. తర్వాత ఇంకొకరిని పిల్చి లెక్కేయమంటాడు. సంతకు ఇంకోడు. ఇంకో విచిత్రం ఈ ప్రపంచం లో ఎక్కడా లేదు- బుద్ధునికి యేసుక్రీస్తుకి కూడా లేదు: Currency note గాని gold గాని touch చేస్తే ఆ చేతికి paralysis వచ్చేస్తుంది. ఇది world history లో లేదమ్మా. అందుచేత సంతకు కూడా ఎవరో ఒకరిని తీసుకెళ్ళేవాడు. ఈ 8 రూపాయలలో ఒక రూపాయి donation. ముందు ఆ రూపాయిని separate చేసేయమంటాడు. donation కూడ ఎవరో ఒకరి చేత ఇప్పిస్తాడు. భక్తులకి 8 రూపాయల జీతం పెద్ద చాకిరి అయిపోయింది.



**రామకృష్ణుడు అంటాడు: 'I am poor in the spirit' అంటే డబ్బుంటే దాచుకోండి కాని దాన్ని నెత్తిమీదకు రానివ్వకండి**: ఇప్పుడు ఎవరైనా మిమ్మల్ని బీదవాడంటే బాధపడతారు; ధనవంతుడంటే సంతోషిస్తారు. కాని 'మీరు బీదవారు' అంటే రామకృష్ణుడు ఏమీ అనుకోడు పైగా సంతోషిస్తాడు. రామకృష్ణుడు అంటాడు: 'మీకు బయటకు నేను లేనివాడిగా కన్పిస్తున్నాను. Not only that I am poor in spirit. అంటే లోపల కూడా బీద వాడినే. మీరు నన్ను 'ధనవంతులు అనుకోవాలి' అని అనుకోవటంలేదు. మీరు నన్ను బీదవాడు అని అనుకున్నా నాకేమి తేడా అనిపించదు ఎందుచేత అంటే I am already poor in spirit. రామకృష్ణుడు బీదవాడు అని మీరు అనుకున్నా నాకు ఇబ్బంది లేదు. ఎందుచేత? నేను లోపల బీదవాడినై ఉన్నాను కదా'. దీని అంతరార్థం పట్టుకోవాలమ్మా: ఇంటికాడ డబ్బున్నా లోపల poor గా ఉండండి. ఇంటికాడ డబ్బుంటే దాచుకోండి but you must be poor in the spirit. లోపల మీరు బీదవాడిగా ఉండండి. లోపల 'నేను ధనవంతుడిని ధనవంతుడిని' అనుకుంటే పాడైపోతారు. ఆయన మాటలు మీకు అందుతున్నాయా? అందటం లేదు. అవి అందాలి. డబ్బుంటే దాచుకోండి కాని దాన్ని నెత్తిమీదకు రానివ్వకండి. నరేంద్రుడు ఉన్నాడుకదా కుర్రగాడు. రామకృష్ణుడు అనేవాడు: 'ఏమయ్యా నరేన్ మన గురించి టౌన్ లో talk ఎలా ఉంది?' టౌన్ అంటే calcutta అని అర్థం. టౌన్ అంటే పట్నం. మద్రాస్ ని కూడా పూర్వం పట్నం అనేవారు. నరేంద్రుడు అన్నాడు: 'badman అనుకోవటం లేదు కాని poorman అనుకుంటున్నారు'. అప్పుడు రామకృష్ణుడు: 'Oh! very good, very good, very good' అన్నాడు. మరి మిమ్మల్ని poor man అంటే మీకు బాధ వచ్చేస్తుంది కాని రామకృష్ణుడు అలా కాదు.



**సాంప్రదాయం ప్రకారం ముందు హరే రామ అనాలి తర్వాత హరే కృష్ణ అనాలి కాని హరే కృష్ణ వారు తిరిగేసి చెప్తారు**: పురాణాల్లో ఉన్నది 'హరే రామ హరే రామ రామ రామ హరే హరే; హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే' కాని హరే కృష్ణ వారు చెప్పే మంత్రం: 'హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే; హరే రామ హరే రామ రామ రామ హరే హరే'. శాస్త్రం లో ముందు రాముడు తర్వాత కృష్ణుడు వస్తారు. మనం అనుకుంటే శాస్త్రం లో ఉన్నట్టు అనుకోవాలి (ముందు రాముడు తర్వాత కృష్ణుడు) లేక నోరు మూసుకొని పడి ఉండాలి. వాళ్ళు హరే కృష్ణ అని అంటున్నారు. ఎందుకు అంటున్నారో వాళ్ళకే తెలియదు. ఈ దేశంలో కుల feeling ఎక్కువ. శ్రీ కృష్ణచైతన్య కృష్ణుని యొక్క అంశ. ఆయన బ్రాహ్మణుడు. అందరికి 'హరే రామ హరే రామ రామ రామ హరే హరే; హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే' అని మామూలుగానే చెప్పే వాడు. ఇది చూసి బ్రాహ్మణులు ఎదురు తిరిగారు. 'నువ్వు అలా చెప్పటానికి వీలు లేదు. బ్రాహ్మణులకే ఉపదేశించాలి, ఇతర కులాల వారికి మంత్రం ఉపదేశించటానికి వీలు లేదు' అని గొడవ పెట్టారు. మరి ఇతర కులాల వారు కూడా బాగు పడాలి కదా అని చైతన్యుడు 'తిరగేసి చెప్పుకుంటాం అంటే హరే రామ బదులు హరే కృష్ణ అని ముందు చెప్తాం; మీకేమైనా అభ్యంతరమా?' అని అడిగాడు. అప్పుడు బ్రాహ్మణులు 'చెప్పుకుంటే చెప్పుకోండి' అన్నారు. ఇంక అప్పటినుంచి బ్రాహ్మణులు తిరగబడడం ఆపేసారు. అప్పటి నుంచి చైతన్య సాంప్రదాయం వారు 'హరే కృష్ణ' అని మొదట అంటున్నారు. అలా అనుకోవడంలో తప్పు లేదు కాని పుణ్యం వస్తుందో రాదో చెప్పలేము.



**వివేకానందుడు ఓదార్చడు మిమ్మల్ని తిట్టేస్తాడు**: వివేకానందుడు అంటాడు: మీ ఆరోగ్యానికి భగవద్గీత అడ్డు వస్తుంటే అది తీసి రోడ్డు మీద పాడేసై. మీరందరూ ఇనప కండరములు ఉక్కు నరములు కల్గిఉండండి. మనం ఏడిస్తే వివేకానందుడు పరామర్శ చేయడమ్మా తిడతాడు: 'What makes you weep my friend? ఎందుకు అలా ఏడుస్తున్నావు. అసలు నిన్ను ఏడిపించగల శక్తి ఈ world లో దేనికైనా ఉందా?' అలా తిట్టేసి వెళ్ళిపోతాడు. ఆయన్ని పిలవకూడదు మనం. ఈ Modi కి ఎవరూ దొరకక కళ్ళకి కనపడేలా table పైన ఆయన (వివేకానందుని) photo పెట్టుకుంటాడు. రాముడు లేడు. కృష్ణుడు లేడు. కళ్ళకి కనపడాలి అని - ఈ స్వామిజి photo table మీద ఎదురుగా పెట్టుకుంటాడు. వీడికి వాడికి సరిపోయింది అనుకోవాలి మనం. Mission సాంప్రదాయం ప్రకారం వివేకానందుడిని స్వామీజీ అని అంటారు. నువ్వు ఇవాళ time కి class రాలేదేంటి అని స్వామీజీ అడిగినప్పుడు ఒకవేళ ఇంటికాడ పని ఉంది అని నువ్వు అన్నావనుకో, స్వామీజీ అంటారు: 'You call yourselves as a householder. What house can hold you?' ఇల్లు నిన్ను పట్టుకుందా? వెళ్లొద్దు అని చెప్పిందా? లేక ఇంటిని నువ్వు పట్టుకున్నావా? మీరే ఇంటిని పట్టుకొన్నారు. మరి ఇల్లు మమ్మల్ని పట్టుకుంది అని ఎందుకు తిరిగేసి చెప్తున్నారు?



**Lincoln కి అంత పేరు రావటానికి కారణం- civil war గెల్చి slavery పోగొట్టడం**: దూడసంతల్లో దూడలను అమ్మినట్లు మనుష్యులను అమ్మేసేవారు. మీ దగ్గర ఒక మనిషి ఉన్నాడనుకో వాడు సరిగ్గా పని చెయకపోతే వాడ్ని bazaar లోకి తీసుకువెళ్లి సంతలో అమ్మేసేవారు. వాడ్ని ఇంకోడు కొనుక్కుంటాడు. Cattle మార్కెట్ ఎలా ఉంటుందో Lincoln time లో మనుష్యుల మార్కెట్ అలా ఉండేది. ఆ business చేసే వారందరూ కూడా చెబితే వినలేదు. అప్పుడు ఆ business చేసే వారందరి మీద war declare చేశాడు. ఆ business చేసేవారికి కూడా సైన్యం ఉంది. వాళ్ళు war declare చేశారు. Lincoln ది government సైన్యం. చివరికి Lincoln నెగ్గాడు. Slavery పోగొట్టాడు. యుద్ధం అయిపోయాక వారు Lincoln ని ఆహ్వానించారు. Lincoln కి security ఉంటుంది. అయినా రాత్రి ౯ గంటలకు Lincoln ని కాల్చారు. అది బాగా పేల్చినా పర్లేదు వెంటనే చచ్చిపోదుడు కాని సరిగ్గా పేల్చలేకపోయాడు. ఇక్కడ Lincoln ని మీరు అర్థం చేసుకోండి. వాడు బతకడు చావడు. చచ్చిపోయినా పర్లేదు లేక బతికినా పర్లేదు. కాల్చేవాడు correct గా కాల్చలేకపోయాడు. ఇవాళ రాత్రి ౯ ఇంటికి కాలిస్తే రేపు పొద్దున్న ౯ ఇంటివరకు Lincoln చావలేదు. ఇప్పుడున్న మందులు అప్పుడు అంత latest వి లేవు. ౧౨ hrs Hell అనుభవించాడు.



**Who am I? నేను physics వాడినా mathematics వాడినా? అంటే physics వాడే అని చెప్పచ్చు.** Einstein physics & maths రెండిట్లో పెద్దవాడు. ఆయన పేరు Albert Einstein అయినా వాళ్ళ అమ్మ మాత్రం Albert అని పిలిచేది. 'Who am I?' ప్రశ్న Albert కూ వచ్చింది. Albert కూడా 'Who am I ?' అని అనేవాడు. ఎందుకు అనేవాడు? అమెరికాలో mathematicians conference వేరు physicist conference వేరు. Maths కాంగ్రెస్ మరియు physics కాంగ్రెస్ ఇద్దరూ Einstein ని ఆహ్వానించే వారు. ఎవరో ఒకరు పిలిస్తే పర్లేదు. ఇద్దరు పిలిస్తే ఎలాగా? నేను mathematician నా లేక physicist నా? అనే ప్రశ్న Einstein కి వచ్చేది. physicist అని చెప్పచ్చు. ఎందుకంటే mathematics లో ఉన్న లెక్కలు కన్నా physics లో ఉన్న లెక్కలు కష్టంగా ఉంటాయి. mathematics లో maths వేరు physics లో maths వేరు. physics లో కూడా maths ఉంటుంది. ఆ maths arthimetical maths కన్నా కష్టంగా ఉంటుంది. కాగితం కలం అక్కర్లేకుండా Albert ఇలా గోరు మీద లెక్కలు చేసేస్తాడు.



**Albert ఈ భూమి మీదకు వచ్చి వెళ్లిపోయినట్టు కూడా గుర్తు వద్దు అన్నాడు**: Einstein New Jersey hospital లో చనిపోయాడు. 'మీరు చని పోయాక మీ తలకాయ కోసి పరిశీలిస్తాం. మాకు అనుమతి నివ్వండి' అని Einstein ని అడిగితే 'మీ తలకాయలు ఎలా ఉన్నాయో నా తలకాయ అలాగే ఉంటుంది దానిలో వేరే ప్రత్యేకత ఉండదు' అని ఆయన ఒప్పుకోలేదు. 'ఎలాగైనా burial ground లో Einstein తల కాలిపోతుంది కదా, మాకు ఇవ్వండి' అని doctors బంధువులను అడిగితే వారు ఒప్పుకున్నారు. History record చేసినంతగా world లో Einstein and Newton అంతటి genius లు ఇప్పటి దాకా రాలేదు. వారి మెదడు ఎలా ఉంది? మనందరి మెదడు లా ఉందా? ఏదైనా ప్రత్యేకత ఉందా? అని చూడాలని doctors ఉద్దేశ్యం. బంధువులు ఒప్పుకోగా వారు Einstein తల కోసి పరిశీలిస్తే లోపల రక్తకణాలు మనకన్నా deep గా ఉన్నాయట. ఎదో ఒకటి మొత్తానికి brain లో ఎదో తేడా ఉంది-something different. ఆ గొడవ వదిలేయండి. Einstein Human side అంటే మానవతావాదం చాలా great. Einstein లో అసలు కీర్తికాంక్ష లేదు. The end of Mathematics is philosophy. Mathematics లో peak కి వెళ్లావనుకో next step philosophy లోకి వచ్చేస్తావు. ఇక్కడ వినండి Albert గురించి - science side కాదు human

side: Doctors తో అన్నాడు- నేను చనిపోయినా ఎవరితోనూ చెప్పద్దు. రేడియో లో కూడా చెప్పద్దు. New Jersey లో ఫలానా burial ground కి తీసుకెళ్ళండి. funeral procession వద్దు. ఎవరో ఒక నలుగురు సరిపోతారు. body ని అక్కడ burn చేసేయండి. bury చేయకండి. burn చేసాక మీరు నాకు చేయాల్సిన ఉపకారం ఏంటంటే: Albert ని అక్కడ burn చేసినట్టు గుర్తు ఉండకూడదు. నీళ్ళు వేసి అదంతా కడిగేయండి. Memorial వద్దు. burn చేసినట్టు గుర్తు ఉండకూడదు అని ఎందుకు అన్నాడు అంటే అక్కడ memorial కట్టేస్తారు అని. ఇప్పుడు మన స్వాములు ముందే కట్టించేసుకుంటున్నారు కదా. వారు స్వాములో తెలియదు పాములో తెలియదు. Albert ఈ భూమి మీదకు వచ్చి వెళ్లిపోయినట్టు కూడా గుర్తు వద్దు అన్నాడు. అంటే అక్కడ doership లేదు. ఆ doership గనుక లేకపొతే మీరు Albert కన్నా great అయిపోతారు. Albert ని కాల్చారు కదా. కాల్చినప్పుడు అస్తికలు వచ్చినవి. New Jersey కి పది మైళ్ళ దూరంలో ఒక river ఉంది. ఆ అస్తికలను ఎవరో ఒకరిని (ఫలానా వాళ్ళు అని కాదు) అక్కడ పడేయమన్నాడు. Albert immortal words- ఇవి స్మరించుకొంటూ చచ్చిపొండి మీరంతా: ఈ ప్రపచానికి ఏదైతే ఆధారంగా ఉందో ఈ ప్రపంచానికి తెలియదు. Creator creation కి ఆధారంగా ఉన్నాడు. కాని ఆ Creator ఎవరో creation కి తెలియటం లేదు కదా. మనమూ అంతే. మనకు ఆధారంగా ఉన్నవారు తెలియకుండా బ్రతికేస్తున్నాం. Eating అండ్ sleeping అంతే కదా. భౌతికంగా ఎంత సంపాదించినా అవన్నీ ఒకటి లేని సున్నాలు'. Albert కి name and fame అక్కర్లేదు. మనందరం పాడైపోవడానికి కారణం గుర్తింపులు కోరుకోవడం. ప్రతీ దానికి గుర్తింపులు కావాలి. మేము ఇంటికాడ చాకిరి చేస్తున్నాం కాని ఎవరూ గుర్తించట్లేదు అంటారు కదా. ఆ గుర్తింపు కోరేది ఎవరు? Who is that I? వాడే body bound i. మీరు గుర్తింపులు కోరుతూ ఉంటే వాడు పెరిగిపోతాడు. rebirths కూడా పెరిగిపోతాయి.

 

**మీ అబ్బాయికి education మీద ఉన్న interest ఆ డబ్బు నాకు జ్ఞాపకం చేస్తూ ఉంటుంది:** రెండో తరగతి చదివే ఒక పిల్లవాడు తెలియక Einstein దగ్గరకు వచ్చి లెక్కలు చెప్పండి అనేవాడు. Einstein ఆ అబ్బాయిని వెళ్లిపొమ్మని చెప్పాలి కదా అలా చెప్పకుండా కూడికలు చెప్పేసేవాడు. ఆ అబ్బాయి అమ్మానాన్నలకు వాళ్ళ అబ్బాయి Einstein దగ్గరికి వెళ్తున్నట్లు తెలియదు. కొనుక్కోడానికి ఆ అబ్బాయి వాళ్ల అమ్మ ఏదో అయిదు డాలర్లు pocket money గా ఇస్తే వాడు వెళ్లి దాన్ని Einstein కి ఇచ్చేసాడు. Einstein ఆ అయిదు డాలర్లు దాచేసుకున్నాడు. తర్వాత Einstein ఇంటికి వెళ్తున్నట్లు ఆ అబ్బాయి వాళ్ళ నాన్నకు తెలిసింది. ఆయన Einstein దగ్గరికి వెళ్లి: 'ఏవండి ఏమీ అనుకోవద్దు. మిమ్మల్ని లెక్కల మాస్టర్ అనుకుని తెలియక మా బాబు మీ దగ్గరికి వచ్చేస్తున్నాడు. మా అబ్బాయిని తీసుకుపోతున్నా. మీ ఇంటికి ఇంక రానివ్వను'. Einstein వంటి brain ను ఇంతవరకు nature తయారు చేయలేదు. ఈ రెండో తరగతి చదివే అబ్బాయికి Einstein లెక్కల మాస్టారుగా కన్పించాడు. అప్పుడు Einstein ఒక మాట చెప్పాడు: ' మీ అబ్బాయిని తీసుకు వెళితే తీసుకు వెళ్ళండి. మీకు తెలియదేమో మీ అబ్బాయి నాకు అయిదు డాలర్లు ఇచ్చాడు; ఆ అయిదు డాలర్లు మాత్రం నేను return చేయను. ఎందుచేతంటే అంత చిన్న పిల్లోడు చదువు మీద శ్రద్ధ ఉండి బాగా నేర్పమని అయిదు డాలర్లు నాకు ఇచ్చాడు. ఇంత చిన్న పిల్లోడివి. ఈ అయిదు డాలర్లు నీకు ఎక్కడివి అంటే 'మా అమ్మ ఇచ్చింది' అని చెప్పాడు. వాళ్ళ అమ్మ ఇచ్చిన అయిదు డాలర్లతో ఏదైనా కొనుక్కోవచ్చు కదా కాని మీ అబ్బాయి వాటిని నాకు ఇచ్చేసాడు. అవి నేను మీకు తిరిగి ఇచ్చే సమస్యే లేదు. ఎందుచేతంటే మీ అబ్బాయికున్న శ్రద్ధ నాకు జ్ఞాపకం ఉండాలి. మీ అబ్బాయికి education మీద ఉన్న interest ఆ డబ్బు నాకు జ్ఞాపకం చేస్తూ ఉంటుంది'.





**BV Raju గారు 'నా దేవుడి నుంచి ఎలా విడిపోయేది' అనుకున్నారు:** BV Raju గారు పదివేల కోట్లు సంపాదించారు. Caste ప్రకారం రాజులను కాలుస్తారు. కాని BV Raju గారు వద్దన్నారు. ఆయనకు ఒక స్నేహితుడు ఉన్నాడు- నారాయణుడు. ఆయన native place కొడవల్లి. వారి తాతయ్య శ్రీ మహా విష్ణువుది చిన్న బొమ్మ ఇచ్చి 'ఇది నువ్వు కాపాడుకో' అన్నారు. జీవుతం పొడుగునా BV Raju గారు దానిని కాపాడుకున్నారు. ఇప్పుడు విడిపోవడం ఇష్టం లేదు. 'నా దేవుడి నుంచి ఎలా విడిపోయేది' అని ఆయనకు అనిపించేది. ఇంతకాలం స్నేహంగా ఉండి ఇప్పుడు separation అంటే ఎలాగ? Separation ఇష్టపడలేదు. 'అందుచేత చనిపోయాక నన్ను గోతులో పెట్టేసి మహా విష్ణువుని కూడా గోతిలో పెట్టేయండి. జతగా ఉంటాం' అని అన్నారు. ఇదొక్కటే కాదు అయన ఉద్దేశ్యం. కాలిస్తే అస్తికలు వస్తాయి. BV Raju గారికి కూతుళ్ళే కాని కొడుకులు లేరు. ఈ మనవళ్ళ చేత అస్తికలు ఎందుకు కల్పించుకోవడం అని అనుకున్నారు. అలా కల్పించుకోవడం ఆయనకు లోపల ఇష్టంగా లేదు. In his last days he became my friend.

**వేంకటేశ్వరుడు సర్వదేవతా స్వరూపుడు**: అమ్మవారు వాడే, శివుడు వాడే, విష్ణువు వాడే, కుమార స్వామి కూడా వాడే. వేంకటేశ్వర స్వామి అంటారు. స్వామి శబ్దం సుబ్రహ్మణ్యుడికి ఎక్కువగా వాడుతారు. స్వామి అంటే సొత్తు గలవాడు అని అర్థం. ప్రపంచం అనేది ఒక ఆస్తి అనుకుంటే ఈ ఆస్తి ఈశ్వరుడిది. స్వామి అంటే ప్రపంచం అనే ఆస్తికి యజమాని. మంత్రం చేసేటప్పుడు 'వె' అక్షరానికి దీర్ఘం ఉండాలి. ఓం నమో వేంకటేశాయ అంటే- మనస్సులో ఉన్న దోషాలను కటా చేసేవాడు అని అర్థం. మనకు శివ కేశవ భేదం లేదు కాని వైష్ణవులకు ఉంది. వాళ్ళు ఎక్కువగా వేంకటేశాయ అనరు శ్రీనివాసాయ అంటారు. శ్రీనివాస అంటే లక్ష్మీదేవిని నివాసంగా కలవాడు అని అర్థం. హృదయం లో ఉంటుంది కదా లక్ష్మీదేవి.



వాళ్ళు శ్రీనివాసాయ, మనం వేంకటేశాయ అంటాం. మనదే correct. పురాణాలలో వేంకటేశాయ అనే ఉంది. వాళ్ళు కూడా వేంకటేశాయ అంటారు ఛాదస్తులే శ్రీనివాసాయ అంటారు. శుక్రవారం దేవి ప్రధానమైన రోజు. శివుడి రోజు కాదు, విష్ణు రోజు కాదు. శుక్రవారం వేంకటేశ్వర స్వామికి అభిషేకం చేస్తారు. వారానికి ఒక్క రోజే చేస్తారు- శుక్రవారం తెల్లవారు జామున. ఆ బట్టలు మార్చేస్తారు. స్నానం ఒక్కరితో కుదరదమ్మా. అయిదు ఆరు మంది పడి చేయిస్తారు. రోజు చేస్తే అరిగిపోతాడు. మరి రాయికదా అది. రోజు చేస్తే అరిగిపోతే మీరందరూ మళ్లీ ఎక్కడికి వెళ్తారు? ప్రతీ శుక్రవారం కూడా ఏదో oil పెట్టి తుడిచేస్తారు. తుడిచేసి బంగారం ఏదో వేశేస్తారు. మళ్ళీ వచ్చే శుక్రవారం వరకు బట్టలు గాని ఆభరణాలు గాని ముట్టుకోడానికి వీలు లేదు. మధ్యలో రాష్ట్రపతి గాని prime minister గాని వస్తే గనుక మంచి రత్నాలతో కూడిన కిరీటం పెడతారు. దాన్ని వచ్చే శుక్రవారం తీసేస్తారు. మిగితా రోజుల్లో కళ్ళు మూసేస్తారు. లక్ష్మివారం కళ్ళు బాగా కనపడేలా చేస్తారు. దాన్ని నేత్ర దర్శనం అంటారు. పాద తొడుగులను స్నానం చేయించే ముందు తీసేస్తారు. దాన్ని పాద దర్శనం అంటారు. స్నానం అయ్యాక మళ్ళీ తొడిగేస్తారు.



**లోభిత్వం అనే గుణం పోగొట్టడం కోసం భగవంతుడు offerings పెట్టాడు**: భగవద్గీత లో కృష్ణుడు: 'నాకు ఆకుగాని, fruit గాని, నీరుగాని సమర్పించండి' అని అడిగాడు. ఒక రైల్వే station మాస్టర్ నాన్నగారిని అడిగారు: 'మనకు ఇష్టం ఉంటే ఇస్తాం గాని భగవంతుడు అలా ఎందుకు అడిగాడు?' అంటే నాన్నగారు అన్నారు: ' జీవుడికి అసలు giving habit తక్కువగా ఉంటుంది. వాడసలు fruit నే విడిచి పెట్టలేనప్పుడు ego sense (లేక false i) ఎలా విడిచి పెడ్తాడు? Giving habit అలవాటు చేయడానికి భగవంతుడు అడుగుతున్నాడు. వాడే (భగవంతుడే) water, వాడే fruit, వాడే leaf. water water ని ఏమి చేసుకుంటుంది? General గా మనుష్యుల్లో giving habit తక్కువగా ఉంటుందమ్మా. మనుష్యుల్లో misers ఎక్కువగా ఉంటారు. ఈ misers అంతా చచ్చిపోయాక డైరెక్ట్ గా నరకానికి వెళ్ళిపోతారు. నువ్వు water ఇవ్వక ముందు కూడా భగవంతుడు water అయి ఉన్నాడు. భగవంతుడికి అవసరం ఉండి కాదు; మీకు ఒక మంచి అలవాటు (giving habit) నేర్పడానికి అలా

అడుగుతున్నాడు. జాగ్రత్త వేరు లోభిత్వం వేరు. ఈ లోభిత్వం ఉన్నవారంతా direct గా నరకానికి వెళ్తారు. అంటే వారిని కొంత కాలం మంచి లోకాల్లో ఉంచి తర్వాత నరకానికి పంపరు. USA కి direct flight ఉంది. New delhi నుంచి Newyork direct flight ఉంది. అది nonstop. అలాగే నరకానికి వీరు (misers) direct గా వెళ్లి పోతారు. జాగ్రత్త తప్పని చెప్పటం లేదు. లోభిత్వం తప్పు. లోభిత్వం అనే గుణం పోగొట్టడం కోసం offerings పెట్టాడు. Creation అంతా ఆయనదే కదా.అసలు ఆయనే creation కదా. విష్ణుసహస్ర నామాలలో మొట్టమొదటి నామం 'విశ్వం' అని వస్తుంది. ఇప్పుడు ప్రపంచం ప్రపంచం లా కనిపిస్తుంది. ఆయన్ని తెలుసుకున్నాక ప్రపంచం రూపంలో కూడా ఆయనే ఉన్నాడని అనిపిస్తుంది. ఇప్పుడు మనం బ్రహ్మం వేరు ప్రపంచం వేరు అనుకుంటున్నాం. బ్రహ్మం తెలిసాక తెలుస్తుంది ప్రపంచం కూడా బ్రహ్మ రూపమే అని. అప్పటిదాకా తెలియదు. శంకరాచార్యుల వారు ప్రపంచం అబద్ధం అని చెప్పారు కాని బ్రహ్మం అబద్ధం అని చెప్పలేదు. ప్రపంచం ప్రపంచంగా అబద్ధం కాని బ్రహ్మంగా నిజం. నీ మెడలో గొలుసు ఉంది. గొలుసు గొలుసుగా అబద్ధం కాని బంగారంగా నిజం. గొలుసు చెడగొట్టేసామనుకో గొలుసు పోతుంది కాని బంగారం మిగుల్తుంది కదా. అలాగ అన్నాడు. వాళ్ళు realize చేసి చెప్పిన మాటలివి. ఇందులో వంకర మాటలు ఏవి లేవు. వాళ్లకి అలా చెప్పే necessity కూడా లేదు. ఒక gentleman lie చెప్పడు మరి ఈశ్వరుడు lie ఎందుకు చెబుతాడు? నువ్వు భగవద్గీత చదువుతున్నావనుకో ఆ వాక్యం వేరు చెప్పేవాడు వేరు కాదు. అంటే మామూలు మనుష్యులు ఎలా ఉంటారంటే: మనస్సులో ఒకటి ఉంటుంది; నోటితో ఒకటి చెబుతారు; చేతితో ఒకటి చేస్తారు. దానికి అసలు నిదానం ఉండదు. కాని భగవంతుడు చెప్పేది అలా కాదు కదా. వాడు ఏ వాక్యం చెబుతున్నాడో ఆ వాక్యం వాడై ఉన్నాడు. వాక్యానికి వాడికి difference లేదు. అందుచేత ఈశ్వరుడికి lie చెప్పే పని లేదు. ఎందుకంటే వాడు నీ దగ్గర ఏమీ ఆశించటం లేదు. అన్నీ ఈశ్వరుడే అయినప్పుడు నీ అవసరం వాడికెందుకు ఉంటుంది?

**Tension లేకపోతే మీరు God/Goddess తో సమానం**: 'మా అమ్మాయి badminton ఆడేటప్పుడు కొంచం tension వస్తుంది' అని ఒక భక్తుడు అడిగితే నాన్నగారు ఇచ్చిన సమాధానం: ' Mind ఉంది కదా మరి. కృష్ణుడిని పూర్ణమైన దేవుడంటారు అంటే కంప్లీట్ అవతారం అని అంటారు. ఎందుకు అంటారు అంటే: మనకు పరీక్షల ముందు, ఆటల ముందు కొంచం tension వస్తుంది. first mark వచ్చిన వారికి, Toppers కి కూడా tension వస్తుంది. MDS లో top (Toppers అంటే best outgoing students అని అర్థం) చేసిన ఒక అమ్మాయికి కూడా tension ఉండేది. Toppers అయినప్పటికీ results వచ్చేసరికి tension ఉండేది. నేను ఉదాహరణకు ఏమి చెప్తానంటే: 'కృష్ణుడు భగవద్గీతను సరిగ్గా యుద్ధం ముందు చెప్పాడు. అసలు tension ఏమీ లేదమ్మా కృష్ణుడికి. పైగా చెప్పేది శాస్త్రము; మామూలు మాటలు కాదు కదా. యుద్ధం అంటే ఏమిటి? మరుక్షణం అసలు పీకలు ఉంటాయో లేదో తెలియదు. యుద్ధం ఇంకో గంటలో ప్రారంభమౌతుంది. అయినా ఆయనకు ఏమీ tension లేదు. 1% కూడా tension లేదు. అందుకే వాడిని దేవుడు అని చెబుతారు. మీ అమ్మాయి కూడా అంతే- tension లేకుండా ఆడితే goddess అవుతుంది. అసలు మనకు main రెండు మార్కులు ఎక్కువ వచ్చాయా లేక తక్కువ వచ్చాయా అన్నది ముఖ్యం కాదు. tension లేకుండా exam రాయాలి. కొంత మంది విద్యార్థులను నేను చూస్తున్నాను- exams అయిపోయిన ఆఖరి రోజున ఎలా ఉంటారో, exam ముందు రోజు కూడా అలా tension లేకుండా ఉంటారు.అది great. వారికి first mark రావక్కర్లేదు. Average గా వచ్చినా చాలు. వారు great. No mind state కి వెళ్ళితే ఇక tension రాదు. Nehru చాలా tension మనిషి. ఇప్పుడు china-india border లో సైన్యం ఉంది కదా. మన ఆర్మీని వెనక్కి వెళ్ళిపోండి అని china వారు అంటున్నారు. కాని మోడీ ఒక్క అంగుళం కూడా వెనక్కి వెళ్ళం అని చెప్తున్నాడు. వెనక్కి వెళ్ళం అని అలా అనలేదు- ఒక్క అంగుళం కూడా వెనక్కి వెళ్ళం అని అన్నాడు Modi. అది tensionless state. Leader లో timidity ఉండకూడదు. timidity ఉంటే leader గా ఉండకూడదు.



**కర్ణుడు మంచి వాడో, చెడ్డ వాడో కాని 'దాన కర్ణుడు' అనే పేరు ఇంతవరకు సృష్టిలో ఎవరికీ రాలేదు, కేవలం కర్ణుడికే వచ్చింది:** కర్ణుడికి ఇలా పళ్ళు ఇస్తే పుచ్చుకుంటాడమ్మా. మీ అందరికి తలా ఒక కాయ ఇవ్వచ్చును కదా. అలా చేయడు. ఎవరో ఒకరిని పిలిచి పట్టుకు పొమ్మంటాడు. వాడికి చేతులు లాగ కూడదు. అందుచేత వాడికి దాన కర్ణుడు అని పేరు వచ్చేసింది. ఇన్ని కాయలు పోగు ఉన్నాయి అనుకో, మీ అందరికి తలా ఒక కాయ ఇవ్వచ్చు కదమ్మా. పలానా వాళ్ళను పిలిచి 'ఈ కాయలు ఇంటికి పట్టుకు పో' అంటాడు. దీన్నిబట్టి వాడికి దానకర్ణుడు అని పేరు వచ్చేసిందమ్మా. కృష్ణుడు నవ్వేవాడమ్మా. 'ప్రపంచం లో ఎవ్వరికి 'దాన కర్ణుడు' అని పేరు రాలేదు కాని నీకు వచ్చేసింది' అనేవాడు. కోటి రూపాయలు ఉన్నా కర్ణుడు ఒక్కడికే దానం చేసేవాడు. అంటే వాడికి చేతులు లాగకూడదు. అందరికి తలా ఒక రూపాయి ఇస్తే చేతులు లాగుతాయి కదా. ఇచ్చే ఆ ఒక్కరికి కూడా తన చేతులతో ఇవ్వడు 'నువ్వు పట్టుకు పో' అంటాడు. అందుచేత చాలా మందితో కృష్ణుడు కర్ణుడి గురించి ఇలా చెప్పాడు: ' కర్ణుడు మంచి వాడో, చెడ్డ వాడో కాని దాన కర్ణుడు అనే పేరు ఇంతవరకు సృష్టిలో ఎవరికీ రాలేదు, కేవలం కర్ణుడికే వచ్చింది'. ఎవరైనా పెంకులు కొనడానికి డబ్బు లేక నిన్ను అడిగితే నీ దగ్గర డబ్బు లేదనుకో 'రేపు రా ఆలోచించి ఎదో చేద్దాం' అని అంటావు. కాని కర్ణుడు అనుకో 'నాకు పెంకులు కొనడానికి డబ్బులు లేవు. మా ఇంట్లో పెంకులు పట్టుకుపో' అని అంటాడు. డబ్బులు ఉంటే ఇస్తాడు, డబ్బు లేకపోతే 'మా ఇంట్లో పెంకులు పట్టుకుపో' అని అంటాడు. రేపు అని మాత్రం అనడమ్మా. ఉంటే ఇస్తాడు లేక పోతే లేదంటాడు. Yes or No. Case ని pending లో పెట్టడు. Yes అంటే yes అని చెబుతాడు; No అంటే no అని చెబుతాడు. ఆలోచిద్దామనే గొడవే లేదు. అప్పటికప్పుడు పరిష్కారం అవుతుంది. వాడు చెడ్డవాడో మంచివాడో మనకెందుకు? ఈ giving habit లో కర్ణుడు great man. అది కృష్ణుడు కూడా చెప్పాడు ఆ greatness ఎవ్వరికీ రాలేదని. ఒకసారి కృష్ణుడు ధర్మరాజుతో అన్నాడు: 'నీకు ప్రపంచం అంతా ధర్మరాజు అని పేరు వచ్చింది. దానకర్ణుడు అనే పేరు ఎక్కడ వచ్చింది? అది కర్ణుడు ఒక్కడికే వచ్చింది. వాడు చెడ్డవాడు అవ్వచ్చు లేక మంచివాడు అవ్వచ్చు. అది వేరే విషయం. అది కర్ణుడు ఒక్కడికే చెల్లింది'.






**ఆశ్రమాలు నడిపే వారందరికీ ఆనందాశ్రమం ఆదర్శం:** ఆనందాశ్రమం Mangalore దగ్గర ఉంది. ఆశ్రమాలు నడిపేవారు ఆశ్రమానికి వచ్చిన వారిని ఎలా గౌరవించాలో నేర్చుకోవాలి అంటే ఆనందాశ్రమం వెళ్ళిరావాలి. ఆశ్రమం garden లో చాలా పండిస్తారు. ఆ సరుకులు బజార్ లో అమ్మరమ్మా. వచ్చిన భక్తులకు ఇంటికి వెళ్ళేటప్పుడు ఇస్తారు. ఆశ్రమాలు నడిపే వారందరికీ ఆనందాశ్రమం ఆదర్శం.

**ఎంత అందంగా ఉంటే అంత ప్రమాదం:** 'మీ commissioner చూడడానికి బాగుంటుంది కదా' అని నాన్నగారు ఒకరితో అంటే: ' మా commissioner అందంగా ఉంటుంది అని అంటున్నారు కాని గులాబి పువ్వు కూడా అందంగానే ఉంటుంది కదా. రోజుకి నాలుగు moods ఆవిడికి. ఆవిడ mood రోజుకో రకంగా ఉంటుంది. అసలు minister గారికే దడవదు' అని వారన్నారు. ఆయన ఉద్దేశ్యం గులాబీకి అన్నీ ముళ్ళే. ఇప్పుడు sugar complaint ఉన్నవారు గులాబి ముల్లు కుచ్చుకొని septic అయి చచ్చిపోయిన వారు ఉన్నారు. ఎంత అందంగా ఉంటే అంత ప్రమాదం అని అర్థం.





**డాక్టర్స్ అందరూ శివుడిలా ఉండాలి:** శివుడికి నీలకంటుడు (విషాన్ని కంటంలో గలవాడు) అనే పేరు ఉంది. ఆ విషాన్ని బయటకి ఊసేస్తే లోకాలు కాలిపోతాయి. అలాగని లోపలికి మింగేస్తే శరీరం కాలిపోతుంది. అందుచేత ఆ విషాన్ని కంటంలో పెట్టుకున్నాడు. లోపలికి వెళ్ళనివ్వడు బయటకు వదలడు. శివుడు ఎలా ఉన్నాడో డాక్టర్స్ అలా ఉండాలి. మీ డాక్టర్స్ కు ఇంటికాడ ఇబ్బందులు ఉంటాయి. అయినా patients ను smiling face తో చూడాలి. శివుని మొఖం చూడండి ఎంత calm గా ఉంటుందో. అలాగని శివుడు సుఖంగా ఉన్నాడా? కంఠంలో poison ఉంది వాడికి. అలాగే డాక్టర్స్ కి కూడా ఇంటికాడ ఇబ్బందులు ఉండొచ్చు. Medicine అంటే acquired knowledge అంతే కదా. అందుచేత patient దగ్గర మాత్రం డాక్టర్స్ కి smiling face ఉండాలి. అసలే patient బాధతో వస్తే doctor బాధగా కనపడితే ఎలాగ?



**జామ కాయని ఏమంటారు**? Indian apple అని అంటారు.



**రాజకీయ నాయకులు కూడా మనకు గురువులే. ఎందుకు గురువులంటే దూరంగా ఉండండి అని చెప్పటానికి:** రాజకీయ నాయకుల గురించి ఒకరు భగవాన్ని అడిగారు: 'ఏవండి వారు సేవ చేస్తున్నారు కదా. వారికి లిబరేషన్ రావాలి కదా' అంటే భగవాన్ అన్నారు: 'అది నిజమైన సేవ అయితే వస్తుంది'. హైదరాబాద్ వచ్చాక అన్ని పార్టీలకు సంబంధించిన పదిమంది రాజకీయనాయకులను కలుసుకున్నాం. అందరూ కూడా మేము individual గా ఎలా అభివృద్ధిలోకి వస్తాం (power, status ఎలా పెంచుకోవాలి)? అని అడుగుతున్నారు. అసలు అదేమీ రాజకీయమమ్మా? మేము ప్రజలకు ఎలా ఉపయోగపడతాం అని ఒక్కరు కూడా అడగటం లేదు. అసలు ఆ ఆలోచనే లేదమ్మా వాళ్లకి. ఇది చాలా ఆశ్చర్యం. వాళ్ళుకూడా మనకు గురువులు. ఎందుకు గురువులంటే దూరంగా ఉండండి అని చెప్పటానికి. ఇదంతా status గురించి. status లో ఏముంది? status కూడా zero. status కూడా imagination.

Homepathy వైద్య సిద్ధాంతం ఏమిటి అంటే: Treat the patient and not the disease. అంటే ఒకే జబ్బుతో నలుగురు వెళ్ళితే నలుగురికి నాలుగు రకాల మందులు ఇస్తారు.





**కలియుగం లో అలా ఉంటారని ఊహించము:** వాళ్ళిద్దరూ అక్కచెల్లెళ్ళు డాక్టర్స్. మగపిల్లలు లేరు. వాళ్ళ నాన్నగారు ఆస్తి పంచకుండా చనిపోయారు. ఆశ్చర్యం ఏమిటంటే కలియుగం లో అలా ఉంటారని ఊహించము. ఇదంతా మీరు సంపాదించారా అని అక్కను అడిగితే: 'ఇదంతా మా నాన్న ఇచ్చారు' అంటుంది. 'మరి మీ చెల్లలు మాట ఏంటి?' అని అడిగితే ' ఇద్దరం ఒకటే కదా' అని అంటుంది. నా దగ్గర ఏమైనా ఉంటే మా చెల్లెలిది 50%, మా చెల్లెలి దగ్గర ఏమైనా ఉంటే 50% నాది అని అర్థం. ఇది చాలా విచిత్రమైన కేసు. రోగం తగ్గిపోయింది కదా వెళ్లి పోతాను అంటే : 'మన హాస్పిటలే కదా ఇది. ఉండచ్చు కదా నాలుగు రోజులు' అని అంటారు. అది మర్యాద. hospital లో ఉండండి అని చెప్పడం మర్యాద అమ్మా. మన హాస్పిటలే కదా అని అంటారు. రక్తం తీయటానికి నరాలలో needles పెడ్తారు కదా- అది చాల pain లేకుండా చేస్తారు. మాకు ఇక్కడ apollo hospital లో దొరికారు. ఆ sisters మధ్యప్రదేశ్ నుంచి వచ్చారు. 'మీరు మీరు మీరు మీరు'

అని అంటారు. మేము చేస్తున్నాం కదా మీరు మాట్లాడకండి అని వారి ఉద్దేశ్యం. వారికి తెలుగు రాదమ్మా పాపం. ఆ భాష బాగుందమ్మా మాకు. 'మీరు మీరు మీరు మీరు' అంటున్నారు కాని మాట్లాడకండి అన్న మాట వారికి రావటం లేదింక. అది మాకు hospital లో కాలక్షేపం అయిపోయింది. మనకు మాతృ భాష కాబట్టి తెలియటం లేదు కాని తెలుగు నేర్చుకోవడం కష్టమే. ఆ sisters ఇద్దరిలో అక్క london లో 10 సంవత్సరాలు ఉన్నారు. చెల్లెలు delivery cases ఎక్కువగా చేస్తుంది.



తనది Indian చదువే. వారి నాన్నగారి దినానికి 100 మందికి order ఇస్తే ౨౦౦ మంది వచ్చేశారు. లక్ష తొంభై ఐదు వేలు ఉట్టి చాపలకి మాంసంకు ఖర్చు పెట్టేసారు. మరి 'మిమ్మల్ని పిలవట్లేదు' అని చెప్పేసారు. మరి మీరు చాపలు తింటారా? అని అడిగారు. మా అమ్మగారు మిమ్మల్ని పిలవద్దు అంది అని ముందే చెప్పేశారు. వీళ్ళు కాకినాడలో చదువుకున్నారు. రాత్రి ఒంటిగంట రెండింటి వరకు చదివేసే వారు. వారి నాన్నగారు వీరు చదువుతూ ఉంటే దగ్గర కూర్చునేవారు. 'మీరు చదివింది ఇక చాలు. చదవద్దు ఇంక చదవద్దు' అనేవారు. వారు దానికి 'మీరు మమ్మల్ని గారం పెట్టేస్తున్నారు. చదవద్దు చదవద్దు ఏంటి? మరి డబ్బు పెట్టి సీట్లు కొనగలరా? మేము చదవకపోతే కట్నాలు ఇచ్చి పెళ్లి చేయగలరా? మీరు వెళ్ళిపొండి. మమ్మల్ని గారం పెట్టకండి' అనేవారట. వారి నాన్న నాతో ఒక మాట చెప్పారు: 'కాకినాడ లో మొగపిల్లల్ని ఒక్కర్ని కూడా వీళ్ళ దగ్గరికి రానివ్వలేదట. ఫస్ట్ మార్క్ మరియు సెకండ్ మార్క్ వాళ్ళకే. వస్తే అక్కకు రావాలి లేకపోతే చెల్లెలికి రావాలి. మిగితా వారికి రానివ్వరు. వారిద్దరిలో అక్క MRCP చదివింది. వాళ్ళని MRCP ఎక్కువా లేక MD ఎక్కువా అని అడిగాను. 'ఈ పేచీల మాటలు మాట్లాడుతారేంటి మీరు? ఎంతసేపు ఈ పేచీల గొడవలేంటి? ఇది శంకరాచార్యులు నేర్పారా మీకు? శంకరాచార్యుల దగ్గర ఈ పేచీల గొడవ నేర్చుకున్నారా?' ఇండియా వారిని MD లు అంటారు. అసలు MRCP ఎక్కువ. కాని ఇండియన్ డాక్టర్స్ ఒప్పుకుంటారా? లేదు. పేచీలకు

వెళ్తారు. మేము కూడా MRCP తో సమానం అని ఇండియన్ డాక్టర్స్ అంటారు. 'ఎందుకీ పేచీల గొడవ. ఈ పేచీలు శంకరాచార్యులు నేర్పారా? భగవాన్ పేచీల్లోకి వెళ్ళరు. మీరు ఆచార్యులవారి దగ్గర ఈ పేచీలు నేర్చుకున్నారా?' అని నన్ను అడుగుతారు. వారి దగ్గర డబ్బు ఉన్నా అంతేనమ్మా. చెల్లెలు దగ్గర డబ్బు ఉంది అనుకో 50% అక్కగారిదే. అలాగే అక్కగారి దగ్గర డబ్బు ఉంటే 50% చెల్లెలిదే. ఏమో అలా తయారయ్యారమ్మా. అది artificial కాదు. పెద్దావిడి భర్తేమో ఎముకల వైద్యం. ఆయన DM. ఈ చిన్నావిడ భర్త gastroentrology లో DM. చిన్నావిడ పెళ్ళికి నేను వెళ్ళాను. ఈ పెద్దమ్మాయి తో: 'నీ భర్తని ఎప్పుడూ చూడలేదని' చెప్పాను. 'ఔను ఆయన ఆపరేషన్లు ఎక్కువ చేస్తా ఉంటారు. అవి లేనప్పుడు లాక్కొస్తాను లేండి' అని అంది. అలాగే ఒక రోజు తీసుకోచ్చేసింది. 'మీరెవరో నాకు తెలుసండి. విశాఖపట్నం లో చాలా చోట్ల మీ బొమ్మని చూసాను. మిమ్మల్ని చూడటానికి నన్ను తీసుకోస్తుందేమిటి? మీరు తెలుసు నాకు' అని ఆయన అన్నారు. మన భక్తులకి వైద్యం చేస్తూ late అయితే ఇంక vizag వెళ్ళండి అని నేను అన్నాను. 'మీకు ఎనిమిదింటికే నిద్ర? ఇక్కడ ఎవరు కూర్చోమన్నారు మిమ్మల్ని? వెళ్లిపొండి. మీరు వెళ్లిపొండి. మాకు ఎప్పుడు వెళ్ళాలో తెలుసు' అంటుంది. మందులు ఇవ్వడం మానదు. రాసి ఇచ్చేస్తుంది. వాళ్ళ hospital నుంచి direct గా జిన్నూరుకి వెళ్లిపోవడమే అంట. ఇంక ఎవరింటికీ వెళ్ళద్దు. అది వారు చెప్పే పాఠం.

**Individual Truth అందుకోలేడు. వాడు Universal అయి ఉండాలి:** ఒక రూపానికో పేరుకో పరిమితమైతే ఇంక Truth తెలియదు. మనందరం Individuals. శరీరం పొతే మనం పోయాము అనుకుంటున్నాము. body కి పరిమితం అయి ఉన్నాము. సత్యము మనకు ఎలా తెలుస్తుంది మరి? మనం అంటూ ఒకరం ఉంటే mind యే కదా అది. mind కి నిజం తెలుస్తుందా? తెలియదు. mind కి నిజం తెలిస్తే no mind state ఎందుకు? individual అందుకోలేడు. వాడు Universal అయి ఉండాలి.



**ఒక భక్తురాల్ని పరిచయం చేస్తుంటే నాన్నగారు అన్నారు:** వీరిని ఫలానా వారి వియ్యపురాలు అంటున్నారు; అలాగే ఫలానా వారి అత్తగారు అంటున్నారు; మరి ఇంతకూ ఈవిడ వియ్యపురాలా లేక అత్తగారా?ఈ రెండిట్లో ఏది నిజం? ఇదంతా ఫిక్షన్. ఇదంతా mind.

**గురువుతో అనుబంధం కళ్ళకి కనబడని సంకెళ్ళు - అవి unseen అండ్ unheard:** నేను మిమ్మల్ని కూర్చోమని అడుగుతున్నానా? మీరు నన్ను కూర్చోమని అడుగుతున్నారా? మనల్ని ఎవరైనా కట్టేసారా ఇక్కడ? లేదు. మీరు నా time ఇవ్వమని అడగటం లేదు కదా. మరి ఎందుకు ఇలాగ కూర్చున్నాము? ఇవి chains అమ్మా. ఒక రకంగా ఇవి సంకెళ్ళు అమ్మా- కళ్ళకు కనపడవు- unseen and unheard. సంకెళ్ళు కనబడితే త్రెంచుకో గలము. కనబడని సంకెళ్ళను ఏమీ చేయలేము. తాడు కనిపిస్తుంటే త్రెంపుకోగలం. తాడు కనిపించక పొతే ఎలా break చేస్తాం?





**oldage అనేది curse అమ్మా. మనలను oldage లో ఎవ్వరూ పట్టించుకోరు**: oldage వచ్చి మీరు మంచం పట్టారనుకో ఇంట్లోవారికి మీ అవసరం ఉండదు. ఒక వేళ మీరు వారికేమైనా సలహా ఇస్తే మాకు తెలుసులేండి అంటారు. మిమ్మల్ని ఎవ్వరూ పట్టించుకోరు. జ్ఞాపకం ఉంచుకోండి. అంటే మన అవసరం వారికి లేదు కదా. మన చేతులు పని చేయలేవు. నోరు పనిచేస్తుంది. మళ్ళీ వాళ్ళొచ్చి పెట్టాలి. వీళ్ళు ఎంతకాలం ఉంటారు అని వాళ్ళు అనుకుంటారు. వీళ్ళు వెళ్లిపోతే బాగుండును అని లోపల అనుకుంటారు. వెళ్లిపోవటం మన ఇష్టమా అది? మనకు oldage వచ్చాక ఇంట్లోనే మన importance తగ్గిపోతుంది. Eaters ఏ కాని workers ఏమి కాము కదా. చేతులు పని చేయవు. నోరేమో తినేస్తుంది. ఇంట్లోవారు 'మనం కష్టపడి సంపాదించినా వారు తినేస్తున్నారు' అని అనుకోవచ్చుగా. oldage curse అమ్మా అది. మనలను ఎవ్వరూ పట్టించుకోరు. పట్టించుకోక పోయినా ఫర్వాలేదు. మనలను అవమానం చేస్తారు: మాకు తెలుసులేండి ఊరుకోండి అని అంటారు.



**మన India కి oldage homes ఇంకా ఎక్కువ అవసరం:** ఎందుకంటే చదువుకున్న అమ్మాయిలు పెరిగిపోయారు. వారు ఉద్యోగాలకు వెళ్లి పోతున్నారు. ఇంటికాడ మనుష్యుల మీద ఆధార పడితే వారు సరిగ్గా చేయరు. అందుచేత India లో ఇప్పుడు ఉన్న oldage homes సరిపోవు. ఇంకా వాటి necessity ఉంది. కాకపొతే ఎక్కువ శుభ్రత ఉండాలి. 'ఎవరైనా bedridden అయినా ఒక మనిషిని assistant గా తీసుకొని ఇక్కడే (oldage home లోనే) ఉంటున్నారు' అని చెబితే నాన్నగారు అన్నారు: అలా ఉండాలి. ఇప్పుడు ముసలితనం వచ్చాక ఇంటికి పంపించినా అక్కడ చూసే వారు ఎవరూ ఉండరు. ఎవరో ఒక మనిషి అవసరం oldage home లో ఉంటుంది. అలా తణుకులో చేస్తున్నారు. మన ఇంటికాడ ఎవరైనా పెద్దవారు ఉంటే వారు ఎప్పుడు వెళ్లిపోతారు అని కనిపెట్టుకోకండి. బాగా వృద్దాప్యం వచ్చి వెళ్లిపొతే వెళ్లిపోయారు అని దుఖపడకండి. మన India లో జరిగేది ఏమిటంటే: బ్రతికుండగా చూడరు. ఆ పదకొండో రోజు గౌరవం కోసం భోజనాలు పెడతారు. అదొక మాయ. వృద్దాప్యం అంటే రెండో బాల్యం కదా. అందుకే oldage homes అవసరం ఎంతగానో ఉంది.



**ప్రపంచం లో ఏదన్నా పాపం అంటూ ఉంటే అది attachment**: నీ లోపల ఉన్న చైతన్యానికి దేనితోను attachment లేదు. Attachment అంతా mind కే. మీరు ఒంటరిగా కూర్చోండి. ఏమీ సాధన వద్దు. మీకు ఎక్కడ attachment ఉందో అక్కడికి మీ mind వెళ్ళిపోతుంది. If there is any sin in the world, it is only attachment. It is attachment that brings us fear. It is attachment that brings us misery. It is attachment that brings us death also. ఒక ఇంట్లోనే ఉంటామనుకో వాళ్ళ కష్టసుఖాలు చూడొచ్చు కాని detached attachment ఉండాలి. మామూలుగా attached ఉన్నా లోపల detached గా ఉండాలి. ఎవరూ ఎవరికీ ఏమీ కారు. మన duty మనం చేయాలి కాని detached గా చేయాలి. అలా అని duty చేయటం మానకూడదు. detached attachment లో ప్రమాదం లేదు. కాని detachment లేకుండా attachment ఉంటే misery తీసుకొస్తుంది.

**Universe లో ఎన్ని secrets ఉన్నాయో body లో అన్ని secrets ఉన్నాయి:** స్టార్స్ లో, ఇప్పుడు మనం ఉన్న planet లో, ఇవన్నీ కలిపి ఎన్ని secrets ఉన్నాయో human body లో అన్ని secrets ఉన్నాయి. human body అంటే 6 అడుగుల ఎత్తు అంతే కదా. ఈ 6 అడుగుల ఎత్తు body లో అన్ని కాంప్లికేషన్స్ ఉన్నాయి.అందుచేత డాక్టర్లది పొరపాటు అని మనం చెప్పలేము. ఇవాళ ఉన్న పద్ధతి రేపు ఉండక పోవచ్చు కదా. అంటే డాక్టర్ల (ఒకే అంశం పై) differ అవ్వడంలో పొరపాటు లేదు.





**Passed away & absorbed - రెండిటి మధ్య భేదం ఉంది:** ఒకసారి భగవాన్ని అన్నారు: 'Your mother has passed away'. అప్పుడు భగవాన్ అన్నారు: 'Not passed away but absorbed'. Not passed away but absorbed- రెండిటికి తేడా ఏమిటి? మనం చనిపోయాక desires ఉండడం వలన ఇక్కడనుంచి ఇంకో body లోకి గాని ఇంకో లోకానికి గాని వెళితే passed away అంటారు. Absorbed అంటే లయం అయిపోవడం. వాడికిక wandering ఉండదు. Merge అయిన వాడిని absorbed అంటారు.



**సమాజానికి ఎలాగ ఉపయోగపడతానో ఒక్క మాటైనా చెప్పండి**: Calcutta లో వివేకానందుని neighbours ఉన్నారు. వారు మన తెలుగు అమ్మాయిని చేసుకున్నారు. వాళ్ళ father Calcutta corporation లో పనిచేసి చనిపోయారు. Mother ఇంకా ఇంటికాడ ఉన్నారు. వీరు వీరి భార్య Paris లో పనిచేస్తారు. మేము కలకత్తాలో ఉన్నప్పుడు వారు వచ్చారు అందుచేత వారింటికి తీసుకెళ్ళారు. వారు చదువులో మనకన్నా పెద్దోళ్ళు. ఏదో తింగరితనంగా: 'మీ అమ్మగారికి ఏదైనా డబ్బు పంపుతారా? మీకు Paris లో income ఎంత ఉంటుంది? మిగిలిన డబ్బు ఏమి చేస్తున్నారు?' ఇటువంటి ప్రశ్నలు నేను వారిని అడుగుతున్నానమ్మా. మనం చెప్పేవన్నీ విన్నాడమ్మా. 'ఏవండి ఈ ప్రశ్నలంతా ఏమిటి? నేను సమాజానికి ఎలా ఉపయోగపడతానో చెప్పరేంటి? ఈ గొడవలేంటి? మిమ్మల్ని ఎందుకు తీసుకొచ్చాను ఇక్కడికి? అసలు సమాజానికి ఎలాగ ఉపయోగపడతానో ఒక్క మాటైనా చెప్తున్నారా మీరు? మిమ్మల్ని ఇక్కడికి ఈ మాటలు చెప్పటానికి తీసుకోచ్చానా? మీరు అసలు society గురించి ఏదైనా ఆలోచిస్తున్నారా? పైగా నాన్నగారు అని పేరా?' వారు అడిగింది బాగానే అడిగారు కదా. నాకు కాస్త సిగ్గేసిందమ్మా. అప్పుడు నేను అన్నాను: 'మొత్తానికి వివేకానందుని పొరుగువాడు అన్పించుకున్నారు మీరు'.

**Mind తో జపం చేస్తున్నాం అంటే mind ని అంగీకరించినట్లే కదా:** మంత్రం దేనితో చేస్తారు? మనస్సు తో చేస్తారు. అది నిజమా అసలు? అది నిజం కాదు. వాడు జపి. వాడొక దొంగ. ఆ దొంగగాడికి ఇంకో అలంకారమా మళ్ళీని? అసలు mind means disturbance. mind తో జపం చేస్తున్నాం అంటే mind ని అంగీకరించినట్లే కదా. భగవాన్ mind ని అంగీకరించ వద్దు అంటాడు. అందరికీ సాధ్యమా అది? కాదు. జపి లేనప్పుడు జపం ఎలా చేస్తారు? అని ప్రశ్న. భగవాన్ గొడవ అనవసరం అమ్మా. భగవాన్ అమ్మ అనేది: 'వాడు పాడైపోయాడు. అందరిని పాడు చేస్తున్నాడు'. కాశీకి వెళ్దాము అంటే రాను అంటాడు. నువ్వు కాశీకి వెళ్తున్నాను అని చెప్తావనుకో వెళ్ళద్దు అనడు. 'ఎదో ఉంది అనుకున్నారు. ఏమి లేదని తెలుసుకోడానికి వెళ్లిరండి' అనేవాడు. అవేమి మాటలు అసలు? అక్కడ వెళ్ళమనా వద్దనా? మరి మీకున్న నమ్మకాలు చెడిపోతాయి కదా. మనుష్యులందరూ నమ్మకాల మీద బతుకుతున్నారు కదా. అది ఊడకొట్టేస్తే ఎలా మరి? ఎవరికి ఏది కావాలో భగవాన్ చెప్పడు. మేము చెప్పేస్తాము. ఆ జపి ఎవ్వడు? అని. వాడిని కత్తరించాలి. పెళ్లి కూతురు పెళ్లి కొడుకు మధ్యన తెర కడుతున్నారు. తెర తీసేసినప్పుడు కదా వారు కనిపించేది. నీలో Truth కనపడకుండా చేసేది mind. దాన్ని eliminate చేస్తే ఏమీ లేదు. ఇప్పుడు మంత్రం చేయడం వల్ల mind కొంత బలపడినా mind కి ఏకాగ్రత వస్తుంది. మనస్సు కొంత శాంతిగా ఉంటుంది. ఇవన్నీ divine names కదా. మన స్థాయిలో మనం అనుకోవచ్చు. భగవాన్ గొడవ అనవసరం. Leave Him. ఇప్పుడు మనం బతికి ఉన్నామా చచ్చిపోయామా? ఇప్పుడు లేము అంటే ఎవరు follow అవుతున్నారు? ఇప్పుడు మనం ఉన్నాం. కాని భగవాన్ మనం లేము అంటాడు. ఉన్నాం అనుకోవడం ఒక తలంపు అంటాడు. శరీరం చనిపోయాక ఉండము అని చెప్పొచ్చు కాని ఇప్పుడు లేము అంటాడేమిటి? అదొక తలంపు అంతే. The body itself is a thought. భగవాన్ గొడవ వదిలేయండి. ఈ మంత్రాలు జపించుకోండి.

**గురువు punishment ఇవ్వడు కాని ఈశ్వరుడు ఇస్తాడు:** అవసరం అయితే నీకు రివార్డ్ ఇస్తాడు, punishment ఇస్తాడు. రెండూ కూడా ఇస్తాడు ఈశ్వరుడు. ఏమి చేస్తాడు punishment ఉంటే రాస్తాడు. గురువు punishment ఇవ్వడు. ఊరికే నిన్ను truth కి దగ్గరిగా తీసుకెళ్ళి వదిలేస్తాడు. ఆ Truth లో ఈశ్వరుడు లేడు కదా కనుక నిన్ను ఇంకేమి చేయలేడు. అందుకే bible అంది: 'You must know the Truth and the Truth only shall make you free'. అక్కడికి close గా తీసుకెళ్ళి వదిలేస్తాడమ్మా గురువు. Truth కి నీ చెయ్యి అందిస్తాడు. Truth దాంట్లోకి ఐక్యం చేసేసుకుంటుంది. ఈశ్వరుడు వీళ్ళు ఎవరు? బొమ్మల్లు. ఇంక అప్పుడు వాళ్ళేమి చేయలేరు.





**Blessings కే పనికోస్తాము. నీకు తిండి పెట్టలేము:** ఒక భక్తురాలు 'మీ Blessings కావాలి నాన్నగారు' అని అడిగితే, 'Blessings తప్పించి మా దగ్గర ఇవ్వటానికి ఇంకేమీ లేవు. ఏదైనా eatables పెట్టాలన్నా మా దగ్గర ఏమైనా ఉంటే కదా, ఏమీ లేవు. నువ్వు ఏదైతే అడుగుతున్నవో అది తప్పించి ఇంకోటి లేదు. Blessings కే పనికోస్తాము. నీకు తిండి పెట్టలేము'. గురువు పెట్టినా పెట్టకపోయినా ఆచార్యుడు పెడతాడు. చదువు బాగా వస్తుంటే డబ్బులేక చదువు మాన్పించే స్థితి ఆచార్యుడు రానివ్వడు. వాడన్నా మాడిపోయి శిష్యుడికి పెడ్తాడు ఆచార్యుడు.





**Emotion positive గా ఉంటే పర్వాలేదు:** ఒక భక్తురాలు నాన్నగారిని అడిగారు: 'మా పాపకు 11 సంవత్సరాలు కాని 16 సంవత్సరాల teenage అమ్మాయిలా ప్రవర్తిస్తుంది. అన్నిటికీ argue చేస్తుంది. తన మాటే correct అంటుంది. ప్రవర్తన లో చాలా కోపం ఉద్రిక్తత కనబడతాయి. control చేసుకోలేక పోతుంది. చదువు బాగానే చదువుతుంది కాని emotional అవుతుంది అనిపిస్తుంది' అంటే నాన్నగారు అన్నారు: 'అంటే మీ అమ్మాయి ఇంచుమించుగా సర్వజ్ఞురాలు. కొంతమంది అలాగే ఉంటారమ్మా - అన్నీ వారికే తెలుసు అనుకుంటారు. మొన్న nephrologist దగ్గరికి వెళ్ళానమ్మా. నా subject లోకి ఎవ్వరినీ రానివ్వను (అంటే నా subject లో ఎవ్వరినీ మాట్లాడ నివ్వను) అని అంటున్నాడు. ఏ మనిషి సర్వజ్ఞుడు కాదమ్మా. వయసు వచ్చిన పెద్దవారే అన్నీ మాకే తెలుసు అనుకునేవారు ఉన్నారు. ఊరికే వారికి అలా అనిపిస్తుంది. ఇప్పుడు nephrologist కే అలా అనిపిస్తుంది. మీ అమ్మాయికి అలా అనిపించటం లో ఆశ్చర్యం లేదు. వివేకానందుడు కొంచం emotional man కాని ప్రపంచం లో అంత పేరు రావటానికి కారణం- In Swami Vivekananda everything is positive. 24 hours positive గానే ఉంటాడు. నిన్ను ఎప్పుడైనా ఏదన్నా అన్నా కూడా అది పోసిటివే. మీ అమ్మాయికి వయస్సు వచ్చే కొద్ది emotion తగ్గుతుంది. ఆ emotion positive గా ఉంటే పర్వాలేదు'.









**కనబడే మనుష్యులనే అర్థం చేసుకోలేక పోతున్నాం మరి కనబడని భగవంతుడిని ఎలా అర్థం చేసుకోగలం?:**

నిన్న ఎవరో నాకు నెహ్రూగారి గురించి చెప్తూ అన్నారు: 'నెహ్రూ మన కళ్ళకి చాలా పెద్ద leader గా కనిపిస్తున్నాడు. కాని ఆయనకు misconceptions చాలా ఎక్కువ. అతను ఒక్క problem కూడా పరిష్కారం చేయలేకపోయాడు. మంచి వారిని చెడ్డవారు అనుకుంటాడు. అది misconception. అంటే understanding proper గా ఉండదు. China ని అతిగా నమ్మి Europe ని తిట్టేవాడు. అది misconception వలన అలా తిట్టేవాడు'. నీ కళ్ళకు కనిపించే వారి గురించే నీకు understanding లేనప్పుడు brain కి అందని దేవుని గురించి నీకు understanding ఏంటి? దాని గురించి వచ్చింది ఈ talk. రమణ మహర్షి ని ఒకరు అడిగారు: 'దేవుడు ఉన్నాడా లేడా?' భగవాన్ అన్నారు: 'లేకపోతే గొడవే లేదు. ఉన్నా నీకు ఆయనతో పనేంటి?' నువ్వు 100% happy గా ఉన్నప్పుడు ఆయనతో పనేంటి నీకు? ఆరోగ్యం బాగున్నప్పుడు doctor తో పనేంటి మనకి? మీ ఇంటి పక్కనే hospital ఉందనుకో, నువ్వు ఆరోగ్యంగా ఉంటే ఆ hospital నీకెందుకు?





**ఆచార్యులకు గురువులకు మధ్య బేధం:** ఆచార్యుల వారు world కి గురువు- ఒట్టి India కే కాదు. అంటే వాళ్ళ subject లో world లోని ఎవరికి డౌట్ వచ్చినా answer చేయాలి. ఎవరైనా వాళ్ళ subject లో ఏదైనా చెపితే వట్టి America కే కాదు మొత్తం world కి ultimate word అయ్యి ఉండాలి. అప్పుడే America లో వాళ్ళని గొప్ప professors గా గుర్తిస్తారు. భగవాన్ కి రామకృష్ణుడికి arguments లేవమ్మా. కాని శంకరాచార్యుల వారికి గంటల తరబడి arguments. ఆచార్యులు కదా మరి. ఒక subject తీసుకుంటే దాని మీద గంటల తరబడి discussion ఉంటుంది. కాని భగవాన్, రామకృష్ణుడు - వీళ్ళు వేరు. వాళ్ళు ఆచార్యులు కాదు కదా- వాళ్ళు గురువులు. ఎవరైనా ప్రశ్న అడిగితే reply చెబుతారు. ఒకవేళ reply చెప్పడం అనవసరం అనుకుంటే మౌనంగా ఉంటారు. భగవాన్ దగ్గరికి ఎవరన్నా వెళ్లి marriage చేసుకోవాలా వద్దా అని అడిగేవారు. Yes అని చెప్పేవారు కాదు No అని చెప్పేవారు కాదు. నువ్వు ఈ గోడకి తలకాయ ఏసి కొట్టినా చెప్పడు. అడిగినవాడు వెళ్లిపోవాలి. అదే రామకృష్ణ పరమహంస అయితే చెప్పేస్తారు. ఆయన అమాయకుడమ్మా. ఆయనకు లౌక్యం తెలియదు. అన్నీ చెప్పేస్తారు. కాని భగవాన్ చెప్పరమ్మా. అంటే ఎందుకొచ్చిన నోటి మాటలివి- ఏమో నీ mind లో ఎలా ఉందో? అనిపించి ఏమీ చెప్పరు.





**మన pleasures అన్నీ diluted**: దానిమ్మ రసం లో water కల్పద్దు అని చెప్తూ నాన్న గారు ఇలా అన్నారు: water కల్పద్దు అన్నప్పుడు ఇలా గుర్తొస్తుంది. మనకూ pleasures ఏవైనా వచ్చినా అవన్నీ diluted. మన pleasures అన్నీ diluted. అవన్నీ water కల్పినవే. లోపల Spiritual heart లోనుంచి వచ్చే happiness undiluted. నువ్వు చదువుకొని, ఉద్యోగం చేసి సంపాదించుకోవటం అది కూడా diluted. నిన్ను ఎవరైనా స్తోత్రం చేసినా లేక విమర్శించినా అన్నీ diluted. World లోనుంచి వచ్చే ఏ happiness అయినా అది diluted. Undiluted happiness spiritual heart నుంచి వస్తుంది కాని world నుంచి రాదు. గుండె problem తో doctor గారి దగ్గరికి వెళ్ళితే అస్తమానం left side చూస్తాడు కాని right side చూడడు. right side physical heart లేదు, spiritual heart ఉంది. అది stethoscope కి అందదు. నీకు ఏదైనా జ్ఞాపకం వచ్చిందనుకో, అది మర్చిపోవచ్చు. మళ్ళీ ఎప్పుడో ఒకప్పుడు repeat అవుతుంది. అప్పటిదాక అది ఎక్కడ ఉంటుంది? ఇక్కడే spiritual heart లో ఉంటుంది. నువ్వు అది కాకినాడ వెళ్లిపోయింది అనుకుంటావేమో. లేదు అది ఇక్కడే right side దాక్కుంటుంది.

**నేను late గా వస్తే నా time waste అయినట్లు కాదు, మీరెంత మంది wait చేస్తుంటే అంతమంది time నేను waste చేసినట్లు**: నాన్నగారు బయటకు వెళ్లాల్సి ఉంది. కనుక time ఎంతైంది అని అడిగారు? ఒక భక్తురాలు time చెబితే నాన్నగారు ఇలా అన్నారు: ఇంకో 10 నిమిషాలు తర్వాత వెళ్తాము. మీ అందరికి waiting అక్కర్లేకుండా. దీనికి mathematics algebra లో ఒక సిద్ధాంతం ఉంటుంది: మీరు ఇక్కడ 10 మంది కూర్చున్నారు. మిమ్మల్ని నాలుగింటికి రమ్మని నేను ఎక్కడికో బయటకు వెళ్ళిపోయి రెండు నిమిషాలు late గా వచ్చాననుకో, నేను ఏమనుకుంటాను రెండు నిమిషాలు late గా వచ్చాను అనుకుంటాను. కాని అది తప్పు అన్నారు. 10 మంది లో మీకు రెండు నిమిషాలు waste అయినట్లే కదా అంటే మీ time 20 నిమిషాలు నేను పాడుచేసినట్లు. నేనేమి అనుకుంటా నా 2 మినిట్స్ waste చేసుకున్నాను అనుకుంటాను కాని మీ 10★2=20 minutes waste చేసింది ఎవరు? నేనే waste చేసాను. Europe లో time is money.








**చెప్పటానికి ఏమీ లేదు, చూడటానికి ఏమీ లేదు, వినటానికి ఏమీ లేదు**: ఒక MLA గారు నాన్నగారి తో అన్నారు: ' మీరు చెప్పేది మేము వినాలి కాని మేము చెప్పేది మీకు వినబడటం లేదు ఏంటి? వినబడటం లేదు అంటే చెవులకు మెషిన్ ఎందుకు వేయించుకోరు?' మనకు వినబడక పోవడమే సుఖం అనుకున్నామమ్మా. అంటే ఇంక ఈ అవయవాలతో గొడవ లేదు. ప్రపంచం అంటే అవయవాలు కదా. పంచభూతాలే ప్రపంచం. అంతకంటే ప్రపంచం లేదు. ఈ శబ్దాల గొడవ తీరిపోయింది మాకు. చెప్పటానికి ఏమీ లేదు, చూడటానికి ఏమీ లేదు, వినటానికి ఏమీ లేదు.

**పెళ్లి వలన completeness వస్తుంది:** రాముడికి పెళ్లి ఎందుకు? అంటే పెళ్లి వల్ల (పూర్ణత్వం) completeness వస్తుంది. రాముడికి పెళ్లి అవసరం లేదు. Marriage అనేది marriage గా చెడ్డేమీ కాదు. ఒకరి పట్ల ఒకరికి understanding ఉంటే పూర్ణస్థితి వస్తుంది. లేకపోతే రాముడికి marriage ఎందుకు? ఒక completeness కోసం. ఈ పెళ్లి అనేది వ్యావహారికంగా చెడ్డేమి కాదు. అలాగే oldage వచ్చాక ఒకరి support ఒకరికి అవసరం కదా. రామకృష్ణ పరమహంస వాళ్ళ పద్ధతి వేరు. ఒక ideal కోసం అలా ఉండిపోయారు. ఇది (పెళ్లి చేసుకోకపోవడం) రామకృష్ణుడు అట్టహాసంగా చెబుతాడు కాని కొంతమందికది చాలా natural అండ్ normal. జ్ఞానేశ్వర్, ఆయన తమ్ముడికి, చెల్లికి పెళ్లి చేసుకోకపోవడం చాలా normal విషయం.

**Husband కి wife కి ఏదైనా గొడవ వచ్చింది అనుకో wife అంటుంది: 'నువ్వు నన్ను కొన్నావా లేక నేను నిన్ను కోన్నానా?':** మన India లో చెడ్డ ఎక్కడోచ్చేసింది అంటే స్త్రీలు తక్కువ పురుషులు ఎక్కువ అని పురుషుల డామినేషన్ వచ్చేసింది. అది India కి వచ్చిన దెబ్బ. ఇప్పుడు కూడా స్త్రీలకన్నా మేమే ఎక్కువ అని పురుషులు అనుకుంటున్నారు. వారు ఎంత పెద్ద మనిషిగా కనిపించినా లోపల నేనే ఎక్కువ అనుకుంటారు. కాని ఎక్కువ ఏముంది? ఏమీ లేదు. Europe లో అలా ఏమీ లేదు. నేను రెండు సార్లు England వెళ్ళాను కదా. అక్కడ పని విభజన లేదమ్మా. మన India లో ఇది లేక అణిగిపోయింది. Gents office నుంచి ముందు వచ్చేస్తే Europe లో ఇల్లు తుడిచేస్తారు కాని India లో లేడీసే తుడవాలి. ఈ పని విభజన వలన సగం population కి laziness వచ్చేసింది. అలా country అణిగిపోయింది. ఈ బెంగుళూరులో గొడవ చాలా బాగుంటుంది. husband కి wife కి ఏదైనా గొడవ వచ్చింది అనుకో wife అంటుంది: 'నువ్వు నన్ను కొన్నావా లేక నేను నిన్ను కోన్నానా?' అంటే కట్నం నువ్వు నాకిచ్చావా లేక నేను నీకు ఇచ్చానా? అని అర్థం. నీకూ car ఉంది. నాకూ car ఉంది. నువ్వూ driving చేస్తావు. నేను driving చేస్తాను. నీకూ లక్ష జీతం; నాకూ లక్ష జీతం. ఇంక difference ఏముంది?' ఆవిడ అడిగింది correct: మా దగ్గర కట్నం పుచ్చుకున్నావు

కదా; ఇంకా ఈ పెత్తనం ఏమిటి? అని ఆవిడ ఉద్దేశ్యం. ఇటువంటి గొడవలు హైదరాబాద్ లో వినబడవు. దీనికి మీరు బెంగుళూరు వెళ్ళాలి. ఆవిడ అడిగిన దాంట్లో right ఉంది కదా. వారు (భార్య) ఊరికే అనరమ్మా పాపం. ఈ తింగరోళ్ళు (భర్త) ఏమి చేస్తారంటే 'మీ అమ్మతో మాట్లాడొద్దు' అని ఇటువంటి పేచీలు పెడ్తారు. వాళ్ళ అమ్మతోని మాట్లాడటం మానేయడం అంత తేలికా? వీడు ఎప్పుడు వచ్చాడు? మధ్యలో వచ్చాడు. వాళ్ళ అమ్మ ఎప్పటినుంచి ఉంది? చిన్నప్పటి నుంచి ఉంది. వీళ్ళ (భర్త) ఈ తింగరి మాటలకు వాళ్ళు (భార్య) ఎదురు తిరుగుతున్నారు. ఇప్పుడు dictation అలా ఉండకూడదు కదా. మీ అమ్మతో మాట్లాడకూడదు అని అలా dictate చేయడం ఏమిటి? మరి తల్లిని విడిచి పెట్టటం అంత తేలికా? మరి వాడు వాడి తల్లిని అలా విడిచి పెట్టేస్తాడా? వాడు చెప్పిన మాటను వినమనడం dictatorship. ఇప్పుడు అది వాళ్ళు (భార్య) అంగీకరించటంలేదు. ఈ computers వచ్చాక అంగీకరించటంలేదు. ఈ computer science revolution అమ్మా. అంటే నలుగురు చేసే పని ఒకరు చేసేస్తున్నారు కదా. కూర్చోని చేసే పని, outdoor కి వెళ్ళక్కర్లేదు, ఎండతగలదు. Ladies ఎక్కువగా ఈ పని (computers కి సంబంధించినది) చేసేస్తున్నారు కదా. మొగవాళ్ల కన్నా ఆడవారికి marks ఎక్కువ వచ్చేస్తున్నాయి. మరి ఎక్కడ చూసినా toppers అమ్మాయలు వచ్చేస్తున్నారు. మరి మీ అమ్మతోని మాట్లాడొద్దు నాన్నతోటి మాట్లాడొద్దు అనే పిచ్చి మాటలేంటి? తప్పు కదా అది. అందుకే వీరు ఎదురు తిరగడంలో తప్పులేదమ్మా. మరి వీరి freedom పోతుంది కదా. ఈ freedom ఎందుకు పోగొట్టుకోవాలి? అది వారి ప్రశ్న: 'నువ్వు నన్ను కొన్నావా లేక నేను నిన్ను కోన్నానా?' ఇది బెంగుళూరు గొడవ. మీరు నేర్చుకోకండమ్మా. అంటే ఇప్పుడు ఇది ఎందుకు చెప్పుకున్నామంటే: చదువుల పేరు చెప్పుకొని ఈ ladies తగువుల జోలికి వెళ్తున్నా (వారు పనిచేయడం) country కి మంచిదే. laziness పోతుంది కదా. ఎప్పుడైనా డాక్టర్లే చిరాకు పడ్తున్నారమ్మా; ఇంజనీర్స్ కాదు డాక్టర్లే. 'Hospital లో చాకిరి. ఇంటికి వచ్చాక అన్నం పెట్టడం. పోనీ table మీద పెట్టేస్తే తినేస్తారా అంటే వడ్డించమంటారు. ఈ doctor ఉద్యోగం సుఖం లేదు. వస్తే నాలుగు రూపాయలు రావచ్చు. hospital లో కష్టపడాలి. ఇంటికాడ వంట చేయాలి. మరి house

wife అలా చేయటం లేదు కదా. ఇంటికాడ వంట చేసి కూర్చుంటారు. వారికి office కి వెళ్ళే పని లేదు. మేము కూడా house wife గా ఉండి పోతే బాగుండు. అనవసరంగా MBBS చదివాము' అని అంటున్నారమ్మా. ఇలా చాలామంది డాక్టర్స్ అన్నారు నా తోని: 'ఎందుకండీ బాబు house wife గా ఉండి పోతే బాగుండును. వాళ్ళే బాగున్నారు. ఒకరి సంపాదన సరిపోతుంది'. చదువు ఉంది కాబట్టి సంపాదన లో తప్పులేదు. కాని tire అయిపోతున్నారు కదా మరి. tire అయిపోతున్నది మాత్రం నిజం. vizag లో MRCP చదివిన doctor (పెద్ద అమ్మాయి) ఇంటికి వచ్చే సరికి tire అయిపోతుంది. ఇంటికి వచ్చి husband కి ఏ మాంసమో వండేస్తుంది. వాళ్ళ అమ్మ దగ్గరికి వచ్చి అన్నం పెట్టు అంటుంది. అలా రెండు రోజులు వెళ్ళిపోయింది. వాళ్ళ అమ్మకు: 'ఇంక మన ఇంటికి వచ్చేసేలా ఉంది ఇది' అనిపించింది. వంట చేసుకోలేక రోజు వెళ్ళిపోయేది. వాళ్ళ అమ్మ అన్నం తెనేయాలి అని కాదు. వంట చేసుకోలేక అలా వెళ్ళిపోయేది. కూతుర్ని భోజనానికి రావద్దు అని వాళ్ళ అమ్మ ఎలా అంటుంది? రెండు రోజులు వాళ్ళ అమ్మకి అర్థం కాలేదు. రొజూ భోజనం time కి కూతురు వచ్చేస్తుంది అని ఇద్దరికి కలిపి భోజనం వండడం మొదలెట్టింది. వాళ్ళ అమ్మ



అన్నం తినేస్తే వాళ్ళ అమ్మ ఏమి తింటుంది? రెండు రోజుల్లో వాళ్ల అమ్మ గ్రహించి ఇద్దరికీ వండడం మొదలు పెట్టింది. వాళ్ళ అమ్మ ఆవిడ వండుకున్న అన్నం రెండు రోజులు కూతురికి పెట్టింది. రోజు వచ్చేస్తాను అని కూతురు చెప్పలేదు. అది understood. ఆవిడి ఇద్దరికీ వండేస్తుంది. కూతురికి అలవాటు అయిపోయి తిని వచ్చేస్తుంది. దీనికి కారణం ఒక్కటే: ఇంట్లోను hospital లోను చాకిరి చేసుకోలేక.

ఆచార్యులవారు అన్నారు: 'అర్థం అనర్థం తీసుకొస్తుంది'.

**Money కంటే time కే విలువ ఎక్కువ:** గీత లో భగవంతుడు చెప్పాడు: వయసు లో ఉన్నప్పుడే సాధన చేసుకోండి. oldage వచ్చాక కష్టం అవుతుంది. oldage వచ్చాక మన body, మన body అవయవాల స్వాధీనం తగ్గుతాయి. అంటే dependency వచ్చేస్తుంది. సాధన చేయలేము. అందుకే వయసు లో ఉండగా time సద్వినియోగం చేసుకోండి. Dont waste your time. డబ్బు పొతే సంపాదించగలం కాని time పొతే సంపాదించగలమా? నీకు డబ్బు పోయిందనుకో సంపాదించగలవు. ఇప్పుడు నీకు 40 వ సంవత్సరం అనుకో 20 వ సంవత్సరం తిరిగి వస్తుందా? రాదు. అందుచేత money కంటే time కే విలువ ఎక్కువ.



మన subject science కన్నా accurate. science లో మార్పులు వస్తూ ఉంటాయి. మనం చెప్పుకునే subject ఇప్పుడు ఎంత నిజమో after 1000 years కూడా అంతే నిజం. ఇది naked spirituality.





**సినిమా field లోకి వెళ్ళితే పాడైపోయే వరకు పాడైపోయినట్లు తెలియదు:** ఒక అబ్బాయి 'సినిమాల్లో పని చేయాలనుంది' అంటే నాన్నగారు అన్నారు: 'సినిమా field మంచిది కాదు. బొమ్మలు కనిపిస్తాయి అనిపిస్తుందేమో నీకు. ఎవరో చేస్తున్నారు అని కాదు అసలు ఆ field మంచిది కాదు. అందులో పాడైపోయిన వారు చాలా ఎక్కువ. బాగుపడినవారు చాలా తక్కువ. మన రెండు కళ్ళకు బాగుపడిన వారే కనిపిస్తారు. మనం కూడా అలా అయిపోతాం అనుకుంటాం కాని పాడైపోతాం. ఇంజనీరింగ్ చేశావు కదా. నీకు తగిన పని చేసుకో. నువ్వు సినిమా field లోకి వెళ్ళితే పాడైపోయే వరకు పాడైపోయినట్లు తెలియదు. పాడైపోయాక తెలుస్తుంది పాడైపోయామని. అసలు దాని గురించి ఆలోచించకు. నువ్వు qualified కదా తగిన ఉద్యోగం చేసుకో. జీవితం ప్రశాంతంగా ఉంటుంది. సినిమా actor సావిత్రి తనకు వచ్చిన sorrow భరించలేక తాగుడు అలవాటు చేసుకుంది. ఎంతో suffer అయి చచ్చిపోయింది. చాలా డబ్బు, కీర్తి సంపాదించింది కాని అలా suffering అవుతూ అంతరించింది. నీకు తగిన ఉద్యోగం వస్తుంది. ఆ ఉద్యోగం లోకి వెళ్ళు. నీకు సుఖం కూడా కావాలి కదా. సినిమా field లో సుఖం లేదు.

Time బాగా late అయ్యింది అని అంటే నాన్నగారు 'Truth లో time లేదు' అన్నారు.



**పని లేకుండా మాట్లాడటం luxury** : మనం ఏదో ఒకటి మాట్లాడుతున్నాం. భగవాన్ అంటారు: 'నీకు పనేంటి. నీకు పని ఉండి మాట్లాడుతున్నావా? మాట్లాడే necessity ఏంటి? పని లేకుండా మాట్లాడటం luxury. నువ్వు పని లేకుండా మాట్లాడేస్తే దానికి అర్థం ఏమిటి?' అంటే useless talk వద్దని అర్థం. ఇంటికాడ కూడా పని ఉంటేనే మాట్లాడాలి. పని లేకుండా ఊరికే మాట్లాడవద్దు. అలా మాట్లాడితే time waste అండ్ energy waste. మాట, చేత, mind – ఈ మూడే తపస్సు. ప్రతి నిమిషం కూడా mind ని purify చేసే ప్రయత్నం లో ఉండాలి. Purification లేకుండా వెయ్యి జన్మలు ఎత్తినా truth లో ఉండవు. Top most importance should be given by you to purify the mind. సమాజం లో గాని ఇంటికాడ గాని అవసరం లేకుండా మాట్లాడితే mind pollute అవుతుంది. necessity లేకుండా మాట్లాడకూడదు. అలా ఉంటే మీకు గర్వం ఎక్కువ అని ఇతరులు అనుకోవచ్చేమో? అనుకుంటే నీకేంటి గర్వం లేనప్పుడు? నీకు గర్వం లేదు. ఎవరో నీకు గర్వం ఉంది అనుకుంటున్నారు అంటే నీకు సంబంధం ఏమిటి? నీకు సంబంధం లేదు. మాట్లాడితే ఆప్యాయత ఉన్నట్లు, మాట్లాడక పోతే లేనట్లేనా?

  

**మీరుండగా మాకు science ఎందుకు నాన్నగారు?:** ఒక భక్తుడని నాన్న గారు అడిగారు: 'మీరు బైపాస్ సర్జరీ చేయుంచుకొని ఎన్నాళ్ళు అయ్యింది?' అంటే ఆయన 22 సంవత్సరాలు అని చెప్పారు. దానికి నాన్నగారు: 'అయితే ఇది Miracle అండి. మీరు ప్రయాణం ఒంటరిగా చేయకూడదు. మీరు మెడికల్ science కి above గా వెళ్ళిపోయారు', అంటే ఆ భక్తుడు అన్నాడు: 'మీరుండగా మాకు science ఎందుకు నాన్నగారు?' 22 years అయ్యిందమ్మా ఈయన బైపాస్ చేయించుకొని. బైపాస్, స్టంట్, కిడ్నీ మార్పిడి- వీటన్నిటి life 12 సంవత్సరాలు.ఆ తర్వాత ఆ మనిషి ఉండొచ్చు ఉండక పోవచ్చు. గడియారం ముల్లు ఆగినట్లు వారి ప్రాణం ఆగిపోవచ్చు. ఒక ముసలమ్మగారు రమణాశ్రమం లో ఉన్నారు. ఆవిడ ఇంగ్లీష్ బుక్స్ తెలుగులోకి అనువాదం చేస్తారు. ఆవిడ తిరువన్నామలై నుంచి హైదరాబాద్ వస్తున్నారు. మనిషి బాగానే ఉన్నారు కాని ఆశ్రమం వారికి ఎందుకు అనుమానం వచ్చిందో తెలీదు, కూడా ఒక మనిషిని పంపించారు. ఆవిడ ఆరోగ్యంగా ఉన్నప్పటికీ train గుంటూరు చేరేసరికి ప్రాణం పోయింది. అలా బల్లమీద ఉంచేశారు. బంధువులు వచ్చాక అప్పచెప్పేశారు. కార్యక్రమం అంతా హైదరాబాద్ లో చేసేసారు. ఆవిడ husband chemistry professor. ఆయన అంతకముందే పోయారు. ఈవిడ ఇంగ్లీష్ని తెలుగు అనువాదం చేస్తారు. 'అనువాదం మీద నీ పేరే రాసుకుంటున్నావు. నువ్వు నా పేరు రాయవేంటి? నా పెరు కూడా రాయాలి కదా?' అని ఆవిడ భర్త ఆవిడతో అనేవారు. రాయచ్చును కదా గౌరవం కోసం. అప్పుడు ఒకసారి నేను ఆవిడకు చెప్పాను: 'అసలు మీ ఆయన మీద మీకు గౌరవం ఉండాలి కదా. ఆయన అడిగినప్పుడు రాయటానికి ఏంటి?' మరి 'ఆయన రాస్తున్నారా, ఆయన పేరు పెట్టటానికి?' అని అడిగింది. 'మరి నిన్ను chemistry professor గారి భార్య అంటున్నారు, మరి chemistry ప్రొఫెసర్వా?' అని అడిగాను. తర్వాత రాయటం మొదలు పెట్టారు.





**దేహబుద్ధి తో పనిచేస్తే కర్మఫలం అంటుకుంటుంది. కర్మఫలము ఎంతకాలం అనుభవించాలో ఈశ్వుడు నిర్ణయిస్తాడు**: 'కర్మఫలము ఇంకా ఎన్ని రోజులు అనుభవించాలి? తట్టుకోలేక పోతున్నాను' అని ఒకరు నాన్నగారిని అడిగితే నాన్న గారు అన్నారు: ' కర్మ చేసేది mind తోటే. కర్మ mind ని వెంటాడుతుంది. చేస్తే వెంటాడుతుంది. అంటే నువ్వు కర్తృత్వంతో చేస్తే కర్మఫలం వెంటాడుతుంది. రామాయణం లో రాముడన్నాడు 'నేను మూడు లోకాలు కాల్చేసినా నాకు కర్మఫలం లేదు'. ఈ అమ్మాయి కర్మఫలం ఉంది అంటుంది. English లో కతృత్త్వ బుద్ధిని doership అంటారు. దేహబుద్ధి తో చేస్తే కర్మఫలం అంటుకుంటుంది-వెంటాడుతుంది. అది ఎంతకాలం అనుభవించాలి? అంటుంది. అది ఈశ్వరుడు నిర్ణయిస్తాడు. ఈ లోపల తాడు తెంపేసుకోవచ్చు కదా. ఈ అమ్మాయి ఈశ్వరుడికి దొరకకూడదు. మరి మేము రోజు చెప్పే subject ఏంటి? దూడను కట్రాడుకు కట్టేస్తారు. అది తాడు తెంపుకుంది అనుకో, ఇంకేమి చేయగలరు? దూడ నీ చేతిలోంచి వెళ్లిపోయాక ఏమి చేస్తావు? ఈ అమ్మాయి తాడు తెంపేసుకుంటే ఇక కర్మఫలం గొడవ ఉండదు. తాడు తెంపేసుకోవడం అంటే దేహబుద్ధి పోయాక ఈశ్వరుడు ఇంకేమి చేయలేడు అని అర్థం.

**దేహాభిమానం కత్తిరించామనుకో, ఈశ్వరుడు ఏమి చేయకలుగుతాడు?:** ఈశ్వరుడు కర్మ ఫలాన్ని అనుభవింప చేశేలా చూస్తాడు. మేము అలాకాదు కత్తిరించి వదిలేస్తాం. మేము కత్తిరించాక ఈశ్వరుడు ఏమి చేయలేడు. అది కోత అనమాట. దేహాభిమానం కత్తిరించామనుకో, ఈశ్వరుడు ఏమి చేయకలుగుతాడు? ఏమి చేయలేడు. కర్మఫలం Truth కి చైతన్యానికి ఉండదమ్మ. పుట్టిన దానికి కర్మఫలం ఉంటుంది కాని పుట్టనిదానికి ఉండదు. నువ్వు పుట్టని దానవు అన్న అనుభవం నీకు తీసుకొచ్చామనుకో, దానికి అసలు కర్మ ఫలము ఉండదు. నిన్ను ఆ state కి తీసుకెళ్ళి వదిలేసాననుకో ఆ దేవుడైనా ఏమి చేయలేడు. జైలు లో నుంచి బయటకు వచ్చేస్తే jail అధికారులు ఇంకేమి చేస్తారు? ఈశ్వరుని దగ్గర ఒక లక్షణం ఉంది - వాడు punishment ఇస్తాడు. వాడి duty అది. మనది కత్తరింపు అమ్మా. మాకున్న compassion వాడికి ఉండదు. వాడేంటి? రాతగాడు. అందుచేత ఈశ్వరుడికి ఒక పేరు ఉందమ్మా - కర్మఫలదాత. కర్మఫలాన్ని ఇచ్చే వాడు- మంచికి మంచి చెడ్డకి చెడ్డ. ఇప్పుడు మన రాష్ట్రపతి అయినవాడు హరిజన్. ఆయన అన్నాడు: 'నేనొక తాటాకు ఇంట్లో పుట్టాను. ఒక పక్కన వర్షం కురిసేది; ఇంకో పక్కన కూర్చునే వాళ్ళం. ఆ తాటాకు ఇల్లు బాగుచేయించుకునే శక్తిలేక ఈ వర్షం ఎప్పుడు ఆగుతుందా అని కనిపెట్టుకుని కూర్చునే వాళ్ళం. (వీళ్ళ గురించి వర్షం ఆగిపోవాలట. వాళ్ళు ఉన్న తాటాకు ఇంటిని తిట్టరట వర్షాన్ని తిట్టేవారట- అంటే అంత poor family అమ్మా వారిది). నేను ఈ రోజు రాష్ట్రపతి భవన్ లో కూర్చున్నాను. ఇదంతా నిజమా స్వప్నమా? ఈ రాష్ట్రపతి భవన్ కి వచ్చి నేను కూర్చోటం ఏంటి?' ఆయన చదువుకోడానికి డబ్బు లేదు. స్నేహితులు చుట్టాల సహకారం తో B.A, B.L చదివాడు. అది చదివి supreme court లో పని చేసుకునేవాడు. ఎదో కొంత కాలం BJP లో పని చేశాడు. Modi కి ఎవరైనా వెనకపడిన వారిని president చేయాలి అనిపించింది. మాలోళ్ళని చేస్తే మాలోళ్ళ అభిమానం వస్తుందని (votes అన్నీ వస్తాయని) ఆయన ఉద్దేశ్యం. అది అక్కడ రాజకీయం. ఆయన పేరు గోవింద్ కాదు కోవింద్.



మనిషి మంచోడు. మంచోడే కదా పడుంటాడు అని president చేసేశారు. అది destiny. కోవింద్ అంటాడు: 'తాటాకు ఇంట్లో పుట్టిన వాడిని నాకు ఈ భవనం ఏంటి? IAS అవ్వాలి అని ఉండేది. కాని మూడుసార్లు fail అయిపోయాను. చదువులో సామన్యుడనే కాని పెద్ద తెలివైనవాడిని కాదు. పదవి వచ్చేసింది'. అంటే మోడీ కళ్ళు కోవింద్ మీద పడ్డాయి. మోడీ చూశాడు ఎవరు బాగుంటారని. కోవింద్ నచ్చాడు (చూపుడు వేలు చూపించి సైగల తో president చేసేసాడు. మూగ భాషమ్మా అది) కోవింద్ చాలా సంతోష పడ్డాడు. కోవింద్ పెద్ద నాయకుడు కూడా కాదమ్మా. వాడి అదృష్టం బాగుండి వచ్చేశాడు. ఇప్పుడు ఈ అమ్మాయికి కర్మానుభవం తీసేద్దాము. దేవుడి కంటే గురువు మంచోడమ్మా. దేవుడికి రాత ఒక్కటే పని. నువ్వు కర్మ చేశావు కాబట్టి ఫలితం అనుభవించాలి అంటాడు. కాని గురువు అనుభవించే వాడిని తీసేస్తాడు. అప్పుడు ఈశ్వరుడికి ఇంక దొరకడు- జీవుడిగా ఉండడు కదా. కోవింద్ president అవ్వడం destiny. Shakespeare అన్నాడు కదా: 'We are all creatures of destiny'. ఆ destiny రాసే వాడు ఈశ్వరుడు; దాన్ని తెంపేవాడు గురువు. destiny అనుభవించేది దేహమే. గురువు ఏమి చేస్తాడు? దేహాభిమానాన్ని తీసేస్తాడు. అప్పుడు దేవుడు కూడా ఆ కర్మ చేసిన వాడిని ఏమీ చేయలేడు.



మనము రోజు ప్రపంచాన్ని చూస్తాము కాని చనిపోతే ప్రపంచం కనపడదు. అందుచేత చావు వస్తే కంగారు వచ్చేస్తుంది. చనిపోతే సినిమాకి ఇంక ఎలా వెళ్తారు? చనిపోతే హుస్సేన్ సాగర్ కనిపిస్తుందా? కనిపించదు. మరి రోజు కనిపించేది కనిపించక పోతే దుఃఖం వచ్చేస్తుంది కదా. అందుకే రామకృష్ణుడు ఏమన్నాడంటే ' I have never enjoyed the world even in a dream'. Waking state లోనే కాదు dream లో కూడా enjoy చేయలేదు అన్నాడు రామకృష్ణుడు. అందుచేత ఆయనకు body ఉన్నా పర్లేదు, body లేకపోయినా పర్లేదు. ప్రపంచం కనిపించినా కనిపించక పోయినా ఆయనకు ఒకటే state.

ఉపనిషత్ అంటే physical గా దగ్గరగా కూర్చోటం కాదు. Truth కి సమీపంగా తీసుకెళ్ళేది- undying spirit కి సమీపంగా తీసుకెళ్ళి కూర్చోపెడ్తుంది. అగ్ని దగ్గరకి వెళ్లినప్పుడు మీకు ఎంతో కొంత heat wave వస్తుంది కదా అలాగే ఉపనిషత్ Truth కి దగ్గరిగా తీసుకెళ్ళి కూర్చోపెడ్తుంది.



మంత్రంగా అనుకోవాలి అంటే 'ఓం శ్రీ సాయి రాం'. కాలక్షేపానికి అనుకోవాలి అంటే 'సాయి రాం' సరిపోతుంది.

Bible లో ఏమని చెప్పారంటే: ' మీ పొరుగు వారెవరు? మీ ఇంటి పక్కవారు కాదు మీ పొరుగువారు. నీ welfare కోరేవారు Europe లో ఉన్నా వారు నీ పొరుగువారు. వారు నీకు neighbours అవ్వనక్కర్లేదు.











**You are my Latu. I am your Naren**: లాటుకు చదువులేదమ్మా. వివేకానంద USA వెళ్లివచ్చాక, అతనికి దూరం దూరంగా ఉండటం మొదలెట్టాడు లాటు. 'వాళ్ళు చదువుకున్నవారు; మనకు చదువులేదు. ఎందుకు వారి దగ్గరికి వెళ్ళడం?' అనిపించేది లాటుకి. ఒకసారి వివేకానందుడు దగ్గరికి పిలిచి: 'ఏంటి పూర్వం ఉన్నట్టు నా దగ్గర లేవు?' అని అడిగాడు. లాటు అన్నాడు: 'నీ కూడా దొరలు తిరుగుతున్నారు. పెద్దోడివి అయిపోయావు. మన చిన్నప్పటి స్నేహం ఇప్పుడు ఎలా కుదుర్తుంది?' అప్పుడు వివేకానందుడు అన్నాడు: ' నో, నో, నో, నో. నువ్వు నన్ను చిన్నప్పుడు నరేన్ అని పిలిచేవాడవు. I am your Naren. ఈ చదువులు, స్నేహాలు మధ్యలో వచ్చినవి. Even now you are my Latu. I am your Naren. అలా దూరం దూరంగా వెళ్ళిపోకు'.





ఒక రోజున భగవాన్ని అడిగారు: 'మీరు శివుడు గురించి చెబుతున్నారు కాని అమ్మవారి గురించి చేప్పరేంటి?' అంటే భగవాన్ అన్నారు: 'శివుని లో 'ఇ' కారం అమ్మవారి గుర్తు. శివుని లో 'ఇ'కారం తీసివేస్తే 'శివ' కాస్త 'శవ' అవుతుంది. 'ఇ' కారం అంటే శక్తి. శివునికి వర్తించి చెప్పేదంతా అమ్మవారికి కూడా వర్తిస్తుంది'.

    






**Time sense, road sense, cleanliness, దేశభక్తి— ఈ నాలుగు మన India లో లేవు:** అమెరికా లో time sense ఎక్కువ. మనం interview కి పది నిమిషాలు late గా వెళ్తే late గా ఎందుకు వచ్చావు? అని అడుగుతారు. ఒకవేళ traffic jam పడింది అని నువ్వు అంటే, 'ఇంటిదగ్గర బయలుదేరినప్పుడు traffic jam కూడా calculate చేసుకొని బయలుదేరాలి. 10 నిమిషాలు late గా వచ్చావు కాబట్టి ఇవాళ interview చేయము పో' అని అంటారు. మన Indians కి time sense లేదు. రోజు paper నిండా accidents కదా. వాళ్లకి road sense లేదు. మనం బుద్ధిమంతులుగా ఉండలేక పోతున్నాం కనుక మన మీద పోలీస్ వారి కాపలా. మనం బుద్ధిమంతులం అయితే, మనకు road sense ఉంటే ఇక traffic పోలీస్ ఎందుకు? మనకు road sense కూడా లేదు. అందుకే రోజు accidents జర్గుతున్నాయి. మనకు పారిశుధ్యం అస్సలే లేదు. మనకు philosophy లో ఏమి చెప్పారంటే: 'Cleanliness is next to Godliness'. Not only America, Europe అంతా కూడా పరిశుద్ధంగా ఉంటుంది. తర్వాత మనకు దేశభక్తి లేదు. Train లో కూర్చున్నప్పుడు seat ఏదైనా చిరిగితే, ఆ చిరిగింది గట్టిగా లాగేసి మనం దాన్ని పెద్దది చేసేస్తాం. అదే europe లో సూది దారం పెట్టి ప్రయాణికుడే కుట్టేస్తాడు. Conductor తో సంబంధం లేకుండానే కుట్టేస్తాడు. అలా కుట్టడం వారి personal పని కాదు కదా. అయినా కుట్టేస్తాడు. Train అంటే దేశం యొక్క సంపద. అయినా వాడే కుట్టేస్తాడు. ఎవ్వరినీ పిలవడు. దాన్ని patriotism అంటారు.

నాన్నగారు ఒక భక్తురాల్ని అడిగారు: 'భగవాన్ teaching కన్నా ఆచార్యుల వారిది స్వీట్గా ఉందంటావా?' అంటే ఆ భక్తురాలు అన్నారు: 'మీరు ఏది చెప్పినా sweet గా ఉంటుంది నాన్నగారు'.





నేను Thank you All - అంటే మీరు మాట్లాడట్లేదేంటి? మీరు ఎందుకు thanks చెప్తున్నారు అని అడగటం లేదేంటి? నేనే మీకు thanks చెప్తున్నాను for your coming. వచ్చారు కదా. మీరు రాకపోతే ఇక్కడ ఎవరికి చెప్తాను?



**కదల లేని ఈ నదిని చూడ కరుణా సముద్రము తానే దిగివచ్చే**

ఈవిడ శ్రీ నాన్నగారికి చాలా పాత భక్తురాలు. ఎన్నో సంవత్సరాలు శ్రీ నాన్నగారికి వంట చేసి పెట్టారు. ఇప్పుడు పక్షవాతం వచ్చింది. ఆవిడకు శ్రీనాన్నగారిని చూడాలన్న ఆర్తి ఉంది కాని కదలలేని పరిస్థితి. కనుక నాన్నగారి స్థావరం అయిన శ్రీనగర్ కాలనీకు వచ్చి car లోనే ఉండిపోయారు. శ్రీ నాన్నగారు ఎంతో అస్వస్థతగా ఉండినా ఆవిడ కోసం కిందికి దిగి వచ్చి తమ అమృత స్పర్శతో అనుగ్రహించారు. కనుక: '**కదల లేని ఈ నదిని చూడ కరుణా సముద్రము తానే దిగివచ్చే**'.









# హైదరాబాద్ పర్యటన 2017

# తీపి జ్ఞాపకాలు


VISITORS ARE NOT PERMITTED









స్టేషన్ లో నాన్నగారి చివరి మాటలు: 'హోం కమింగే కదా, హైదరాబాద్ హోం కమింగ్'